RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 63, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 05 - జూన్ - 2026 , వెల రూ.5/-

# మక్తల్‌లో ఎత్తిపోతల పథకం పనులు
# పరిశీలించిన సీఎం రేవంత్
## అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నారు

గురువారం మక్తల్ నుంచి ప్రారంభమైన సీఎం పర్యటన.. శుక్రవారం జడ్చర్లలో భారీ బహిరంగ సభతో ముగియనుంది.



మక్తల్: పాలమూరు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు వేగవంతమే లక్ష్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా నారాయణపేట్ జిల్లా మక్తల్ మండలం కాట్రేవులపల్లి పరిధిలో కొనసాగుతున్న మక్తల్-నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులను సీఎం, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులతో వివిధ అంశాలపై సీఎం చర్చించి పలు సూచనలు చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని సీఎం రేవంత్, మంత్రులు తిలకించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గురు, శుక్రవారాల్లో సీఎం రేవంత్ పర్యటన కొనసాగనుంది. పాలమూరు-రంగారెడ్డి, మక్తల్-నారాయణపేట- కొడంగల్, కల్వకుర్తి ఎత్తిపోతల, జూరాల, నెట్టెంపాడు తదితర ప్రాజెక్టుల పరిధిలోని రిజర్వాయర్లు, పంపుహౌస్‌లు, కాలువలు, డెలివరీ సిస్టర్న్‌ల పనులను పరిశీలించడంతోపాటు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నారు. ఇదివరకున్న ప్రాజెక్టులు, ప్రస్తుతం నడుస్తున్నవి, భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌రెడ్డి కూలంకషంగా తెలుసుకోనున్నారు. గురువారం మక్తల్ నుంచి ప్రారంభమైన సీఎం పర్యటన.. శుక్రవారం జడ్చర్లలో భారీ బహిరంగ సభతో ముగియనుంది.






### జూన్ 21న కోటి మందితో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

- కోటి మందితో యోగాంధ్ర-2026: సీఎం చంద్రబాబు ప్రకటన
- 'యోగా ఫర్ హెల్త్ ఏజింగ్' థీమ్‌తో యోగాంధ్ర-2026 కార్యక్రమం
- పర్యాటక కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక యోగా ప్రదర్శనలు
- యోగాంధ్ర కోసం రూ.10 కోట్ల బడ్జెట్, ప్రత్యేక పోర్టల్ ప్రారంభం
- జూన్ నెలను 'యోగా నెల'గా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

### హిజ్బుల్లా వెనక్కి తగ్గితేనే శాంతి.. వాషింగ్టన్ చర్చల్లో ఇజ్రాయెల్-లెబనాన్ కాల్పుల విరమణ ఒప్పందం!

దక్షిణ లితానీ సెక్టార్ నుంచి హిజ్బుల్లా పూర్తిగా తప్పుకోవాలని షరతు




అమెరికా మధ్యవర్తిత్వంతో వాషింగ్టన్‌లో ఇజ్రాయెల్, లెబనాన్ సంయుక్త ప్రకటన

గత నెలలో ఒప్పందం విఫలమైనా, తాజా చర్చల్లో లభించిన పురోగతి



### తెలంగాణ ప్రజల్లో 'తెలంగాణ' అనే భావన ఉంటుంది... కానీ ఆంధ్రా ప్రజల్లో 'ఆంధ్రా' అనే భావన లోపించింది: పవన్

- తెలంగాణ ప్రజలను చూస్తే ముచ్చటగా ఉంటుందన్న పవన్ కళ్యాణ్
- తెలంగాణ అనే బలమైన భావన వారిలో ఉందని ప్రశంస
- ఆంధ్రాలో మాత్రం ఐక్యత లేదని, ఉప ప్రాంతీయతలే ఉన్నాయని ఆవేదన

2లో

# రాష్ట్రంలో భూములవిలువల సవరణకు
# ముహూర్తం ఖరారు
## నేటి నుంచి అమల్లోకి..అధికారికంగా ప్రకటించిన ప్రభుత్వం..

- పాత విలువలునేడు ఒక్కరోజే వర్తింపు
- వ్యవసాయ భూమి కనిష్ఠ ధర రూ.2.75 లక్షలు.. గరిష్ఠ ధర 30 కోట్లు
- 'క్యూర్' లో చదరపు గజం కనిష్ఠంగా రూ.3 వేలు, చదరపు అడుగు రూ.2 వేలు
- మున్సిపాలిటీల్లో చదరపు గజంకనిష్ఠంగా రూ.1,500,చదరపు అడుగు రూ.1,000
- ప్రజలకు ఇబ్బంది లేకుండా వాస్తవ మార్కెట్ ధరల ఆధారంగా విలువలు నిర్ధారించాం



హైదరాబాద్: ఎట్టకేలకు రాష్ట్రంలోని భూముల విలువల సవరణకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 5వ తేదీ నుంచి సవరించిన రిజిస్ట్రేషన్ విలువలు అమల్లోకి వస్తాయ ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. కాగా, ఈ విలువల సవరణ కనిష్ఠంగా 15 శాతం, గరిష్ఠంగా 100 శాతం ఉంటుందని తెలుస్తోంది. బహిరంగ మార్కెట్‌లో భూములు, ఆస్తులకున్న విలువల ఆధారంగా ప్రస్తుత బేసిక్ రిజిస్టర్ విలువలను సరిచూసుకొని కొత్త విలువలను ప్రతిపాదించారు. వ్యవసాయ భూమి కనీస ధర రూ.2.75 లక్షలు, గరిష్ఠ ధర రూ.30 కోట్లుగా నిర్ణయించినట్టు సమాచారం. మిగతా 2 లో




### ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంపై నిర్ణయం వాయిదా

- 2 జాతీయ రహదారులకు కేంద్రం పచ్చజెండా..
- 4 వరుసలుగా ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల, జగిత్యాల-కరీంనగర్ రోడ్లు
- ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం

సెక్షన్ల వారీగా చేపట్టే పనుల వివరాలు ఇలా...

| జాతీయ రహదారి | ఆర్మూర్-జగిత్యాల సెక్షన్(ఎన్‌హెచ్-63) | జగిత్యాల-మంచిర్యాల సెక్షన్(ఎన్‌హెచ్-63) | జగిత్యాల-కరీంనగర్ సెక్షన్(ఎన్‌హెచ్-563) |
|---|---|---|---|
| కిలోమీటర్లు | 63 | 68 | 59 |
| బ్రౌన్‌ఫీల్డ్ రహదారి(కి.మీ) | 18 | 2 | 24 |
| గ్రీన్‌ఫీల్డ్ రహదారి(కి.మీ) | 45 | 66 | 35 |
| సివిల్ పనుల విలువ(రూ.కోట్లలో) | 1,266.58 | 1,477.17 | 1,455.01 |
| భూ సేకరణ(రూ.కోట్లలో) | 504.26 | 436.93 | 394.53 |
| మొత్తం ప్రాజెక్టు విలువ(రూ.కోట్లలో) | 2,471.76 | 2,730.72 | 2,394.68 |
| 2024-25లో ట్రాఫిక్ (రోజుకు సగటున ప్రయాణించే వాహనాల సంఖ్య) | 14,949 | 12,084 | 20,446 |



### భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల మార్కెట్ విలువ సవరణ

- తెలంగాణలో పెరగనున్న భూముల విలువలు.. జూన్ 5 నుంచి కొత్త రేట్లు!
- పెరగనున్న స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు
- శాస్త్రీయ పద్ధతిలో విలువలు సవరించినట్టు తెలిపిన మంత్రి పొంగులేటి
- వాస్తవ ధరలకు అనుగుణంగా మార్పులు చేసినట్టు వెల్లడి

హైదరాబాద్: తెలంగాణలో భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల మిగతా 2 లో

### ఇరాన్‌కు హర్మూజ్ ఎంత ముఖ్యమో, మనకు ఈ జలసంధి అంత ముఖ్యం!




మలక్కా జలసంధిపై పట్టు సాధించేందుకు భారత్ భారీ వ్యూహం

గ్రేట్ నికోబార్ దీవిలో 9 బిలియన్ డాలర్లకు పైగా వ్యయంతో మెగా ప్రాజెక్ట్

చైనా వాణిజ్య చమురు రవాణాకు కీలకమైన మార్గంపై నిఘా

# మాస్కో ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ పై ప్రత్యేక ఆసక్తి
## రష్యా పర్యటనలో లోకేష్...

రష్యా పర్యటనలో మాస్కో అడ్వాన్స్‌డ్ ట్రాన్స్‌పోర్ట్ సెంటర్‌ను సందర్శించిన లోకేష్

మాస్కో రవాణా వ్యవస్థ పనితీరు అద్భుతమంటూ ప్రశంసలు

భారత్‌లో కూడా ఇటువంటి వ్యవస్థలు రావాలని ఆకాంక్ష

ఏఐ, డిజిటల్ టెక్నాలజీతో ట్రాఫిక్, భద్రత పర్యవేక్షణపై ప్రత్యేక ఆసక్తి

లోకేష్ బృందానికి అక్కడి రవాణా శాఖ ఉన్నతాధికారుల ఘనస్వాగతం



అమరావతి: మాస్కో అడ్వాన్స్‌డ్ ట్రాన్స్‌పోర్ట్ సెంటర్ పనితీరు అద్భుతంగా ఉందని, ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మిగతా 2 లో

# వచ్చీరావడంతోనే వరాల జల్లు కురిపించిన డీకే శివకుమార్...

### తొలి ప్రకటన ఇదే!

- కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతల స్వీకరణ
- బెంగళూరు రోడ్ల అభివృద్ధి కోసం రూ. 2000 కోట్ల నిధులు కేటాయింపు
- అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు వన్ టైమ్ సెటిల్‌మెంట్ పథకం
- విద్యార్థులకు ఉచిత బస్ పాసులు, 50 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి హామీ



ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గంటల వ్యవధిలోనే డీకే శివకుమార్ కీలక నిర్ణయాలతో పాలనలో తనదైన ముద్ర వేశారు. సిద్ధరామయ్య రాజీనామా అనంతరం సీఎంగా బాధ్యతలు

కర్ణాటక: కర్ణాటక కొత్త చేపట్టిన ఆయన, మిగతా 2 లో

# తెలంగాణకు మొదటి శత్రువు ఆ పార్టీనే
## రాష్ట్రంలో మోదీ, రేవంత్ జోడీ ప్రభుత్వం
### పవన్ కల్యాణ్ గుర్తుపెట్టుకో.. తెలంగాణ ఇక్కడి భూమిపుత్రుల జాగీరే

తెలంగాణ ఓజీ.. కేసీఆర్

కాంగ్రెస్ పాలన డిజాస్టర్

జాతీయవాదం ముసుగులో ఆర్థిక ప్రాంతీయవాదం కరెక్టా?




హైదరాబాద్: "తొమ్మిదిన్నరేళ్ల భారాస పాలనలో అద్భుతమైన ప్రగతి సాధించిన తెలంగాణ.. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తిరోగమనంలో నడుస్తోంది. పాలన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. గత ప్రభుత్వంపై నెపం నెడుతున్నారు. ఈ ప్రభుత్వ నినాదమే రైజింగ్.. మిగతా 2 లో

### రాజ్యసభ సీటును కాంగ్రెస్ కు కేటాయించిన సీఎం విజయ్

తమిళనాడులో ఖాళీగా ఉన్న రాజ్యసభ సీటును కాంగ్రెస్‌కు కేటాయించిన టీవీకే




కూటమి బంధాన్ని బలోపేతం చేసే దిశగా సీఎం విజయ్ నిర్ణయం

అన్నాడీఎంకే నేత షణ్ముగం రాజీనామాతో ఖాళీ అయిన స్థానం

కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రవీణ్ చక్రవర్తి పేరు ప్రముఖంగా ప్రచారం

## హిజ్బుల్లా వెనక్కి తగ్గితేనే శాంతి.. వాషింగ్టన్ చర్చల్లో ఇజ్రాయెల్-లెబనాన్ కాల్పుల విరమణ ఒప్పందం!

ఢిల్లీ: ఇజ్రాయెల్-లెబనాన్ సరిహద్దుల్లో నెలల తరబడి సాగుతున్న భీకర సైనిక ఘర్షణలకు ముగింపు పలికేందుకు ఒక కీలకమైన షరతు తెరపైకి వచ్చింది. ఇరాన్ మద్దతు ఉన్న హిజ్బుల్లా మిలిటెంట్లు దక్షిణ లెబనాన్ సెక్టార్ నుంచి తమ బలగాలను పూర్తిగా ఉపసంహరించుకోవడంతో పాటు, కాల్పులను పూర్తిగా నిలిపివేస్తేనే శాంతి ఒప్పందం అమలులోకి వస్తుందని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది. ఈ మేరకు అమెరికా రాజధాని వాషింగ్టన్‌లో జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఇజ్రాయెల్, లెబనాన్ దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అమెరికా బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో అధికారికంగా వెల్లడించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించే దిశగా ఈ పరిణామం ఒక అతిపెద్ద దౌత్యపరమైన విజయంగా భావిస్తున్నారు. నిజానికి గత నెలలోనే ఇరుపక్షాల మధ్య ఒకసారి కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరస్పర దాడులు మాత్రం ఆగలేదు. ముఖ్యంగా ఇరాన్ ప్రమేయంతో ప్రాంతీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో.. గడిచిన మూడు నెలల్లో ఇజ్రాయెల్ సైన్యం లెబనాన్‌లోకి చొరబడి హిజ్బుల్లా లక్ష్యంగా పెద్ద ఎత్తున సైనిక చర్య ప్రారంభించడంతో యుద్ధ వాతావరణం ముదిరింది. అయితే, అమెరికా-ఇజ్రాయెల్‌లు జరిపే ఏ శాంతి చర్చలకైనా, ఒప్పందాలకైనా లెబనాన్‌లో కూడా కాల్పుల విరమణ ఉండాలనేదే ఇరాన్ మొదటి నుంచి పెడుతున్న ప్రధాన డిమాండ్. తాజా పురోగతితో ఇరాన్ కూడా ఈ ఒప్పందానికి మార్గం సుగమం చేసినట్లయింది. ఈ చారిత్రాత్మక ఒప్పందంలో భాగంగా కేవలం కాల్పుల విరమణకే పరిమితం కాకుండా.. ఇరు దేశాల మధ్య నమ్మకాన్ని పెంచేందుకు, దశాబ్దాలుగా నలుగుతున్న సరిహద్దు వివాదాలను పరిష్కరించుకునేందుకు ఇకపై నేరుగా ([illegible]) చర్చలు జరపాలని ఇజ్రాయెల్, లెబనాన్ నిర్ణయించుకున్నాయి. రాబోయే రోజుల్లో జరగబోయే ఈ చర్చలు ప్రధానంగా సరిహద్దుల్లో దీర్ఘకాలిక భద్రతా ఏర్పాట్లు, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి యుద్ధ వాతావరణం తలెత్తకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపైనే కేంద్రీకృతం కానున్నాయి.

## ఇరాన్‌కు హార్ముజ్ ఎంత ముఖ్యమో, మనకు ఈ జలసంధి అంత ముఖ్యం!

ఢిల్లీ: ప్రపంచ వాణిజ్యంలో ఇరాన్‌కు హార్ముజ్ జలసంధి ఎంత కీలకమో, హిందూ మహాసముద్రంలో మలక్కా జలసంధి కూడా అంతే వ్యూహాత్మకమైనది. ఇప్పుడు ఆ జలసంధిపై పట్టు సాధించి, ఇండో-పసిఫిక్‌లో చైనాకు చెక్ పెట్టేందుకు భారత్ ఓ భారీ ప్రణాళికతో ముందుకెళుతోంది. ఇందులో భాగంగా అండమాన్ నికోబార్ దీవుల్లోని గ్రేట్ నికోబార్ దీవిలో సుమారు 9 నుంచి 11 బిలియన్ డాలర్ల భారీ వ్యయంతో మెగా అభివృద్ధి ప్రాజెక్టును చేపడుతోంది. భారత ప్రధాన భూభాగానికి 1,600 కిలోమీటర్ల దూరంలో, మలక్కా జలసంధికి అత్యంత సమీపంలో ఉన్న ఈ దీవిలో అంతర్జాతీయ కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్ట్, సైనిక-పౌర అవసరాలకు ఉపయోగపడే విమానాశ్రయం, విద్యుత్ కేంద్రం, భారీ టౌన్‌షిప్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ వాణిజ్యంలో మూడింట ఒక వంతు, చైనా ముడి చమురు దిగుమతుల్లో దాదాపు 80 శాతం ఈ జలసంధి గుండానే జరుగుతాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ భారత ఉనికిని బలోపేతం చేయడం ద్వారా సముద్ర వాణిజ్య మార్గాలపై నిఘా పెట్టవచ్చని రక్షణ నిపుణులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రత్యర్థుల కదలికలను సులభంగా పర్యవేక్షించవచ్చని భారత నౌకాదళ మాజీ వైస్ చీఫ్ శేఖర్ సిన్హా వంటి నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అటు జాతీయ కథనం ప్రకారం, ఈ ప్రాజెక్టుకు జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) నుంచి పర్యావరణ అనుమతులు కూడా లభించాయి. దీంతో నిర్మాణ పనులు కూడా మొదలయ్యాయి. అయితే, ఈ భారీ ప్రాజెక్టుపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అత్యంత అరుదైన షోంపెన్, నికోబారీస్ ఆదివాసీ తెగలు నివసించే ఈ ప్రాంతంలో ప్రాజెక్టు వల్ల ఆ తెగలకు ప్రమాదకరమని మానవ హక్కుల సంఘాలు హెచ్చరిస్తున్నాయి. దాదాపు 10 లక్షల చెట్లను నరికివేయాల్సి రావడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా ఇక్కడ పర్యటించి, సహజ, గిరిజన వారసత్వాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. ఈ ఆందోళనల మధ్యే, జాతీయ భద్రతకు అత్యంత కీలకమంటూ కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్తోంది.

## రాజ్యసభ సీటును కాంగ్రెస్ కు కేటాయించిన సీఎం విజయ్

తమిళనాడు: తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ.. తమ కూటమి భాగస్వామి అయిన కాంగ్రెస్‌కు రాజ్యసభ స్థానాన్ని కేటాయించింది. జూన్ 18న జరగనున్న ఉప ఎన్నికకు సంబంధించి ఖాళీగా ఉన్న ఏకైక రాజ్యసభ సీటును కాంగ్రెస్‌కు ఇస్తున్నట్లు టీవీకే అధినేత, ముఖ్యమంత్రి విజయ్ బుధవారం ప్రకటించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన అన్నాడీఎంకే నేత సి.వి. షణ్ముగం తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఆ స్థానం ఖాళీ అయింది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే 108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా నిలిచినా, సాధారణ మెజారిటీకి కొద్ది దూరంలో ఆగిపోయింది. దీంతో కాంగ్రెస్, వీసీకే వంటి మిత్రపక్షాల మద్దతుతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. డీఎంకేతో పొత్తును వీడి టీవీకేకు మద్దతు పలికిన కాంగ్రెస్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకే విజయ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పార్టీ డేటా అనలిటిక్స్ విభాగానికి ఛైర్మన్‌గా ఉన్న ప్రవీణ్ చక్రవర్తి పేరు బలంగా వినిపిస్తోంది. ఆయన రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడు. మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం సీఎం విజయ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ కావడం కూడా ఈ ఊహాగానాలకు బలం చేకూర్చింది. టీవీకే, దాని మిత్రపక్షాల ఎమ్మెల్యేల మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు లాంఛనప్రాయమే కానుంది. అభ్యర్థి ఎవరనే దానిపై కాంగ్రెస్ అధిష్ఠానం త్వరలోనే తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ కేటాయింపుతో ప్రభుత్వ స్థిరత్వాన్ని కాపాడుకుంటూనే, కాంగ్రెస్‌కు పార్లమెంటు ఎగువ సభలో ప్రాతినిధ్యం కల్పించినట్లయింది.

## భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల మార్కెట్ విలువ సవరణ

హైదరాబాద్: తెలంగాణలో భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల కొనుగోళ్లు మరింత భారం కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సవరించిన భూముల మార్కెట్ విలువలను జూన్ 5వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. వాస్తవ మార్కెట్ పరిస్థితులు, ప్రభుత్వ విలువలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సవరణ కోసం ప్రభుత్వం శాస్త్రీయమైన, పారదర్శకమైన విధానాన్ని అనుసరించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో క్షేత్రస్థాయి అధ్యయనాలు, రిజిస్ట్రేషన్ డేటా విశ్లేషణ, నిపుణుల కమిటీల సూచనలను పరిగణనలోకి తీసుకున్నారు. ఔటర్ రింగ్ రోడ్, రీజనల్ రింగ్ రోడ్ వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పారిశ్రామిక వృద్ధి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని డిమాండ్‌ను ఆధారంగా చేసుకుని కొత్త విలువలను నిర్ధారించారు. కొత్త విధానం ప్రకారం, కొన్ని ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్లలోని అన్ని అంతస్తులకు ఒకే రకమైన విలువను వర్తింపజేయనున్నారు. ఇప్పటికే అధిక విలువలు ఉన్నచోట ఎలాంటి పెంపు ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ సహా కీలక ప్రాంతాల్లో వ్యవసాయ భూములు, నివాస ప్లాట్లు, ఫ్లాట్లకు కొత్త కనీస ధరలను నిర్ణయించారు. ఈ సవరణ ఫలితంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. ఇది ఆస్తి కొనుగోలుదారులపై, పెట్టుబడిదారులపై ప్రభావం చూపనుంది. అయితే, ప్రజలపై అనవసర భారం పడకుండా హేతుబద్ధంగానే ఈ మార్పులు చేశామని, దీనివల్ల ప్రభుత్వ ఆదాయం పెరగడంతో పాటు లావాదేవీలలో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## తెలంగాణ ప్రజల్లో 'తెలంగాణ' అనే భావన ఉంటుంది... కానీ ఆంధ్రా ప్రజల్లో 'ఆంధ్రా' అనే భావన లోపించింది: పవన్

హైదరాబాద్: తెలంగాణ ప్రజల్లో 'తెలంగాణ' అనే బలమైన ఐక్యతా భావన ఉందని, దాన్ని చూస్తే తనకు ముచ్చట వేస్తుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి ఉమ్మడి భావన కొరవడిందని, ఇక్కడ ఐక్యతకు బదులుగా ఉప ప్రాంతీయతలు, కులాల ప్రాబల్యం ఎక్కువగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బుధవారం విజయవాడలో మీడియాతో మాట్లాడిన పవన్, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య ఉన్న ప్రాంతీయ అస్తిత్వంపై ఆసక్తికర విశ్లేషణ చేశారు. "తెలంగాణ ప్రజలను చూస్తే ఎందుకు ముచ్చటేస్తుందంటే, వారిలో తెలంగాణ అనే భావన ఉంటుంది. తమిళులకు వారి భాషా, ప్రాంతంపై అభిమానం ఉంటుంది. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో 'ఆంధ్రా' అనే ఉమ్మడి భావన కొరవడింది. ఇక్కడ సబ్-రీజనలిజం, కులతత్వమే ఎక్కువ" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను 'జై ఆంధ్ర' అని నినాదం ఇచ్చింది కూడా అందువల్లనే ఎవరినీ కించపరిచేందుకు కాదని స్పష్టం చేశారు. కనీసం 'మేమంతా ఆంధ్రా' అనే ఒక ఉమ్మడి గుర్తింపు రాష్ట్ర శ్రేయస్సు కోసం అవసరమని తాను భావిస్తున్నట్లు తెలిపారు. తన సూచనను ఉన్నత స్థాయి తీసుకెళ్లమని కాకుండా, రాష్ట్రం కోసం కలిసి ఐక్యతను పెంపొందించుకోవాలనే ఉద్దేశంతోనే ఆ మాట చెప్పానని వివరించారు. ఈ రకమైన ఉప ప్రాంతీయతలతోనే రాష్ట్రం ఇప్పటికే అన్ని రకాలుగా విడిపోయిందని, ఇకనైనా కలవడానికి ప్రయత్నించాలని ఆయన అన్నారు.

## ఉచిత న్యాయ సహాయం, కోర్టు ఖర్చుల బాధ్యత వైసీపీదే.. డీఎస్సీ అభ్యర్థులకు వైఎస్ జగన్ భరోసా

అమరావతి: డీఎస్సీ పరీక్షల్లో తీవ్ర అన్యాయం జరిగిందంటూ ఆందోళన చెందుతున్న అభ్యర్థులకు తమ మద్దతు ఉంటుందని వైసీపీ అధినేత జగన్ ప్రకటించారు. బాధితుల పక్షాన నిలిచి వారికి అవసరమైన ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తామని, కోర్టు ఖర్చులన్నింటినీ తమ పార్టీయే భరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. డీఎస్సీ అక్రమాలపై ఇప్పటికే సీబీఐ విచారణకు డిమాండ్ చేశామని గుర్తుచేసిన ఆయన.. భవిష్యత్తులో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ అక్రమాలపై రీ-ఎంక్వైరీ చేయించడంతో పాటు, కేసుల దర్యాప్తు కోసం ప్రత్యేక కమిషన్ కూడా వేయిస్తామని స్పష్టం చేశారు. క్రీడా కోటా ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో పారదర్శకత పూర్తిగా లోపించిందని జగన్ తీవ్రంగా విమర్శించారు. ఎలాంటి పరీక్షలు లేకుండా కేవలం సర్టిఫికెట్ల ఆధారంగానే ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రభుత్వం జీవో ఇచ్చిందని, చంద్రబాబు తనకు కావలసిన వారికి లబ్ధి చేకూర్చడానికి ఈ గేట్లు తెరిచారని ఆరోపించారు. అనుకున్న వారికే ఉద్యోగాలు వచ్చేలా క్రీడా ప్రక్రియ పూర్తి కాగానే, మళ్లీ పాత జీవోను మార్చేసి కొత్త జీవోను తీసుకురావడంలో ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో పాలకుల స్వార్థం స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. ప్రస్తుత డీఎస్సీ నిర్వహణలో లీకేజీల దగ్గర నుంచి అనేక అవకతవకలు జరిగాయని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధించిన అభ్యర్థులకు కూడా ఉద్యోగాలు రాలేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ రాలేదనే సాకుతో ఫస్ట్ ర్యాంకర్లను పక్కన పెట్టారని ప్రభుత్వం చెబుతున్నారు.. మరి అదే అభ్యర్థులు న్యాయం కోసం కోర్టులను ఆశ్రయిస్తున్నారని ప్రశ్నించారు. అభ్యర్థుల ఫిర్యాదులకు ప్రభుత్వం నుంచి సరైన సమాధానాలు కరవయ్యాయని, అధికారుల తీరులో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని జగన్ దుయ్యబట్టారు.

# రాష్ట్రంలో భూములవిలువల సవరణకు ముహూర్తం ఖరారు

ఎక్కడ ఎంత పెంచారనే వివరాలను స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ గురువారం అధికారికంగా వెల్లడించనుంది. విశ్వసనీయ సమా చారం ప్రకారం.. క్యూర్ పరిధిలో చదరపు అడుగు కనిష్ట ధర రూ.3 వేలు, చదరపు గజం రూ.2 వేలు, వ్యవసాయ భూమి రూ.15 లక్షలుగా నిర్ధారించినట్లు తెలుస్తోంది. పాత హెచ్ఎండీఏ పరిధిలో చదరపు అడుగు రూ.2 వేలు, చదరపు గజం రూ.1,500, వ్యవసాయ భూమి 10 లక్షలుగా, మున్సిపాలిటీల్లో చదరపు గజం రూ.1,500, చదరపు అడుగు రూ.1,000, వ్యవసాయ భూమి విలువ కనిష్టంగా ఎకరానికి రూ.5 లక్షలుగా నిర్ణయించినట్లు సమాచారం. ఇక, రాష్ట్రమంతా కలిపి కనిష్టంగా వ్యవసాయ భూమి రూ.2.75 లక్షలుగా నిర్ణయించారు. ఇక, గరిష్టంగా రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండల పరిధిలోని ఖాజాగూడలో ఓ సర్వేనంబరులోని వ్యవసాయ భూమి ఎకరాకు గతంలో రూ. 24 కోట్లు ఉండగా, గరిష్టంగా దానిని రూ.30 కోట్లకు పెంచినట్టు సమాచారం. అయితే ఈ ప్రాంతంలోనే భూమి గరిష్ట విలువ 32 కోట్లు ఉన్నా, దానిని పెంచలేదని సమాచారం. విలువల సవరణపై రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులు మాట్లాడుతూ 15--100 శాతం విలువలను పెంచామని, కొన్నిచోట్ల అసలు పెంచలేదని, రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్ చుట్టుపక్కల 100 శాతం పెంచగా, ఎక్కువ ప్రాంతాల్లో 15--75 శాతానికి పెంచుతున్నట్టు వెల్లడించారు. కాగా, రిజిస్ట్రేషన్ ఫీజులో ఎలాంటి మార్పులు చేయకపోవడం గమనార్హం. ఈ విలువల సవరణ ద్వారా ఏడాదికి రూ.1,500 కోట్ల వరకు అదనపు ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈనెల 5వ తేదీ నుంచి కొత్త విలువలు అమల్లోకి రానున్న నేపథ్యంలో గురువారం ఒక్క రోజే పాత విలువలు అమల్లో ఉంటాయి కాబట్టి ఎక్కువగా రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉద యం 9:30 గంటల నుంచి రాత్రి 7:30 గంటలవరకు పనిచేయాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్‌గాంధీ హన్మంతు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.

రేవంత్ ఆలోచన.. అరవింద్ నివేదిక ఆధారంగా

రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం మేరకు ఈనెల 5వ తేదీ నుంచి భూముల విలువలను సవరిస్తున్నట్టు మంత్రి పొంగులేటి వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచన, ఆర్థికనిపుణుడు అరవింద్ సుబ్రమణియం ఇచ్చిన నివేదికల ఆధారంగా ఉన్నతాధికారుల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకోవడంతోపాటు విస్తృత స్థాయిలో అధ్యయనం చేసిన తర్వాతే నిర్ణయం తీసుకున్నా మని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'బీఆర్ఎస్ ప్రభు త్వం సమగ్ర కసరత్తు లేకుండానే అశాస్త్రీయ పద్ధతుల్లో 2021--22 సంవత్సరంలో కేవలం 6 నెలల వ్యవధిలోనే రెండుసార్లు భూముల విలువలను పెంచింది. ఈ భారీ అంతరం కారణంగా భూలావా దేవీల్లో అనేక సమస్యలు ఉత్పన్నమవుతు న్నాయి. ఈ పరిస్థితిని సరిదిద్దేందుకే 144 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో విలువల సవరణ చేపట్టాం. ఈ నిర్ణయం రాష్ట్రాభివృద్ధికి, భూలావాదేవీల్లో పారదర్శ కతతో పాటు ప్రభుత్వ వృద్ధికి దోహదపడనుంది'అని ఆ ప్రకటనలో పొంగులేటి వెల్లడించారు.

# ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంపై నిర్ణయం వాయిదా

హైదరాబాద్, దిల్లీ: రాష్ట్రంలో రెండు కొత్త జాతీయ రహదారులకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల (ఎన్‌హెచ్-63), జగిత్యాల-కరీంనగర్ (ఎన్‌హెచ్-563) సెక్షన్ల అభివృద్ధికి బుధవారం ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఈఏ) ఆమోదం తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంలోనే ఈ రెండు జాతీయ రహదారుల పనులను ప్రారంభించడానికి కావాల్సిన ప్రక్రియను ఎన్‌హెచ్ఏఐ పూర్తి చేసింది. తాజాగా ఈ రహదారులకు సీసీఈఏ ఆమోదం చెప్పడంతో ఈ ఆర్థిక సంవత్సరంలో పనులు ప్రారంభం కానున్నాయి. ఈ రెండు రహదారులను రూ.7,597.16 కోట్ల అంచనా వ్యయంతో సుమారు 190 కిలోమీటర్ల మేర నాలుగు వరుసలుగా అభివృద్ధి చేయనున్నారు. మూడు ప్యాకేజీలుగా విభజించి పనులు చేపట్టనున్నారు. ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల(ఎన్‌హెచ్-63) రహదారి పనులను హ్యామ్ పద్ధతిలో, జగిత్యాల-కరీంనగర్ రహదారిని బీవోటీ పద్ధతిలో చేపట్టనున్నారు. ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల జాతీయ రహదారి నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాల మీదుగా వెళ్తుంది. ఈ మార్గంలో అంక్సాపూర్, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి, లక్షెట్టిపేట, మంచిర్యాల వంటి ప్రధాన ప్రాంతాలు ఉన్నాయి. జగిత్యాల-కరీంనగర్ పరిధిలో పోతారం, గంగాధర, కరీంనగర్ వంటివి ఉన్నాయి. ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో రద్దీ ఎక్కువగా ఉంటోంది. ఈ సమస్యను అధిగమించడానికి ఈ ప్రాంతాల వద్ద బైపాస్ రోడ్లను నిర్మించనున్నారు. గంటకు 100 కి.మీ. వేగంతో ప్రయాణించేలా ఈ రహదారులను డిజైన్ చేశారు. ఈ రెండు జాతీయ రహదారుల విస్తరణ పూర్తయితే రాకపోకలు వేగం పుంజుకుంటాయి.

ఆర్మూర్-మంచిర్యాల మధ్య ప్రయాణ సమయం సుమారు గంట 30 నిమిషాలు, జగిత్యాల-కరీంనగర్ మధ్య 45 నిమిషాలు తగ్గనుంది. పీఎం గతిశక్తి పథకానికి అనుగుణంగా రూపొందించిన ఈ రెండు జాతీయ రహదారుల ప్రాజెక్టుల పరిధిలో 5 ఆర్థిక కేంద్రాలు, 7 సామాజిక కేంద్రాలు, 8 లాజిస్టిక్ కేంద్రాలు అనుసంధానమవుతాయి.

### అనుసంధానత ఇలా...

ఆర్థిక కేంద్రాలు: సిద్దిపేట, వరంగల్ అర్బన్ ఎస్ఈజెడ్‌లు, నిజామాబాద్, సిద్దిపేటలలోని మెగా ఫుడ్‌పార్కులు, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఫిషింగ్ సీఫుడ్ క్లస్టర్ .

సామాజిక కేంద్రాలు: వేములవాడ, కొండగట్టు, నాగునూర్ ఫోర్ట్, ధర్మపురి, కాళేశ్వరం, లోయర్‌మానేర్ డ్యాం, ఖిలా ఫోర్ట్. రైల్వేస్టేషన్లు: నిజామాబాద్, లింగంపేట-జగిత్యాల. పెద్దపల్లి, కోరుట్ల, మంచిర్యాల, పొద్దూర్, గంగాధర, కరీంనగర్ ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం పనులకు టెండర్లు పిలిచినా...: ఎన్‌హెచ్ఏఐ గత నెల 20న ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం పనులకు రెండు ప్యాకేజీల్లో టెండర్లను పిలిచింది. ప్యాకేజీ-1లో సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ వరకు 83.518 కి.మీ మేర, ప్యాకేజీ-2లో ప్రజ్ఞాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా తంగడ్‌పల్లి వరకు 78 కి.మీ మేర టెండర్లను ఆహ్వానించింది. జూలై 7 వరకు బిడ్‌ల సమర్పణకు గడువు ఇచ్చింది. గత నెలలోనే ఈ ప్రాజెక్టుకు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ ఎప్రైజల్ కమిటీ(పీపీపీఏసీ) ఆమోద ముద్ర వేసింది. ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ(సీసీఈఏ) నుంచి కూడా ఆమోదం రావాల్సి ఉంది. ఎన్‌హెచ్-63, ఎన్‌హెచ్-563 జాతీయ రహదారులతో పాటు ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగానికి ఆమోదం లభిస్తుందని భావించారు. కానీ ఆర్ఆర్ఆర్ పనులపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మరోసారి నిర్వహించే సమావేశంలో ఈ పనులకు ఆమోదం లభించే అవకాశాలు ఉన్నాయని ఎన్‌హెచ్ఏఐ వర్గాలు అంటున్నాయి.

# తెలంగాణకు మొదటి శత్రువు ఆ పార్టీనే

ఈ ప్రభుత్వ నినాదమే రైజింగ్.. పాలన మాత్రం డిజాస్టర్. దశాబ్దాల తరబడి తెలంగాణకు మొదటి శత్రువు కాంగ్రెస్సే. తెలంగాణవాదులపై తుపాకులు ఎక్కుపెట్టి చంపింది.. వందల మంది తెలంగాణ బిడ్డల ప్రాణాలను బలిగొన్నది.. చివరకు తెలంగాణ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించిన రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసింది కూడా ఆ పార్టీనే" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజమెత్తారు. పవన్ కల్యాణ్ సినిమా 'ఓజీ'ని ప్రస్తావిస్తూ.. 'తెలంగాణ ఓజీ.. కేసీఆర్. రాష్ట్రాన్ని రక్షణ కవచంలా ఆయన కాపాడుకుంటారు. ఎప్పుడు రావాలో ఆయనకు బాగా తెలుసు' అని తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు.

### కచ్చితంగా మోటార్లకు మీటర్లు పెడతారు

"రైతన్నలకు ఉచిత విద్యుత్ అందించడానికి సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర వ్యతిరేకి. రైతు డిస్కం పేరిట కుట్రలు చేస్తున్నారు. మోటార్లకు కాకుండా.. ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్లు పెడతా అంటున్నారు. మున్ముందు కచ్చితంగా మోటార్లకూ మీటర్లు పెడతారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకే 72 శాతం కాంట్రాక్టులు ఇవ్వాలని.. ఆంధ్రా కాంట్రాక్టర్లకు ఇవ్వకూడదని.. చట్టం తీసుకురండి. మేం మద్దతిస్తాం. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు గురించి మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం చెప్పడం హాస్యాస్పదమే. నిజంగా ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే.. మహారాష్ట్ర సీఎం ఇంటి ముందు ఆమరణ నిరాహారదీక్ష చేయాలి. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కడితేనే ఎన్నికలకు పోతామని గతంలో మంత్రి పొంగులేటి చేసిన ప్రకటనకు కట్టుబడి ఉండాలి. తెలంగాణలో మోదీ.. రేవంత్‌రెడ్డిల జోడీ ప్రభుత్వం నడుస్తోంది. మరో 15-20 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా.. అడ్రస్ గల్లంతు చేసేది రేవంత్‌రెడ్డే. వచ్చే ఎన్నికల్లో కొడంగల్‌లో ఆయన్ను ఓడిస్తాం. 90కిపైగా సీట్లతో మళ్లీ అధికారంలోకి వచ్చేది గులాబీ జెండానే.

జాతీయవాదం ముసుగులో ఆర్థిక ప్రాంతీయవాదం కరెక్టా?

జనసేన అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపైనా కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. "పవన్ కల్యాణ్.. ఒక్కటి గుర్తుపెట్టుకోవాలి. ముమ్మాటికీ తెలంగాణ.. ఇక్కడున్న నాలుగు కోట్ల మంది జాగీరే. మీరూ రండి.. మీ కుటుంబాలు, వ్యాపారాలు ఇక్కడే ఉన్నాయి. ఉండండి.. ఎవరొద్దన్నారు? ప్రాంతాలుగా విడిపోయినా.. ప్రజలుగా కలిసి ఉండాలని కోరుకున్నాం. ప్రాంతీయవాదం.. ఉగ్రవాదం అంటూ మాట్లాడారు. మద్రాస్ నుంచి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుచేయాలని ఆనాడు పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష చేశారు. అది కూడా ప్రాంతీయవాదం అంటారా? ప్రధానమంత్రి మోదీ.. గుజరాత్ మీద ప్రేమతో తెలంగాణకు వచ్చిన పరిశ్రమలను వారి రాష్ట్రానికి తరలించుకుపోయారు. మరి జాతీయవాదం ముసుగులో చేస్తున్న ఈ ఆర్థిక ప్రాంతీయవాదం కరెక్టా? దేశభక్తి గురించి పవన్ కల్యాణ్ దగ్గర పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం మాకు లేదు. నిజాంకు వ్యతిరేకంగా కదం తొక్కిన నేల ఇది. మాకు పోరాటాలు, త్యాగాలు కొత్తకాదు. పవన్ కల్యాణ్‌ను ఏపీ ఉపముఖ్యమంత్రిగా గౌరవిస్తాం. కళాకారుడిగా అభిమానిస్తాం. సోదరుడిగా ఇంటికొస్తే బిర్యానీ పెడతాం. అంతేగానీ మా సచివాలయంలో కూర్చొని పెత్తనం చేస్తామంటే ఒప్పుకోం. ఎవరు.. ఎక్కడి నుంచైనా పోటీ చేయొచ్చు. కానీ, ఏ ప్రాంతంలోనైతే పోటీ చేయాలనుకుంటున్నారో.. ఆ ప్రాంత ప్రజల ఆకాంక్షలు, వారి మనోభావాలు, పోరాటాలు, త్యాగాలు కూడా మీరు తెలుసుకోవాలి. అయినా జనసేన కొత్తగా తెలంగాణలో పోటీ చేసేదేముంది? 2018లో చంద్రబాబు పోటీ చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో మీరు పోటీ చేశారు కదా? 11రోజులు అన్నం ముట్టకుండా ఉన్న వ్యక్తి.. మళ్లీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు మీటింగ్ పెట్టాల్సిన అవసరం ఉందా? తెలంగాణ ఏర్పాటు ఇష్టం లేదని డైరెక్టుగా చెప్పకుండా.. విభజించిన పద్ధతి నచ్చలేదని డొంక తిరుగుడు మాటలెందుకు? ఈ రాష్ట్రం వేలమంది బలిదానాలతో ఏర్పడింది. త్యాగాల నెత్తురుతో తడిచిన నేల ఇది. ఎప్పుడు ఏకతాటిపైకి వచ్చి ఎలా కొట్లాడాలో తెలంగాణ సమాజానికి బాగా తెలుసు. సెక్షన్ 8ని అడ్డం పెట్టుకొని.. హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయాలన్న కుట్ర గతంలో కొంతజరిగింది. మరోసారి అలాంటి ప్రయోగాలు చేస్తారని నేను అనుకోవడం లేదు. ఒకవేళ అలాంటి ప్రయోగం చేస్తే.. తెలంగాణలో మరో బలమైన ఉద్యమం వస్తుంది. ఆ ఉద్యమానికి భారాస నాయకత్వం వహిస్తుంది" అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మాస్కో ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ పై ప్రత్యేక ఆసక్తి

ప్రజా రవాణా వ్యవస్థల్లో ఇదొకటని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రశంసించారు. భారత్‌లో కూడా ఇటువంటి సమగ్ర, సాంకేతిక రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తన రష్యా పర్యటనలో భాగంగా రెండో రోజు ఆయన మాస్కోలోని ఈ అత్యాధునిక రవాణా అభివృద్ధి కేంద్రాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి లోకేష్ బృందానికి మాస్కో రవాణా శాఖ ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. అటానమస్ ట్రాన్స్‌పోర్ట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ విభాగాధిపతి పావెల్ బోక్షా, సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఎఫైర్స్ హెడ్ ఓల్గా పిచికోవా, సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ అలెగ్జాండర్ సువోరోవ్, ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్ డైరక్టర్ జనరల్ సలహాదారు మస్తిస్లావ్ ఇసాకోవ్ వంటి కీలక అధికారులు లోకేష్ బృందాన్ని స్వాగతించి, సెంటర్ కార్యకలాపాలను వివరించారు. అనంతరం, మాస్కో అటానమస్ ట్రాన్స్‌పోర్ట్ సెంటర్ అభివృద్ధి, దాని ప్రత్యేకతల గురించి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ముఖ్యంగా మాస్కో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సెంటర్ పనితీరు, కార్యకలాపాల గురించి లోకేష్ ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా అక్కడి అధునాతన టికెటింగ్ సిస్టమ్స్, డెవలప్‌మెంట్ లేబరేటరీని ఆయన బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, మాస్కో రవాణా వ్యవస్థలోని ప్రత్యేకతలను ప్రస్తావించారు. "ఇక్కడ మెట్రో, బస్సులు, ట్రాలీలు, ఎలక్ట్రిక్ రైళ్లతో పాటు బైక్-షేరింగ్, స్కూటర్ల వరకు అన్నీ ఒకే పర్యావరణ వ్యవస్థ కిందకు తీసుకురావడం అభినందనీయం. ప్రయాణికులు ఒకే మొబైల్ అప్లికేషన్ ద్వారా వాటన్నింటినీ సులభంగా ఉపయోగించుకునే సౌకర్యం కల్పించడం గొప్ప విషయం" అని అన్నారు. సబర్బన్ ప్రాంతాలను ప్రధాన నగరంతో అనుసంధానిస్తూ, మెట్రోపై రద్దీని తగ్గించేందుకు దోహదపడుతున్న 'మాస్కో సెంట్రల్ డయామీటర్స్ (ఎంసీడీ)' ప్రాజెక్టు ఎంతో కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. "మాస్కో అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్, ట్రాన్స్‌పోర్ట్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ సెంటర్లు కృత్రిమ మేధస్సు (ఏఐ), సీసీ కెమెరాల ద్వారా నగరం మొత్తం ట్రాఫిక్, భద్రతను పర్యవేక్షిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు ఈ సాంకేతికత ఎంతగానో సహాయపడుతుంది. ఇలాంటి వ్యవస్థలు మన దేశంలో కూడా ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని లోకేష్ స్పష్టం చేశారు. ఈ పర్యటన ద్వారా తెలుసుకున్న అంశాలను భవిష్యత్తులో మన రాష్ట్రంలో అమలు చేసే అవకాశాలను పరిశీలిస్తామని ఆయన తెలిపారు.

## వచ్చీరావడంతోనే వరాల జల్లు కురిపించిన డీకే శివకుమార్...

ముఖ్యంగా విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని వరాల జల్లు కురిపించారు. ఇవాళ (జూన్ 3న) బెంగళూరులోని లోక్ భవన్ గ్లాస్ హౌస్‌లో పార్టీ నేతలు, మత పెద్దల సమక్షంలో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో ఆయన సీఎంగా ప్రమాణం చేశారు. అధికారంలోకి వస్తూనే, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు అందిస్తామని తొలి కీలక ప్రకటన చేసి విద్యార్థులకు శుభవార్త అందించారు. గతంలో ఉప ముఖ్యమంత్రిగా, బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవంతో డీకే శివకుమార్ 'బ్రాండ్ బెంగళూరు' నినాదంతో ముందుకు వెళ్తున్నారు. నగరంలో దీర్ఘకాలంగా ఉన్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది గంటల్లోనే ఆయన ప్రకటించిన ప్రధాన హామీలు, పథకాలు ఈ విధంగా ఉన్నాయి:

ఉచిత బస్ పాసులు:

రాష్ట్రంలోని విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలు: జాబ్ కాలెండర్ విడుదల చేస్తామని చెప్పారు. సుమారు 50,000 ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, దీనిపై తదుపరి కేబినెట్ సమావేశంలో చర్చిస్తామని తెలిపారు. ప్రైవేట్ ఉపాధి: కర్ణాటక యువతకు ప్రాధాన్యతనిస్తూ నైపుణ్య శిక్షణతో కూడిన ప్రైవేట్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. యువక సంఘాలు: క్రీడలు, సంస్కృతి, నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 10,000 'భారత్ జోడో యువక సంఘాల'ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి సంఘానికి రూ. 10 లక్షల ఆర్థిక సహాయం అందిస్తారు. రోడ్ల అభివృద్ధి: గుంతలు, ట్రాఫిక్‌తో సతమతమవుతున్న బెంగళూరులో రోడ్ల మరమ్మతులు, అభివృద్ధి కోసం రూ. 2,000 కోట్లు కేటాయించారు. నిర్మాణాల క్రమబద్ధీకరణ: నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించాలని నిర్ణయించారు. 2,500 చదరపు అడుగుల లోపు ఉన్న ఆస్తులకు వన్-టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) పథకాన్ని ప్రవేశపెట్టనున్నారు. బెంగళూరులో సరైన ప్రణాళిక లేకుండా ఇళ్లు నిర్మించారని, ఈ సమస్యను పరిష్కరించేందుకే ఈ నిర్ణయాలు తీసుకున్నామని శివకుమార్ వివరించారు. మరో రెండేళ్లలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ఈ హామీలు కొత్త ప్రభుత్వానికి ప్రాధాన్యతలుగా మారనున్నాయి.

## జూన్ 21న కోటి మందితో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది భాగస్వామ్యంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగాంధ్ర-2026' పేరుతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. జూన్ 21న జరిగే ఈ కార్యక్రమ నిర్వహణ, లక్ష్యాలపై ఆయన అమరావతిలో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన జీవన విధానం యోగా అని, దానిని ప్రజా ఉద్యమంగా మార్చి ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ ఏడాది 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్' (వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా జీవించడం) థీమ్‌తో యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సీఎం చెప్పారు. "యోగా కేవలం ఒక్కరోజు కార్యక్రమం కాదు, ప్రతి వ్యక్తి నిత్య సాధనగా మార్చుకోవాలి. ఈ లక్ష్యంతో జూన్ నెలను 'యోగా నెల'గా ప్రకటిస్తున్నాం. జూన్ 7 నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయి" అని వివరించారు. ప్రధాన కార్యక్రమం అమరావతిలో కృష్ణానది పశ్చిమ బైపాస్ వంతెనపై 25 వేల మందితో నిర్వహిస్తామని, ప్రతి జిల్లా కేంద్రంలో 2 వేల నుంచి 3 వేల మందితో కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో పోలీసు సిబ్బంది, కోనసీమలో రైతులు వంటి ప్రత్యేక వర్గాలతో పాటు ఉండవల్లి గుహలు, శ్రీశైలం వంటి 56 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహించి 'యోగా-టూరిజం'ను ప్రోత్సహిస్తామన్నారు. యోగాంధ్ర-2026 విజయవంతం కోసం రూ.10 కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించామని, స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా రాష్ట్రంలో 10 లక్షల మంది సర్టిఫైడ్ యోగా సాధకులను, 2.50 లక్షల మంది ట్రైనర్లను తయారు చేయడమే లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు సలహాలు, సేవలు తీసుకుంటున్నామని, ఆయన రూపొందించిన 168కి పైగా వీడియోలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. 81424 04888 వాట్సాప్ నంబర్‌కు 'ఎఱ' అని మెసేజ్ పంపిస్తే యోగా వీడియోలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా ఎశీస్త్రుఱఅస్త్రతీఖ.ఖజూ.స్త్రశీజ.ఱఅ పోర్టల్‌ను ప్రారంభించామని, ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఇషా ఫౌండేషన్, బ్రహ్మకుమారీస్ వంటి సంస్థల భాగస్వామ్యం కూడా తీసుకుంటున్నట్లు సీఎం వెల్లడించారు. గతేడాది యోగాంధ్ర కార్యక్రమానికి 2.44 కోట్ల మంది నమోదు చేసుకున్న స్ఫూర్తితో ఈసారి కూడా కార్యక్రమాన్ని విజయవంతం చేసి, యోగాను 365 రోజుల ఉద్యమంగా కొనసాగిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

## బ్రిడ్జ్ గేమ్‌కు.. పేకాటకు తేడా తెలీదా?

అమరావతి: గొడ్డలి పార్టీకి విధ్వంసం, అడ్డగోలుగా విమర్శించడం తప్ప ఏమీ చేతకాదని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. పేకాటలో ఫస్ట్ వచ్చినా డీఎస్సీలో క్రీడా కోటాలో ఉద్యోగమిచ్చారంటూ వైకాపా నాయకుడు పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. 'అతనికి బుద్ధి, జ్ఞానం ఉన్నాయా? బ్రిడ్జ్ గేమ్‌కు పేకాటకీ తేడా ఏంటో, దానికి నిర్వచనమేంటో కూడా అతనికి తెలీదు. ఒలింపిక్ అసోసియేషన్ కింద వివిధ క్రీడలకు వేర్వేరు సంఘాలు ఉంటాయి. కేంద్రం వాటిని సంప్రదించి ఏ క్రీడలకు రిజర్వేషన్ కల్పించాలన్న దానిపై ప్రాధాన్యక్రమంలో వర్గీకరణ చేసి, పాలసీ రూపొందించింది. దాన్నే రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. అయినా వైకాపా నాయకులకు అన్ని తెలివితేటలు ఉంటే ఈ రోజు ఈ పరిస్థితిలో ఉండేవారు కాదు' అని సచివాలయంలో యోగాంధ్రపై బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో చంద్రబాబు మండిపడ్డారు. 'నోరు, పేపరు, పేటీఎం బ్యాచ్‌లు ఉన్నాయని ఇష్టానుసారం మాట్లాడితే, పదేపదే అడ్డగోలుగా ప్రచారం చేస్తే ప్రజలు నమ్మేస్తారనుకుంటున్నారు. వారు ప్రజాజీవనాన్ని స్తంభింపజేస్తున్నారు. వాళ్లు చేసే దద్దమ్మ పనులకు ప్రజలు ఇబ్బంది పడాలా? గొడ్డలి పార్టీ కార్యకర్తలు కర్రలతో రోడ్లపై వీరంగం వేస్తూ, హింసాకాండకు పాల్పడుతున్నారు. వైకాపా నాయకులకు దమ్ముంటే, సత్తా ఉంటే, డీఎస్సీలో తప్పు జరిగినట్టు సమాచారం ఉంటే బయట పెట్టాలి. ఉద్యోగం రానివారి వద్దకు వెళ్లి డీఎస్సీలో తప్పు జరిగిందని రెచ్చగొట్టడం సరికాదు. ఆరోపణలు పక్కా సమాచారంతో ఉండాలే తప్ప, గాలి పోగేసి మాట్లాడితే, బురద జల్లితే ఎవరూ నమ్మరు.అసత్యాన్ని పదే పదే చెబితే ప్రజలు నమ్మేస్తారన్న భ్రమలో వాళ్లు బతుకుతున్నారు. రాజకీయాల్లో ఆరోగ్యవంతమైన పోటీ ఉండాలి. విధ్వంసమే ఎజెండాగా పనిచేస్తున్న వైకాపా వంటి పార్టీల గుర్తింపును ప్రజలే రద్దు చేయాలి' అని చంద్రబాబు పేర్కొన్నారు. 'వైకాపా హయాంలో ఒక్క టీచర్ ఉద్యోగం కూడా ఇవ్వలేదు సరికదా విద్యారంగానికి వాళ్లేదో బ్రహ్మాండమైన సేవ చేసేసినట్టు, విద్యారంగ ప్రమాణాలే మారిపోయినట్టు ఊదరగొట్టారు. మెగా డీఎస్సీ వేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మొదటి సంతకం దానిపైనే పెట్టాను. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, పూర్తి పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించాం. అర్హులకే ఉద్యోగాలిచ్చాం' అని సీఎం వివరించారు.

## సిరికొండ మండల ప్రాథమిక పాఠశాలకు రెండు ప్రొజెక్టర్ల విరాళం



నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 04:సిరికొండ మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి సరికొత్త సాంకేతికత తోడైంది. విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధనను అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో సిరికొండ గ్రామపంచాయతీ తరపున సర్పంచ్ శ్రీ సాయి చరణ్ గారు, ఉప సర్పంచ్ శ్రీ శోభన్ గారు సంయుక్తంగా రెండు అత్యాధునిక ప్రొజెక్టర్లను పాఠశాలకు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి డిజిటల్ విద్యా విధానాన్ని అందించడానికి ఈ ప్రొజెక్టర్లు ఎంతో దోహదపడతాయన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ వహించి, పాఠశాల అభివృద్ధికి తక్షణమే స్పందించి ఈ విరాళాన్ని అందించిన సర్పంచ్ సాయి చరణ్ గారికి, ఉప సర్పంచ్ శోభన్ గారికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జీకే తండాలో ఉపాధి హామీ కూలీలకు అడవుల సంరక్షణపై విస్తృత అవగాహన సదస్సు



(నిజామాబాద్ రూరల్ ఇందల్వాయి నేటి శుభోదయ ప్రతినిధి )జూన్ 04:నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం, ఇందల్వాయి మండలం పరిధిలోని జీకే తండాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశంలో కూలీలకు అడవుల సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జీకే తండా సర్పంచ్ లావుడియా శిరీష మహిపాల్ నాయక్ మరియు ఉప సర్పంచ్ దేగవత్ రజిత సుధీర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ (ఖీూ) అతీఫ్ అహ్మద్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఖీదీూ) నవీన్ రాజ్ లు ఉపాధి హామీ కూలీలను ఉద్దేశించి ప్రసంగించారు. అడవుల వల్ల మానవాళికి కలిగే లాభాలను, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్ల పాత్రను వారు కూలీలకు వివరంగా వివరించారు. అడవి సంపదను అక్రమ నరికివేత మరియు పోడు వ్యవసాయం బారి నుండి పరిరక్షించుకోవాల్సిన బాధ్యత గ్రామీణులందరిపై ఉందన్నారు.

సదస్సులో అవగాహన కల్పించిన ముఖ్యాంశాలు:అడవి సంపద పరిరక్షణ: అడవులలోని వృక్ష సంపదను, విలువైన ఔషధ మొక్కలను కాపాడుకోవడం.జీవసంచారం నుండి రక్షణ: అడవులకు సమీపంలో ఉండే తండాల ప్రజలు క్రూర మృగాలు లేదా వన్యప్రాణుల సంచారం పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలి, వాటికి హాని చేయకుండా తమను తాము ఎలా రక్షించుకోవాలనే విషయాలపై కీలక సూచనలు చేశారు.అడవుల వల్ల లాభాలు: సకాలంలో వర్షాలు పడాలన్నా, భూగర్భ జలాలు పెరగాలన్నా, స్వచ్ఛమైన గాలి లభించాలన్నా అడవులను విస్తరించడం ఏకైక మార్గమని స్పష్టం చేశారు.తండా సర్పంచ్ లావుడియా శిరీష మహిపాల్ నాయక్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనులకు వస్తున్న కూలీలందరూ అటవీ నియమాలను పాటించాలని, తండా పరిసరాలను పచ్చదనంతో నింపాలని కోరారు. అటవీ అధికారుల సూచనలను పాటిస్తూ అడవుల రక్షణలో జీకే తండాను ఆదర్శంగా నిలుపుతామని ఈ సందర్భంగా తీర్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు మరియు జీకే తండాకు చెందిన వందలాది మంది ఉపాధి హామీ మహిళా, పురుష కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన సదస్సును విజయవంతం చేశారు.

## అగ్నివీర్‌గా సిరికొండ యువకుడు 'బడాల వర్షిత్' ఎంపిక



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )మండల పరిధిలోని సిరికొండ గ్రామానికి చెందిన యువకుడు బడాల వర్షిత్ భారత సైన్యంలో అగ్నివీర్‌గా ఎంపికయ్యాడు. వర్షిత్ సాధించిన ఈ ఘనత పట్ల గ్రామ ప్రజలు, యువకులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.?ఈ సందర్భంగా సిరికొండ గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో వర్షిత్‌ను ఘనంగా సత్కరించారు. గ్రామ సర్పంచ్ మల్లెల సాయి చరణ్ మరియు గ్రామ పంచాయితీ పాలకవర్గ ప్రతినిధులు ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ప్రతినిధులు మాట్లాడుతూ..."మన సిరికొండ గ్రామానికి చెందిన వర్షిత్ కష్టపడి చదివి, శారీరక దారుఢ్య పరీక్షల్లో రాణించి భారత సైన్యంలో అగ్నివీర్‌గా ఎంపిక కావడం మాకెంతో గర్వకారణం. దేశ సేవకు అంకితమవ్వాలనే అతని సంకల్పం గ్రామంలోని మిగతా యువకులకు ఎంతో స్ఫూర్తిదాయకం. వర్షిత్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు వర్షిత్ కుటుంబ సభ్యులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## పుట్టినరోజు సందర్భంగా అనంతగిరి పద్మనాభ స్వామి దర్శనం

### సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జూన్ 4నేటి శుభోదయ:వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడు, తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తన పుట్టినరోజు సందర్భంగా అనంతగిరి శ్రీ పద్మనాభ స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులతో కలిసి ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేసి స్వామివారి కృపతో ప్రజలకు సుఖశాంతులు, రాష్ట్రానికి అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. పుట్టినరోజు వేళ దైవ దర్శనం చేసుకుని ఆశీర్వాదాలు పొందిన గడ్డం ప్రసాద్ కుమార్‌కు పలువురు నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.



## రాజకీయ మోసాలు ప్రజాస్వామ్యానికి పెను ముప్పు

: రాజశేఖర్ ఆవుటి



వికారాబాద్ జూన్ 04నేటి శుభోదయ:వికారాబాద్ జిల్లా రాజకీయాల్లో పెరుగుతున్న మోసపూరిత ధోరణులు సమాజ పురోగతికి, యువ నాయకుల భవిష్యత్తుకు, ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర ప్రమాదకరంగా మారుతున్నాయని బీసీ సంక్షేమ సంఘం, బీసీ సేన తెలంగాణ రాష్ట్ర న్యాయ విభాగం ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఆవుటి ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు, కార్యకర్తలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేయడం, నమ్మి గెలిపించిన ద్వితీయ శ్రేణి నాయకులను, కార్యకర్తలను నిర్లక్ష్యం చేయడం రాజకీయాల్లో పెరుగుతున్న దురదృష్టకర పరిణామమని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో నాయకులు ప్రజలకు సేవకులుగా ఉండాల్సిన బాధ్యత కలిగి ఉంటారని, అయితే నేటి రాజకీయాల్లో కొందరు నాయకులు అధికారాన్ని, సంపదను కూడబెట్టుకునే సాధనంగా రాజకీయాలను మార్చుకున్నారని విమర్శించారు. ప్రజల విశ్వాసాన్ని, కార్యకర్తల అంకితభావాన్ని ఉపయోగించుకుని గెలిచిన తర్వాత వారిని పూర్తిగా పక్కన పెట్టడం అత్యంత నీచమైన చర్యగా అభివర్ణించారు.ఎన్నికల సమయంలో అసాధ్యమైన హామీలు ఇచ్చి ఓట్లు పొందడం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకపోవడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తోందన్నారు. ప్రజా సంక్షేమానికి కేటాయించిన నిధులను దుర్వినియోగం చేయడం, కుల, మత విభేదాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందడం, ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం పంపిణీ వంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలను నిర్వీర్యం చేస్తున్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా కార్యకర్తల కష్టాన్ని ఉపయోగించుకుని గెలిచిన నాయకులు తర్వాత వారిని పూర్తిగా విస్మరించడం రాజకీయాల్లో తరచుగా కనిపిస్తున్నదన్నారు. పదవులు, అవకాశాలు, ప్రయోజనాలు కొందరికే పరిమితం చేసి పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన వారిని నిరాశపరచడం వల్ల రాజకీయ వ్యవస్థపై విశ్వాసం దెబ్బతింటుందని చెప్పారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కూడా స్పందించకపోవడం నాయకత్వ వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.రాజకీయ మోసాల వల్ల ప్రజలకు ప్రభుత్వాలపై, నాయకులపై విశ్వాసం తగ్గిపోతుందని, అభివృద్ధి కుంటుపడటంతో పాటు అర్హులైన పేదలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు కూడా దారి మళ్లే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు నాయకుల మాటలను గుడ్డిగా నమ్మకుండా వారి గత చరిత్ర, పనితీరును పరిశీలించి ఓటు వేయాలని సూచించారు. యువత, విద్యావంతులు రాజకీయాల్లోకి వచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ప్రజలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకుని, ఓటు విలువను కాపాడినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం బలపడుతుందని, సమాజాన్ని సరైన దిశలో నడిపించే నాయకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని రాజశేఖర్ ఆవుటి పేర్కొన్నారు.

## కోనాపూర్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



నేటి శుభోదయ, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శివకుమార్ గౌడ్ తండ్రి ఆంజనేయులు గౌడ్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కోనాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ కోక సుశీల అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో ఆమె కుటుంబ సభ్యులను కూడా కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మరణాలకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ , వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఎమ్మెల్యే వెంట సదాశివపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, కార్యదర్శి అరిపోద్దిన్, కోనాపూర్ గ్రామ సర్పంచ్ అనిల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శివకుమార్, సంగమేశ్వర్, గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్, నాయకులు మనోహర్, అంజయ్య, మల్లేశం, సిద్దన్న, లియాసత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి : మండల పరిధిలోని నిజాంపూర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవము పురస్కరించుకోని బుధవారం ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ విద్యార్థులనుద్దేశించి జీవరాశులు జీవించడానికి,వాటి మనుగడకు అవకాశం ఉన్న ఒకే ఒక గ్రహం భూగ్రహం.ఐతే మానవ కార్యకలాపాలు,విచక్షణారహిత అభివృద్ధి,సహజ వనరుల దుర్వినియోగం వంటి కారణాలతో ఇప్పుడు ఈ భూగ్రహం అధిక వేడి, వరదలు,తుపాన్లు,భూ,జల,వాయు కాలుష్యాలు,ప్లాస్టిక్ మరియు అనేక వ్యర్థ పదార్థాలతో నిండి పోతుంది.ఇది ఇలానే కొనసాగితే రాబోయే రోజుల్లో భూగ్రహ ఉనికి కే ప్రమాదం అని అన్నారు.ఈ భూగ్రహాన్ని రక్షించడం కోసం ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అత్యంత ప్రాముఖ్యతతో నిర్వహించబడుతుంది పర్యావరణ పరిరక్షణ పై ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడానికి ఐక్యరాజ్యసమితి దీనికి నాయకత్వం వహిస్తుంది.మొదటిగా 1972 సంవత్సరం లో స్థాపించి 1973 నుండి ప్రపంచ వ్యాప్తంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. " ప్రకృతి ప్రేరణ-వాతావరణం కోసం-మన భవిష్యత్తు కోసం." అనే ఇతివృత్తం తో ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2026 వేడుకలు ఈ సారి అజర్ బైజాన్ దేశంలో నిర్వహించనున్నారని తెలియ జేశారు.ఈ సమావేశం లో వాతావరణ మార్పుల సమస్యను ఎదుర్కోవడానికి ప్రకృతి ఆధారిత పరిష్కారాలు మరియు పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ కొరకు కాలుష్య నివారణ మరియు సుస్థిర జీవనం పొందుటకు గాను చేయవలసిన కార్యక్రమాలను రూపొందించనున్నారు.రైతులు పంటలు వేయటానికి పొలాలను సిద్ధం చేసే పనిలో భాగంగా పొలాలలో ఉన్న గడ్డిని తగులబెడతారు. దీని వల్ల వాతావరణ కాలుష్యం తో పాటు పంటకు ఎంతో మేలు చేసే చిన్న,చిన్న పురుగులు, క్రిములు కూడా చనిపోతాయి.దీని వల్ల ఆదాయం తగ్గుతుంది మరియు పెట్టుబడులు పెరుగుతాయి. అవగాహనా రాహిత్యం తో విచ్చలవిడిగా వాడే రసాయన ఎరువులు వల్ల,పెట్రోల్, డీజిల్,బొగ్గు వంటి శిలాజ ఇంధనాలను మండించడం వల్ల, పరిశ్రమలు వదిలే పొగ వలన వాతావరణం లో కర్బన పదార్థాలు పెరిగిపోయి భూ, సముద్ర ఉపరితల వాతావరణాలు వేడెక్కుతున్నాయి అని తెలియజేసారు.

చేపట్టవలసిన కార్యక్రమాలు...

కావున ఈ భూమిని రక్షించుకోవడం కోసం మరియు మానవాళి బ్రతుకు తెరువు కొరకు ముఖ్యంగా మొక్కలను నాటడం,ఇంకుడు గుంతలు నిర్మించడం,భూగర్భ జలాలు పెంచడం,సోలార్ వినియోగాన్ని, ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించడం ,ప్లాస్టిక్ వినియోగము లో 5 ఆర్ ల ఫార్ములా ఉపయోగించడం తో పాటు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడకుండా ఉండటం వాటి స్థానంలో పేపర్ బ్యాగులు మరియు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడం కోసం కాలం చెల్లిన వాహనాలను తీసివేయడంతో పాటు వాహనాలను సకాలంలో సర్వీసింగ్ చేయిస్తూ .చిన్న చిన్న దూరాలను నడకతో,దూరపు ప్రయాణాలను రైళ్ళు,బస్సులు వంటి రవాణా వాహనాలను,ఉద్యోగులు తమ కార్యాలయాలకు చేరుకోవటానికి షేరింగ్ వాహనాలను ఉపయోగించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు



## హత్నూర పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

### స్టేషన్ ఆవరణ, రికార్డులు, సిబ్బంది బ్యారెక్స్ పరిశీలన.




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:ప్రతి రికార్డును ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలి, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలి.సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి -- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.హత్నూర పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిసరాలు, సిబ్బంది బ్యారెక్స్ పరిశుభ్రతను పరిశీలించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించగలమని, అందుకు సిబ్బంది ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు.అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక (ప్లాన్ ఆఫ్ యాక్షన్) ఉండాలని అన్నారు.తరచూ వాహనాల తనిఖీలు, నాకాబందీ వంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి అనుమానిత వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, కేడీలు, అనుమానిత వ్యక్తుల వివరాలు ప్రతి సిబ్బందికి తెలుసుకొని ఉండాలని, పగలు-రాత్రి బీట్‌లలో క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ ఆన్‌లైన్ రికార్డుల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల నేరాలు, సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్‌హెచ్‌ఓ కు సూచించారు. సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని, తమకు కేటాయించిన విధులను పూర్తి బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యలను ఓపికగా విని సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీసు శాఖలో శారీరక దారుఢ్యం ఎంతో ముఖ్యమని, ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగతంగా గానీ ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ తనిఖీలో హత్నూర ఎస్‌హెచ్‌వో శ్రీధర్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలంలో గంజాయి విక్రేతలు అరెస్ట్...




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 04 (నేటి శుభోదయ)భద్రాచలం గోదావరి కరకట్ట, రెడ్డి సత్రం సమీప ప్రాంతంలో నిర్వహించిన పెట్రోలింగ్‌లో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను భద్రాచలం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డీఎస్పీ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్ఐ పి. శ్యాం ప్రసాద్ సిబ్బందితో కలిసి నిర్వహించిన తనిఖీల్లో వాడపర్తి సురేష్, షేక్ షఫీర్ పాషా ( సప్పు) అనే ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా విచారించారు. వారి వద్ద నుంచి సుమారు ఒక కిలో గంజాయి, ఒక మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.45 వేలుగా పోలీసులు తెలిపారు.గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా విక్రయిస్తూ లాభాలు పొందుతున్నట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లి దండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలని డీఎస్పీ సూచించారు.గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయం, రవాణా, నిల్వపై సమాచారం ఉన్నవారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు పేర్కొన్నారు.

## కొండాపూర్ మండలం లో సార్ హెల్ప్ డెక్స్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు నిర్వహించారు



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:మిల్లత్ నాయకుడు, హజ్ బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ , పార్లమెంట్ సభ్యుడు మరియు అఖిల భారత మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు, అలాగే కౌసర్ మొహియుద్దీన్ , కర్వాన్ ఎమ్మెల్యే మరియు సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ ఆదేశాల మేరకు కొండాపూర్ మండలంలోని అనంతసాగర్ మరియు సయిదాపూర్ గ్రామాల్లో నిన్న హెల్ప్ డెస్క్ శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని సదాశివపేట్ మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు షేక్ ఘౌస్ పాషా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన షేక్ ఘౌస్ పాషా , దేశవ్యాప్తంగా ూ×= హెల్ప్ డెస్క్ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న ఏకైక రాజకీయ పార్టీ మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ మాత్రమేనని తెలిపారు. ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని, 2002 ఓటరు జాబితా ఆధారంగా తమతో పాటు తమ కుటుంబ సభ్యుల వివరాల మ్యాపింగ్ చేయించుకోవాలని ఆయన కోరారు. తద్వారా దీూ (బూత్ లెవల్ ఆఫీసర్) మీ ఇంటికి వచ్చినప్పుడు ప్రక్రియ సులభంగా జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అనంతసాగర్ అధ్యక్షుడు షేక్ అజీమ్, మహమ్మద్ మహ్మూద్, షోయబ్, అఫ్రోజ్, ముస్తఫా తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## జీవిత బీమా ఏజెంట్ల సమైక్య వరంగల్ డివిజన్ ఉమెన్స్ వెల్ఫర్ చైర్మన్ గా టి సరస్వతి ఎన్నిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 04 (నేటి శుభోదయ)భారతీయ జీవిత భీమా వరంగల్ జోనల్ కొత్తగూడెం బ్రాంచ్ అధ్యక్షులు అల్లాడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, వరంగల్ డివిజన్ ఉమెన్ వెల్ఫేర్ చైర్మన్ గా టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామానికి చెందిన టి. సరస్వతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమెను బ్రాంచ్ సభ్యులకు ఘనంగా పరిచయమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్ మాట్లాడుతూ, జూన్ 17, 18 తేదీలలో హైదరాబాద్‌లో జరగనున్న ఆల్ ఇండియా జనరల్ బాడీ మీటింగ్కు ప్రతి బ్రాంచ్ నుండి కనీసం 50 మంది ప్రతినిధులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు బ్రాంచ్ అధ్యక్షులు అల్లాడి నాగేశ్వరరావు మాట్లాడుతూ 50 మందికి తగ్గకుండా ఆలిండర్ జనరల్ బాడీకి ఏజెంట్ మిత్రులు తీసుకువస్తామని చెప్పి హామీ ఇచ్చారు. డివిజన్ కమిటీ లోకి ఉప్పలయ్య తీసుకున్నారు. జూలై నెలలో బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించాలని, ప్రైమరీ మెంబర్‌షిప్ ను అధిక సంఖ్యలో నమోదు చేయాల ని పిలుపునిచ్చారు. ఏజెంట్ల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను ప్రస్తావిస్తూ. ఏజెంట్ల మెడికల్ క్లెయిమ్ పరిమితిని 25 లక్షలకు పెంచాలి. గ్రూప్ ఇన్సూరెన్స్ కవరేజీని 50 లక్షలకు పెంచాలి. ప్రస్తుతం 69 సంవత్సరాల వరకు మాత్రమే అమలులో ఉన్న ఏజెంట్ల గ్రూప్ ఇన్సూరెన్స్‌ను, ఎల్ఐసీలో వారు పనిచేసే మొత్తం కాలానికి వర్తించేలా చేయాలి.అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డివిజన్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ బెల్లంకొండ శ్రీనివాస్, బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి సంగం భాస్కర్ రావు, ట్రెజరర్ కాసుల శంకర్, మార్కాపురి నరసింహారావు, సాంబశివరావు, నిత్యానందం, డి చంద్రమౌళి, యాకయ్య, ఉప్పలయ్య, కె. సుగుణాకర్, ఎస్. రాజేశ్వరరావు, వీరభద్రం రాజు, వెంకటేశ్వరరావు, రాంబాబు, ప్రసాద్ సిరాజుద్దీన్, రెంటపల్లి రాజు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ టీచర్స్ కోసం దరఖాస్తులు..!!

**ఆత్మకూర్ మండల విద్యాశాఖ అధికారి:**



హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళి అర్షం) నేటి శుభోదయ( జూన్ 4); హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో రెండు ప్రీ ప్రైమరీ పాఠశాలలకు టీచర్స్ కోసం ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు పెట్టుకోగలరని మండల విద్యాశాఖ అధికారి ఎన్ విజయ కుమార్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు, పాఠశాల విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి ఆత్మకూరు మండలంలో రెండు ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలలను ప్రారంభించనున్నట్లు మండల విద్యాధికారి పేర్కొన్నారు..ఎంపీపీఎస్ ఆత్మకూరు గొల్లవాడ,ఎంపీపీఎస్ పెద్దపూర్, పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ విభాగాలు . ప్రీ-ప్రైమరీ టీచర్స పోస్టుకు ఇంటర్మీడియట్ (10o02) లేదా సమాన విద్యార్హత కలిగి ఉండాలని,ప్రారంభ బాల్య విద్య (ఈసీఈ) లేదా ప్రాథమిక బోధనలో అర్హతలు ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.ఆయా పోస్టుకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపికలో మొదట హాబిటేషన్, అనంతరం గ్రామ పంచాయతీ,మండలం, జిల్లా ప్రాతిపదికన ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.నోటిఫికేషన్ తేదీ నాటికి అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు,మాజీ సైనికులకు 3 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వయో సడలింపు వర్తిస్తుందని చెప్పారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులతో పాటు సంబంధిత ధ్రువపత్రాలను సంబంధిత ప్రీ-ప్రైమరీ పాఠశాల సంబంధిత ప్రధానోపాధ్యాయులకు ఈ నెల జూన్ 8వ తేదీలోగా సమర్పించాలని మండల విద్యాధికారి ఎన్.విజయకుమార్ కోరారు.

## జాతీయ స్థాయిలో మరో ఘనత సాధించిన ఐటిడీఏ భద్రాచలం పీవో రాహుల్...




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 04, (నేటి శుభోదయ),ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన జాతీయ పి ఓ కాన్ఫరెన్స్‌లో ఐటిడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ దేశంలోని ఉత్తమ ప్రాజెక్ట్ అధికారిగా ఎంపికై ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు.నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి రంజనా చోప్రా చేతుల మీదుగా పీవో రాహుల్, ఏపీవో డేవిడ్ రాజ్‌లకు రూ.5 లక్షల ప్రోత్సాహక పురస్కారం అందజేశారు. గిరిజన మ్యూజియం, భద్రగిరి మార్ట్, ఉద్దీపకం, కెరీర్ గైడెన్స్, ఇలవేల్పుల చరిత్ర పరిరక్షణ, క్రీడల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పథకాల సమర్థ అమలుకు ఈ గుర్తింపు లభించింది.ఇప్పటికే గవర్నర్ చేతుల మీదుగా 'బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు', ముఖ్యమంత్రి చేతుల మీదుగా 'బెస్ట్ రూరల్ టూరిజం అవార్డు', ఆదివాసీ ఐక్య వేదిక నుంచి 'ఆదివాసీ వికాస రత్న' బిరుదు అందుకున్న రాహుల్, ఇప్పుడు జాతీయ స్థాయిలో మరో ప్రతిష్టాత్మక అవార్డు అందుకోవడం విశేషంగా నిలిచింది.ఐటిడీఏ అధికారులు, గిరిజన ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు పీవో రాహుల్‌కు అభినందనలు తెలిపారు.

## రఘునాథ్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు



శేరిలింగంపల్లి నేటి శుభోదయ..:శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారబోయిన రఘునాథ్ యాదవ్ ని తెలంగాణ రాష్ట్ర యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమించిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో " శ్రామిక శక్తి అవార్డు గ్రహీత" రాష్ట్ర ఐ ఎన్ టి యు సి నాయకులు టిపిసిసి లేబర్ సెల్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి , టిపిసిసి లేబర్ సెల్ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరమల్ల వీరేందర్ గౌడ్ , శ్రామిక శక్తి అవార్డు గ్రహీత"టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఏ- బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉయ్యూరు శ్రీదేవి , శ్రామిక శక్తి అవార్డు గ్రహీత" టీపీసీసీ లేబర్ సెల్ శేరిలింగంపల్లి నియోజక వర్గం అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి , టిపిసిసి లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దంగుల తిరుపతి రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. మోసిన్ పటేల్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, కుమార్ సాగర్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగన్‌వాడీల్లో జూన్ 12 నుంచి బ్రేక్‌ఫాస్ట్ పథకం

**- చిన్నారుల పోషకాహారానికి తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు**

హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల పోషకాహార స్థాయిని మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల్లో జూన్ 12 నుంచి బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. తొలి దశలో ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా ఈ పథకాన్ని అమలు చేయనున్నారు.ఈ పథకం కింద అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ప్రతిరోజూ ఉప్మా లేదా కిచిడీతో పాటు పాలు అందించనున్నారు.

ఇప్పటికే మధ్యాహ్న భోజనం, గుడ్లు, ఇతర పోషకాహార పదార్థాలు అందుతున్న నేపథ్యంలో ఉదయం అల్పాహారం కూడా అందించడం ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో ముఖ్యంగా గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల్లో రక్తహీనత, తక్కువ బరువు, ఎదుగుదల లోపం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు అధికారులు చెబుతున్నారు.

ఉదయం పూట ఖాళీ కడుపుతో కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పోషకాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, ఏకాగ్రత, శారీరక ఎదుగుదల మెరుగుపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.అయితే ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర ఎండల నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రకటించిన వేసవి సెలవులను జూన్ 10 లేదా 12 వరకు పొడిగించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.

సెలవుల పొడిగింపు నిర్ణయం తీసుకుంటే బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు తేదీలో కూడా మార్పులు జరిగే అవకాశం ఉందని సమాచారం.అంగన్‌వాడీ సేవలను మరింత బలోపేతం చేయడం, చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం అందించడం, బాలల ఆరోగ్య సూచీలను మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. పైలట్ ప్రాజెక్ట్ ఫలితాలను పరిశీలించిన అనంతరం రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ పథకాన్ని విస్తరించే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

# కాంగ్రెస్ ను ఎదుర్కొనే దమ్ములేక నాపై ఆరోపణలు

**అధికారం లేదనే అసహనంతో బిగాల మాట్లాడుతున్నారు..**
**కమిషన్...కరప్షన్.. కలెక్షన్ కు అలవాటు పడ్డాడు..**
**అభివృద్ధి పై చర్చకు సిద్ధం...**
**మాజీ ఎమ్మెల్యే బిగాల పై అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ఫైర్...**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 04 నేటి శుభోదయ :అవినీతి,అభివృద్ధి పై కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే దమ్ము లేక మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ తనపై ఆరోపణలు చేస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....గత అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్ నియోజకవర్గ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చిన తర్వాత మాజీ ఎమ్మెల్యే బిగాల నగరానికి ఎప్పుడో ఒకసారి వస్తున్నారన్నారు.అధికారం కోల్పోయిన తర్వాత అసహనంతో అవగాహన లేకుండా తనపై ఆరోపణలు చేస్తున్నాడని విమర్శించారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోను 60 స్థానాల్లో ఒకటే సీటును గెలుపొంది,కనీసం ఆ ఒక్క సీటును కూడా కాపాడుకోలేని అసమర్థత నాయకుడు అని ఆరోపించారు.తాను గెలిచిన తర్వాత గతంలో ఉన్న పెండింగ్ పనులపై అధికారులు మంత్రుల దృష్టికి తీసుకెళ్లి వాటిని అభివృద్ధి పరచడానికి కృషి చేస్తున్నానన్నారు.ఇది జీర్ణించుకోలేని బిగాల అనవసర ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు.బిగాల పదేళ్లు అధికారంలో ఉన్నా..అర్బన్ నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇప్పించలేదని గుర్తు చేశారు.గత ప్రభుత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ప్రశాంత్ రెడ్డి ఉన్నాడని,ఆయనకు రాజీనామా చేయమని ఎందుకు అడగలేదని ప్రశ్నించారు.అలాగే ప్రతిష్టాత్మకంగా నిర్మించిన టీ హబ్ లో ఒక్క ప్రముఖ కంపెనీ కూడా తీసుకు రాలేదని మరి కేటీఆర్ ని రాజీనామా చేయమని నిలదీశావా అని ప్రశ్నించారు.కేవలం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికే పని చేశావే తప్ప..నిజామాబాద్ అభివృద్ధికి కాదని ఎద్దేవా చేశారు.కమిషన్ కరప్షన్ కలెక్షన్ కు అలవాటు పడి పదేళ్లు పాలించాడని విమర్శించారు.ఇటీవల తాను మంత్రులపై ఒత్తిడి తేవడంతో నగరంలో 396 ఇల్లు కేటాయించారన్నారు.అలాగే మరో వారంలో నగర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ని కలుస్తున్నట్లు తెలిపారు.ఇటీవల నగరంలోని మినీ ట్యాంకుబండ్ పై బిగాల గణేష్ గుప్తా అవగాహన లేకుండా ఆరోపణలు చేస్తున్నాడని చెప్పారు.ట్యాంక్ బండ్ కాంట్రాక్టర్ సమయం ముగియడంతో తాళాలు వేసి వెళ్లారన్నారు.కొత్త కాంట్రాక్టర్ నియమంచాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం,కార్పొరేషన్ పై ఉందన్నారు.అదే మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాటుచేసిన చెట్లలో అవినీతికి పాల్పడ్డ చరిత్ర బిగాలది అన్నారు.నాలుగున్నర వేల ఒక్కో చెట్టును 45 వేలుగా చూయించి దోచుకున్నారన్నారు.అలాగే కార్పొరేషన్ లో ఒక్క మనిషి విధులు నిర్వహించుకున్నా..330 మంది పనిచేస్తున్నట్లు రికార్డుల్లో చూయించి నెలకు 50 లక్షలు దోచుకున్నారన్నారు.

**చర్చకు సిద్ధం....**

ఏ శాఖలో అయినా తాను ఒక్కరూపాయి అవినీతి చేసినట్లు నిరూపిస్తే బహిరంగ చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే సవాల్ విసిరారు.నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గల గణపతి ఆలయం ముందుకు తాను వస్తానని చెప్పారు.తన హయాంలో ఒక్క గుంట భూమి కొనుగోలు చేయలేదని,బిగాల మాత్రం ఒక్క గుంట కూడా విడిచిపెట్టలేదన్నారు.అలాగే ఆర్యవైశ్యులు అంటే దానధర్మాలకు ప్రతిక అని,కానీ బిగాల మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉన్నాడన్నారు.సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి బిజెపి ఫ్లోర్ లీడర్ ప్రమోద్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్జ్యోతి,కార్పొరేటర్లు చింతకాయల రాజేందర్,మఠం పవన్,బంటు ప్రీతి ప్రవీణ్,బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్,కల్పే అర్చనా చిరంజీవి,మమత శివ,సీనియర్ నాయకులు న్యాలం రాజు,పుట్ట వీరేందర్,బీజేవైఎం రాష్ట్ర కో కార్యదర్శి విజయ్,ఇల్లెందుల ప్రభాకర్,గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ కార్యనిర్వాహక వర్గం అత్యవసర సమావేశం



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..:తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ కార్యనిర్వాహక వర్గము తేది 3 -6- 2026 అత్యవసర సమావేశము నిర్వహించింది. ఈ సమావేశంలో ప్రస్తుతం నిర్మాణదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కూలంకుషంగా చర్చించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ సి.ప్రభాకర్ రావు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్లో సెంట్రింగ్ కార్మికుల రేట్లు వ్యవహారంలో సెంట్రింగ్ కార్మికులు సైట్లు దగ్గరికి వచ్చి బిల్డర్స్ అసోసియేషన్ రేట్లు పెంచినట్లుగా చెబుతూ వారి యొక్క అగ్రిమెంట్ పేపర్లు పట్టుకుని అందరూ సంతకం పెట్టాలని కోరుతున్నట్లుగా తమ దృష్టికి వచ్చినట్టుగా అసోసియేషన్ సభ్యులకు తెలియపరిచారు. వారు మాట్లాడుతూ హైదరాబాదులోని ఏ అసోసియేషన్స్ అనగా క్రెడాయ్ , నేరేడుకో అలాగే టి.బి.ఎఫ్ ప్రతినిధులు ఎవరు కూడా రేట్లు పెంచినట్టుగా ఎక్కడ ఎవరికి చెప్పి ఉండలేదని తెలియపరిచారు. ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సెంట్రింగ్ కాంట్రాక్టర్ల రేట్లు పెంపుని వ్యతిరేకిస్తూ, సెంట్రింగ్ కాంట్రాక్టర్ల మిగిలిన కోరికలు అయిన హెల్త్ కార్డు విషయంలో కానీ ఈ.ఎస్.ఐ వ్యవహారంలో కానీ అదేవిధంగా కార్మికులకు ఏమైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రభుత్వం నుంచి పొందే ఏదైనా ఎక్స్‌గ్రేషియా విషయంలో కానీ అన్ని అసోసియేషన్లు కార్మికులకి అండగా ఉండి చేయూతనందిస్తామని తెలియపరిచారు. ప్రస్తుత రేట్లు పెంపుదల అనేది ఎవరి వ్యక్తిగతం వారిది కానీ అసోసియేషన్లు ఎవరికి ఎటువంటి బాధ్యత లేదని నచ్చిన వాళ్ళు వాళ్లకు తోచిన రేటు పెంచి వారి యొక్క కాంట్రాక్టర్ తో మాట్లాడుకోవాల్సిందే గాని ఏ ఒక్క అసోసియేషన్ పెంపును సమర్థించలేదని తెలియపరిచారు. అదేవిధంగా ఎవరైనా సెంట్రింగ్ కాంట్రాక్టర్ల ప్రతినిధులు సైట్ల వద్దకు వచ్చి ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నం చేస్తే వారి మీద క్రిమినల్ కేసులు పెట్టడానికి కూడా అసోసియేషన్ సభ్యులు వెనుకాడరని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం బిల్డర్స్ ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్య అయినా ట్రాన్స్ఫార్మర్ వ్యవహారం మీద కూడా అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వము ట్రాన్స్ఫార్మర్ వ్యవహారాల్లో తీసుకొచ్చిన మార్పుల వల్ల బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తు ఎరిగి, అదేవిధంగా ప్రస్తుతం ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు చేసిన మార్పుల వల్ల జరుగుతున్న ఇబ్బందులు గుర్తు ఎరిగి తక్షణము బిల్డర్లకు ట్రాన్స్ఫార్మర్స్ మరియు మీటర్లు పొందడంలో ఎదురవుతున్న సమస్యలను తదనుగుణంగా కొనుగోలుదారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను తక్షణం పరిష్కరించాలని, దానికోసం భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకుందామని సభ్యులను కోరడం జరిగింది. అదేవిధంగా ప్రస్తుతం ప్రభుత్వము ప్రతిపాదించిన మార్కెట్ విలువల పెంపు గూర్చి మాట్లాడుతూ ల్యాండ్స్ రేట్లు పెంచడంలో ఎవరికీ ఎటువంటి ఇబ్బంది ఉండదు కానీ అపార్ట్మెంట్ల , ఎస్. ఎఫ్. టి. రేట్లు విషయం లో ప్రభుత్వం పునరాలోచించాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా ఎస్ ఎఫ్ టి రేట్లు పెరగడం వలన కొనుగోలుదారుడు మీద అధిక భారం స్టాంప్ డ్యూటీ అదే విధంగా జీఎస్టి రూపంలో పడుతుందని అందువల్ల కొనుగోలుదారునికి ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా లోగడ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హయాంలో చేసిన విధంగా ఎఫర్డబుల్ హౌసింగ్ స్కీమ్ కింద స్టాంప్ డ్యూటీ లో తగ్గుదల చేయాలని అదేవిధంగా మహిళల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసినచో మరియొక 1% తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రం ఇవ్వాలని ప్రతిపాదించారు. చిన్న బిల్డర్స్ యొక్క మనుగడ కోసం ప్రభుత్వం తక్షణం కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొన్ని ప్రాంతాలలో 22 ఏ జాబితాలో చేర్చిన భూములను మరొక్కసారి సరిచూసి, లోగడ జిహెచ్ఎంసి గాని హెచ్ఎండిఏలు ద్వారా కానీ వేసిన లేఔట్లలో ఫ్లాట్స్, అదేవిధంగా బిల్డింగ్ పర్మిషన్లు తీసుకుని కన్స్ట్రక్షన్ చేసి ఆక్యుపెన్సి సర్టిఫికెట్లు పొందిన బిల్డింగుల ను కూడా సర్వే నెంబర్ల ఆధారంగా 22 ఏ జాబితాలో చేర్చడం జరిగింది. ఈ విధంగా జరిగిన పొరపాట్లను గుర్తించి సవరణ చేయవలసిందిగా ప్రభుత్వానికి విన్నవించారు. ఈ మీటింగ్ లో ప్రగతి నగర్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వి. శ్రీనివాస్ , బి.రాజా రెడ్డి , నారాయణరెడ్డి , గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మిరియాల రాఘవరావు , కే.రాజారెడ్డి , పి.బి.ఎస్. విశ్వనాధ్ ,సమ్మెట ప్రసాద్ , శశిధర్ రెడ్డి , స్వప్న శ్రీనివాస్ ,ఉప్పల్ అసోసియేషన్ ప్రతినిధులు ఆకుల సత్యనారాయణ , ఎస్ రమేష్ , జక్కా వెంకటరెడ్డి , సి. హెచ్ మురళి , పద్మాకర్ రెడ్డి ఈస్ట్ జోన్ బిల్డర్స్ ప్రతినిధులు టి. నరసింహారావు , కూకట్పల్లి జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కే.చక్రపాణి , బి.గోపాల్ , యోగేంద్ర సింగ్ అదేవిధంగా గ్రేటర్ ఈస్ట్ జోన్ బిల్డర్స్ టీ. విద్యాసాగర్ , మధు, రమేష్ బాబు, మోహన్ రావు , సురేష్ పాల్గొన్నారు. చిన్న బిల్డర్స్ యొక్క మనుగడ కోసం ఒక జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసుకుని ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాలు అందజేయాలని, ప్రభుత్వానికి ఎంతో ఆదాయాన్ని సమకూరుస్తున్న నిర్మాణ రంగాన్ని కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, తదనగుణంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని ప్రతినిధులు చెప్పారు. ప్రభుత్వం చిన్న బిల్డర్లు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలను తక్షణంపరిష్కరించ వలసిందిగా కోరుకుంటూ లేనియెడల నిర్మాణాలను తాత్కాలికంగా నిలిపివేస్తూ వారి యొక్క నిరసన తెలియజేయడానికి కూడా కార్యాచరణ రూపొందిస్తామని తెలియజేశారు.

## భావి తరాలకు నష్టం వాటిల్లకుండా బాధ్యతగా వ్యవహరించాలి

**సీసీ కెమెరాల ఏర్పాటు వలన నేరాల నియంత్రణ కట్టడి చేయవచ్చు.సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండవలెను.మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి. గ్రామ సభలో పాల్గొన్న పోలీస్ కమీషనర్**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 04 నేటి శుభోదయ :మన భావి తరాలకు నష్టం జరుగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పోలీస్ కమీషనర్ హితవు పలికారు.సమాజం కోసం మనం ఏం చేస్తున్నాం అన్నది ప్రతి ఒక్కరు గుర్తెరిగి బాధ్యతతో మెలగాలని సూచించారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో గురువారం గ్రామ,వార్డు సభలకు శ్రీకారం చుట్టారు.మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యాల్ కల్ గ్రామ సచివాలయం ప్రాంగణంలో జరిగిన గ్రామ సభకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ....శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు.శాంతియుత వాతావరణం నెలకొని ఉన్న ప్రాంతాలు సత్వర అభివృద్ధి సాధిస్తాయని అన్నారు.నేరాల నియంత్రణకు ఉపకరిస్తూ,నేరాలు జరిగిన సందర్భాలలో నిందితుల ఆచూకి తెలుసుకునేందుకు ఉపకరించే సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,సైబర్ నేరగాళ్ల నుండి ఎలాంటి ఫోన్ కాల్స్ వచ్చిన వారికి సంబంధించిన సమాచారం ఇవ్వకుండా సంబంధిత విలేజ్ పోలీస్ ఆఫీసర్ సంబంధించిన అధికారికి సంప్రదించగలరు లేదా వారికి విలేజ్ పోలీసు ఆఫీసర్ నంబర్ అయిన ఇవ్వగలరు.మత్తు పదార్థాలు,దురలవాట్లకు యువత దూరంగా ఉండాలని హితవు పలికారు.రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసుకుని రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం కృషి చేయాలన్నారు.ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని,ప్రజలకు భద్రతా కల్పించడానికి పోలీసు శాఖ ఎల్లవేళలా సమాయత్తంగా ఉంటుందని తెలిపారు.అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సంబంధిత శాఖల అధికారులు గ్రామస్థులకు వివరించడంతో పాటు,ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియకు సహకరించడం,పంటల మార్పిడి,పర్యావరణ పరిరక్షణ,పరిసరాల పరిశుభ్రత,పచ్చదనం పెంపొందించాల్సిన ఆవశ్యకత,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండడం,వర్షపు నీటిని ఒడిసిపట్టడం,భూగర్భజలాల పెంపుదల,తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం,ఘన వ్యర్థాల నిర్వహణ తదితర



అంశాలపై అవగాహన కల్పించారు.ఈ గ్రామ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు,నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ యాదవ్ నిజామాబాద్ సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్,మోపాల్ ఎస్సై జెడ్.సుస్మిత,సర్పంచ్ చంద్రకళ,వివిధ శాఖల అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బడిబాట షార్ట్ ఫిలిమ్స్ ని విడుదల చేసిన జిల్లా అదనపు కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 04 నేటి శుభోదయ :జిల్లా విద్యాశాఖ నేతృత్వంలో,సమగ్ర శిక్షా సౌజన్యంతో రూపొందించిన బడిబాట షార్ట్ ఫిలిమ్స్ ని జిల్లా అదనపు కలెక్టర్ వి.భుజంగరావు విడుదల చేశారు.గురువారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ లఘు చిత్రాలను అదనపు కలెక్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నాణ్యమైన విద్య ప్రభుత్వ బడిలోనే అందుతున్నదనీ,విద్యార్థులందరినీ చేర్పించాలని,తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.అన్ని సౌకర్యాలతో ఉచితంగా అందిస్తున్న నాణ్యమైన విద్యతో ప్రభుత్వ బడులు విరాజిల్లుతున్నాయని అందుకని తల్లిదండ్రులు బాగా ఆలోచించుకొని తమ పిల్లల్ని ప్రభుత్వ బడిలోనే చేర్పించాలన్నారు.ఈ షార్ట్ ఫిలింస్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్ మాట్లాడుతూ....బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులని చైతన్యవంతుల్ని చేస్తూ,బడిలో అందుతున్న అన్ని సౌకర్యాలను వివరిస్తూ,పిల్లలందరినీ ప్రభుత్వ బడిలో చేర్పించేలా ప్రోత్సహించడానికి ఈ షార్ట్ ఫిలిమ్స్ ని రూపొందించడం జరిగిందన్నారు.ఇందులోని విషయాలను తల్లిదండ్రులు గ్రహించి తమ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలన్నారు.ఈ షార్ట్ ఫిలిమ్స్ రూపకల్పన,రచన,దర్శకత్వం వహించిన డా.కోకిల నాగరాజు ను అలాగే సహకారం అందించి,నటించిన డాక్టర్ కాసర్ల నరేష్ రావును,చింతల శ్రీనివాస్ గుప్తను,రాజశేఖర్ ను డిఇవో అభినందించారు.ఈ కార్యక్రమంలో డిసిఇబి సెక్రటరీ సీతయ్య,విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు ఎం.శ్రీధర్ రెడ్డి,పి.శ్రీనివాసరావు,బాలకృష్ణారావు,భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా దోనూర్ పాండురంగారెడ్డి ఎన్నిక



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యకులుగా దోనూర్ పాండురంగారెడ్డి నీ ఎన్నుకోనీ వ్యవస్థాపకులు ఏనుగు సంతోష్ రెడ్డి మరియు రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర రెడ్డి గారి చేతుల మీదుగా తీసుకొనడం జరిగినది ఈ రోజు గురువారం శామీర్పేట్ లో జరిగిన రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సమావేశంలో నూతన కమిటీ సభ్యుల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది దఈ కార్యక్రమంలో రెడ్డి ఐక్యవేదిక సంగారెడ్డి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి కృష్ణారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## 12వ వార్డునందు ప్రత్యేక వార్డు సభల నిర్వహణపై అవగాహన కల్పించిన మున్సిపల్ కమీషనర్ తౌటం శివాజ




నేటి శుభోదయ , సంగారెడ్డి ప్రతినిధి:సదాశివపేట పట్టణంలోని 12 వ వార్డునందు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు నేతృత్వంలో ఏర్పాటు చేసిన వార్డు సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ తౌటం శివాజి, స్థానిక పట్టణ సీఐ వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మరియు ప్రస్తుత కోఆప్షన్ మెంబర్ మునిపల్లి సత్యనారాయణలు కౌన్సిలర్ షాజ్జి భాయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పట్టణ ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడంతో పాటు వార్డుల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ వార్డు సభల్లో ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు, యువత మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేయాలని కోరారు.ఈ సందర్భంగా ప్రత్యేక వార్డు సభల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, "జల్ సంచయ్--జల్ భాగీదార్" కార్యక్రమం కింద వర్షపు నీటి నిల్వ నిర్మాణాలు, మురుగు కాలువల శుభ్రత, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, మొక్కలు నాటడం వంటి అంశాలపై కమీషనర్ చర్చించారు.అదేవిధంగా పట్టణ సీఐ వెకటేష్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులు మరియు అభివృద్ధి సూచనలను నమోదు చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళలు భద్రత తమ భద్రత కొరకు షీ టీంకు ఫోన్ చేయాలంటే 112 కు కాల్ చేయాలని 12వ వార్డు ప్రజలకు తెలియ జేశారు. ప్రజలకు ఎటువంటి ప్రాబ్లమ్స్ ఉన్న పోలీస్లను ఆశ్రహించవచ్చని అన్నారు. అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఈ సభలు దోహదపడతాయని సీఐ వెంకటేష్ అన్నారు.కావున 12వ వార్డు ప్రజలు మన వార్డుకు సంబంధించిన ప్రతేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పులిమామిడి మమత తమ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు చీలం మాధవి, ఆర్పి శారద, ఓబీ అనిత, శశికళ, మంజుల, శైలజ, ధనలక్ష్మి, లావణ్య, రాధాబాయి, మాధవి గౌడ్, నీలి అంబదాస్, వేణు, కె. క్రిష్ణ, తాలెల్మ రాము, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీల కోసం సమగ్ర చట్టాన్ని తీసుకురావాలి

**ఏఐపీకేఎంఎస్ డిమాండ్.**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 04 నేటి శుభోదయ :అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లిలోని ఎన్.ఆర్ భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కే.గంగాధర్,డి.గంగమల్లు మాట్లాడుతూ.... వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం సమగ్ర చట్టం తీసుకురావాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు సంవత్సరంలో కనీసం 200 రోజులు పని కల్పించాలన్నారు.ఉపాధి కూలీ రోజుకు 600 రూపాయలు ఇవ్వాలన్నారు.ఉపాధి కూలీలు మరణిస్తే,వారికి 15 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధి కూలీలను సాంకేతిక కారణాలతో ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు.జీరాంజీ పేరుతో ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసే కుట్రలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అదే పేరుతో కొనసాగించాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతామన్నారు.ఈ ప్రెస్ మీట్ లో ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒడ్డెన్న,జిల్లా కోశాధికారి షేక్ నసీర్,జిల్లా నాయకులు రమేష్,రాజలింగం,దేవయ్య,సీ.హెచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు "ఏటీసీ శిక్షణ సెంటర్.".!!

**పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి:**



హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళి ఆర్షం) నేటి శుభోదయ(జూన్ 4);పరకాల పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న అడ్వాన్సు ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) ఏర్పాటుకు సంబంధించి భూమిని అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరకాల ప్రాంత యువతకు నైపుణ్య అభివృద్ధి అవకాశాలను పెంచేందుకు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ కీలకంగా మారుతుందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణ అందించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వ్యవసాయం, విద్య, ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశలో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పరకాల ప్రాంత యువతకు ఏటిసి శిక్షణ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని ప్రాణంలో రోజులలో యువత ఏ శిక్షలను ఉపయోగించి నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు అనంతరం ఎమ్మెల్యే ఎవరు ప్రకాష్ రెడ్డి డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ సంతోష్ ,నగర పంచాయతీ మాజీ మెంబర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మడికొండ సంపత్, కాంగ్రెస్ ఎస్సీలు రాష్ట్ర నాయకులు మడికొండ శ్రీను పరకాల టౌన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భావి తరాలకు నష్టం వాటిల్లకుండా బాధ్యతగా వ్యవహరించాలి

**గ్రామ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు**

**పాల్గొన్న పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 04 నేటి శుభోదయ :మన భావి తరాలకు నష్టం జరుగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు.సమాజం కోసం మనం ఏం చేస్తున్నాం అన్నది ప్రతి ఒక్కరు గుర్తెరిగి బాధ్యతతో మెలగాలని సూచించారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో గురువారం గ్రామ,వార్డు సభలకు శ్రీకారం చుట్టారు.మోపాల్ మండలం న్యాల్ కల్ లో గ్రామ సచివాలయం ప్రాంగణంలో సర్పంచ్ చంద్రకళ అధ్యక్షతన జరిగిన గ్రామ సభకు కలెక్టర్ ఇలా త్రిపాఠి,పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సంబంధిత శాఖల అధికారులు గ్రామస్థులకు వివరించడంతో పాటు,ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియకు సహకరించడం,పంటల మార్పిడి,పర్యావరణ పరిరక్షణ,పరిసరాల పరిశుభ్రత,పచ్చదనం పెంపొందించాల్సిన ఆవశ్యకత,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండడం,వర్షపు నీటిని ఒడిసిపట్టడం,భూగర్భజలాల పెంపుదల,తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం,ఘన వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ....ఎల్ నినో ప్రభావంతో ఈసారి వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచనలు చేసినందున,తదనుగుణంగా అనుకూలమైన పంటలను ఎంచుకోవాలని రైతులకు హితవు పలికారు.పంట మార్పిడి విధానాలను అవలంభించాలని,వ్యవసాయ అధికారులు,శాస్త్రవేత్తల సలహాలు,సూచనలను పాటిస్తూ నాణ్యమైన ఎరువులు,విత్తనాలను వినియోగించాలని సూచించారు.ఎక్కడైనా నాసిరకం,నకిలీ ఎరువులు,విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,అలాంటి డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు.తనిఖీల కోసం పోలీస్,రెవెన్యూ,వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు.కాగా,మోతాదుకు మించి ఎరువులు,క్రిమి సంహారక మందులు వాడవద్దని,పర్యావరణానికి హాని చేకూర్చే విధంగా వరి కొయ్యలకు నిప్పు పెట్టవద్దని రైతులకు సూచించారు.దీనివల్ల కాలుష్యం వ్యాపిస్తూ భావి తరాలకు కూడా నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలా చేయడం చట్టరీత్యా నేరమని,బాధ్యులకు రూ.5వేలు మొదలుకుని రూ.25వేల వరకు జరిమానా విధించే అవకాశాలు ఉంటాయని సూచించారు.పర్యావరణ సమతుల్యత,పచ్చదనాన్ని పెంపొందించేందుకు గాను విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.పారదర్శకమైన ఓటరు జాబితా కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియకు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఇంటికి వచ్చే బీ.ఎల్.ఓలకు తగిన వివరాలు అందించాలని సూచించారు.చెరువుల శిఖం భూములు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని,కబ్జాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.పన్నులను సకాలంలో చెల్లిస్తూ,గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని హితవు పలికారు.పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ....శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు.శాంతియుత వాతావరణం నెలకొని ఉన్న ప్రాంతాలు సత్వర అభివృద్ధి సాధిస్తాయని అన్నారు.నేరాల నియంత్రణకు ఉపకరిస్తూ,నేరాలు జరిగిన సందర్భాలలో నిందితుల ఆచూకి తెలుసుకునేందుకు ఉపకరించే సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మత్తు పదార్థాలు, దురలవాట్లకు యువత దూరంగా ఉండాలని హితవు పలికారు.రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసుకుని రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం కృషి చేయాలన్నారు.ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజలకు భద్రతా కల్పించడానికి పోలీసు శాఖ ఎల్లవేళలా సమాయత్తంగా ఉంటుందని తెలిపారు.గ్రామ సభలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు,మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్,నిజామాబాద్ ఏ.సీ.పీ ప్రకాష్,డీ.ఎల్.పీ.ఓ శ్రీనివాస్,ఎంపీడీఓ రాములు నాయక్,తహసిల్దార్ రేఖ,మండల వ్యవసాయ అధికారి జాదవ్ హీరా,వివిధ శాఖల అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే దొంతిని కలసిన చిలువేరు శ్రీనివాస్




వరంగల్ ప్రతినిధి, జూన్ 04 (నేటి శుభోదయ) :నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) రాష్ట్ర ఎస్సీ సెల్ను పునర్వ్యవస్థీకరిస్తూ, రాష్ట్రంలోని 27 జిల్లాలకు నూతన జిల్లా అధ్యక్షులను మరియు కార్యవర్గాలను నియమించింది.ఈ మేరకు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు.ఇందులో భాగంగా వరంగల్ జిల్లా నుండి చిలువేరు శ్రీనివాస్ అవకాశం దక్కింది. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా అధ్యక్షులుగా పదవి చేపట్టిన నుండి చిలువేరు శ్రీనివాస్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలవడం జరుగుతుంది.వరంగల్ జిల్లా చెన్నారావుపేట పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంపు కార్యాలయంలో చిలువేరు శ్రీనివాస్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి, శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. అనంతరం శ్రీనివాస్ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఇరువురు నియోజవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మరియు పార్టీపై చర్చించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ..స్థానికంగా రానున్న ఎంపిటిసి జెడ్పిటిసి విద్యార్థుల గెలుపు పై, అలాగే నియోజవర్గంలోని ప్రతి మండలంలో గ్రామ సాయి నుండి మండల ఎస్సీ సెల్ విభాగం కమిటీలు ఏర్పాటు చేస్తామని శ్రీనివాస్ తెలిపారు.

**ప్రభుత్వం సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకెళ్లాలి**

నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం తరచూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు,కాంగ్రెస్ ఎస్సీ విభాగం నాయకులు పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను (ముఖ్యంగా ఆరు గ్యారెంటీలు), అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకూ తీసుకెళ్లాలి. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా ఉంటూ, పేద, బడుగు బలహీన వర్గాలకు ఈ పథకాలు అందుతున్నాయో లేదో సమీక్షిస్తామని అన్నారు. గ్రామ/వార్డు స్థాయి సదస్సులు: ఎస్సీ కాలనీలు, బస్తీలలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై అవగాహన స్థానిక ప్రజలకు కల్పిస్తామన్నారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో మణికంఠ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పోతు చంద్రశేఖర్, ఇనుముల బాబు, లింగాపురం రాంబాబు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలి

**: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**- ఎస్ఐఆర్ పై కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హుడైన వ్యక్తికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు విలాస్ దుబే, అమృత గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ శిక్షణ కార్యక్రమంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు ఎన్యుమరేషన్ ఫారాల ముద్రణ, పంపిణీ, ఓటర్ల నుంచి స్వీకరించిన ఎన్యుమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేయడం, డేటా నమోదు, ధృవీకరణ ప్రక్రియలు,తదితర అంశాలపై అధికారులకు శిక్షణ అందించారు.శిక్షణ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిన వాటిని, సూపర్వైజర్లు మ్యాపింగ్ను మరోసారి క్షుణ్ణంగా ధృవీకరించాలని సూచించారు. 2002 ఎస్ఐఆర్ ఓటర్లు, వారి కుటుంబ సభ్యుల వివరాలను తప్పనిసరిగా మ్యాప్ చేసి క్రాస్ వెరిఫికేషన్ నిర్వహించాలని తెలిపారు. ప్రతి అర్హుడైన వ్యక్తికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని, రాజకీయ పార్టీలకు అనుబంధం లేని వాలంటీర్లను గుర్తించి వారికి తగిన శిక్షణ అందించాలని ఆదేశించారు.మ్యాపింగ్ పూర్తైన అనంతరం మిగిలిన ఓటర్లందరి నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించాలని తెలిపారు.



ఎన్యుమరేషన్ ఫారాల్లో నమోదయ్యే ఎపిక్ నంబర్తో పాటు ఇతర వివరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని సూచించారు.మాస్టర్ ట్రైనర్ల ద్వారా బీఎల్వోలకు పూర్తి స్థాయి శిక్షణ అందేలా సూపర్వైజర్లు పర్యవేక్షించాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన ఫారాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డీఆర్ఓ, ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో బీఎస్ఎన్ఎల్ సేవలను మెరుగుపరచాలి

**- ఉన్నతాధికారులతో సమీక్షలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో బీఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సేవలను అత్యున్నత ప్రమాణాలతో అందించాలని, మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యలు లేకుండా నిరంతరాయంగా సేవలు అందేలా చూడాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం హైదరాబాద్ లోని తన నివాసంలో టెలికాం విభాగం, ఏపీఎల్ఎస్ఏ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి. భాస్కరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ జి. గణేష్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ కె.లక్ష్మణ కుమార్, బిఎస్ఎన్ఎల్ హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సి. రమణలతో ఆయన సమీక్ష నిర్వహించారు.

**- 25 కొత్త టవర్ల ఏర్పాటు ఆవశ్యకత వివరించిన ఎంపీ**



ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కేంద్ర టెలికాం కార్యదర్శిని కలిసి ఉభయ జిల్లాల్లో ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో కనెక్టివిటీ సమస్యను అధిగమించడానికి 25 నూతన టవర్ల ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు గుర్తు చేశారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలు, సరిహద్దు గ్రామాల్లో ఫోన్, ఇంటర్నెట్ సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నెట్వర్క్ సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలను గుర్తించి, సత్వరం చర్యలు తీసుకోవాలని ఎంపీ ఆదేశించారు. ఈ సమావేశంలో అధికారులు టవర్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రస్తుత స్థితిగతులు, సాంకేతిక అంశాలను ఎంపీకి వివరించారు.

## ఎస్సెస్సి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**: జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని- పరీక్షార్థులు ఉదయం 9.35 గంటల తర్వాత పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబడరు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: జూన్ 2026 ఎస్సెస్సి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 నుండి 11 వరకు ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పరీక్షల నిర్వహణ కోసం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎన్ఎస్సీ కాలనీ, ఖమ్మం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రిక్కా బజార్, ఖమ్మం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శాంతి నగర్, ఖమ్మంలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 1,037 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, పరీక్షల పర్యవేక్షణ కోసం ఒక పరీక్షా జోన్ను ఏర్పాటు చేయడంతో పాటు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, మూడు సిట్టింగ్ స్క్వాడ్లను నియమించినట్లు వెల్లడించారు.పరీక్షార్థులు పరీక్ష ప్రారంభానికి ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని, ఉదయం 9.35 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడరని స్పష్టం చేశారు. హాల్ టికెట్ను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, బ్లూటూత్ పరికరాలు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, పుస్తకాలు, నోట్స్, ఇతర అనధికారిక వస్తువులను అనుమతించబోమని తెలిపారు. పరీక్ష సమయంలో అభ్యర్థులు క్రమశిక్షణ పాటించి పర్యవేక్షకుల సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని కోరారు.ఓఎంఆర్ జవాబు పత్రంపై అభ్యర్థులు తమ వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని, ఫోటో కలిగిన హాల్ టికెట్ను వెంట తీసుకురావాలని సూచించారు. పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని ఆ ప్రకటనలో తెలిపారు.

## స్వర్గీయ గాజుల లీలాకుమారికి
## ఆకుల, శీలంశెట్టి తదితరుల ఘన నివాళి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తనికెళ్లకు చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ గాజుల కృష్ణమూర్తి సతీమణి లీలాకుమారి (లీలమ్మ) గత నెల 25వతేదీన పరమపదించారు.ఈ సందర్భంగా వారి స్వగృహంలో గురువారం దశదిన కర్మకాండ జరిగింది. ఈ కార్యానికి మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, నాయకులు బండి లక్ష్మీనారాయణ, యాసా సత్యనారాయణ, యాసా రోశయ్య, గడల సీతారామయ్య,గాజుల వెంకటేశ్వరరావు, గాజుల ప్రసాద్, గడల శ్రీనివాసరావు, వనం శ్రీనివాసరావు, ఆకుల ప్రశాంత్ కుమార్,ఆకుల సురేష్,తదితరులు హాజరై దివంగత లీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఆమె కుమారులు రాజేష్, సురేష్,నరేష్, కూతురు నిర్మల తదితర కుటుంబ సభ్యులను గాంధీ,వీరభద్రం తదితరులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే గిరిజన సంక్షేమ శాఖ లక్ష్యం
### జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి



వికారాబాద్ జూన్ 04నేటి శుభోదయ:కుల్కచర్ల:గ్రామీణ నిరుద్యోగుల ఉపాధి అవకాశాలను అభివృద్ధి చేయడం చాలా ముఖ్యమని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి తెలిపారు. పరిగి నియోజకవర్గం లోని కుల్కచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగాగ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి(స్కిల్ ట్రైనింగ్) నిర్వహించడం ద్వారా వారికి స్థిరమైన ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణలు చేపడుతున్నామన్నారు.యువత తమ ప్రతిభను మెరుగుపరుచుకుని ఉద్యోగ అవకాశాలను పొందగలరని వివరించారు.నిరుద్యోగులు



ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల శిక్షణ,ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలని కూడా పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ సైబర్ నేరాల పట్ల రోడ్డు భద్రత హెల్మెట్ కచ్చితంగా ధరించాలి
### -గున్ గల్ గ్రామసభలో సిఐ నందీశ్వర్ రెడ్డి.-గ్రామ సర్పంచ్ బాసాని బుచ్చిరెడ్డి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జూన్ 4:యాచారం మండల పరిధిలో గురువారం గున్ గల్ గ్రామసభల అవగాహన కార్యక్రమం,గున్ గల్ గ్రామసభలో సీఐ నందీశ్వర్ రెడ్డి పాల్గొని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ముఖ్యంగా హెల్మెట్ వినియోగం,డ్రగ్స్ దుష్ప్రభావాలు, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు, రోడ్డు భద్రత నియమాలు గురించి వివరించారు.యువత,విద్యార్థులు, తల్లిదండ్రులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు.మొబైల్ ఫోన్, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న సైబర్ మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఐ సూచనలను ఎంతో శ్రద్ధగా



విన్నారు.సీఐ ఇచ్చిన సలహాలు సూచనలను తమ జీవితంలో తప్పకుండా అమలు చేస్తామని గ్రామ ప్రజలు హామీ ఇచ్చారు.సమాజంలో శాంతి భద్రతలు, రోడ్డు భద్రత సైబర్ భద్రత కోసం పోలీసు శాఖతో సహకరిస్తామని గ్రామస్థులు తెలిపారు.అవగాహనతోనే భద్రత --భద్రతతోనే అభివృద్ధి కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న ఓదాలలో గ్రామ సభ
## సర్పంచ్ నాగుల శారద రాజయ్య



మంథని, జూన్-04,నేటి శుభోదయ:మంథని మండలం చిన్న ఓదాల గ్రామంలో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సర్పంచ్ నాగుల శారద రాజయ్య అధ్యక్షతనా ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ప్రజలందరికీ పారిశుద్ధ్యం గురించి, పొడిచెత్త తడిచెత్తా వేరువేరుగా చేసుట విధానం గురించి విద్యుత్తు అవసరాల గురించి, ఆరోగ్యం గురించి, వ్యవసాయ ప్యాడి విత్తన రకాల గురించి, ఎరువులు రసాయన మందులు తగ్గించి వాడకం గురించి అన్ని విధాల ప్రజలకు వివరించి అవగాహనగా గ్రామసభ నిర్వహించారు. ఈ యొక్క గ్రామ సభలో ఎంపిడఓ కే.శ్రీజ రెడ్డి, ఎంపిఓ షబ్బీర్ భాషా, రెవెన్యూ డిటీ ఎలక్షన్ రాంబాబు, ఎలక్ట్రిసిటీ ఏఈ సాయి, అగ్రికల్చర్ ఏవో నవ్య, ఏఈఓ మురళి, గ్రామ సర్పంచ్ నాగుల శారద రాజయ్య, ఉపసర్పంచ్ వేముల శ్రవణ్ కుమార్, వార్డు సభ్యులు ముత్యాల లక్ష్మణ్, పల్లె హర్షణ తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాల కోసం పర్యావరణాన్ని కాపాడుకుందాం

**: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**- గ్రామాలలో చెత్త నిర్వహణ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**- వరదల సమయంలో ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి**

**- ప్రత్యామ్నాయ పంటల సాగు, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి**

**- ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై అపోహలను వీడి ప్రజలు సహకరించాలి**

**- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఎస్.ఐ.ఆర్. లక్ష్యం**

**- ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



ఖమ్మం, ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: భవిష్యత్తు తరాల కోసం మనమందరం పర్యావరణాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామంలోనీ రైతు వేదికలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సభలు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే ముఖ్య వేదికలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై సమగ్ర వివరాలు తెలియజేసి, ప్రజలు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించిన కాలువల అభివృద్ధి, సాగునీటి పనుల పురోగతిపై గ్రామస్తులతో చర్చించారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.పంటల మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తూ, వాతావరణ శాఖ అంచనాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలైన ఆయిల్‌పామ్, కూరగాయలు, పండ్ల తోటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.వర్షాభావ పరిస్థితులు తక్కువగా ఉన్న నేపథ్యంలో బోర్‌వెల్ సౌకర్యం కలిగిన రైతులు షార్ట్ డ్యూరేషన్ వరి సాగు చేపట్టవచ్చని తెలిపారు. పంటలకు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.గ్రామాలలో చెత్తను సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న జనాభా నేపథ్యంలో పర్యావరణ కాలుష్యం పెరుగుతోందని, ప్రస్తుతం స్వచ్ఛమైన తాగునీటి కోసం డబ్బులు చెల్లిస్తున్నామని, భవిష్యత్తులో స్వచ్ఛమైన గాలి కోసం కూడా డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి రాకుండా పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని సూచించారు.భవిష్యత్ తరాలు మెరుగైన జీవనం సాగించాలంటే పర్యావరణ పరిరక్షణ అత్యంత ముఖ్యమని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావంతో ఒకేరోజు కుంభవృష్టి తరహా వర్షాలు కురిసి వరదలు సంభవిస్తున్నాయని, అడవుల నరికివేత కారణంగా కోతులు జనావాసాల్లోకి వస్తున్నాయని తెలిపారు. కోతుల సమస్యకు తక్షణ పరిష్కారం లేదని, గ్రామస్థులు తమ జీవన విధానంలో మార్పులు చేసుకుంటేనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.జిల్లాకు సమగ్ర విపత్తు నిర్వహణ ప్రణాళిక సిద్ధం చేయాల్సిన అవసరాన్ని వివరించిన కలెక్టర్, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో మురుగు కాల్వల శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, నీటి సంరక్షణ చర్యలు, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.వరదల సమయంలో ప్రజలు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించి లోతట్టు ప్రాంతాల నుంచి వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా ఇండ్లు కూలి పోవడం, విద్యుత్ స్తంభాలు, పెద్ద చెట్లు కూలిపోవడం వంటి ఘటనలతో ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందన్నారు. రహదారులు, కల్వర్టులపై వరద నీరు ప్రవహిస్తున్న సమయంలో అధికారుల హెచ్చరికలను పట్టించుకోకుండా ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగు తున్నాయని తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో సెల్ఫీలు తీసుకోవడం కూడా ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు.పాతబడిన ఇళ్లలో నివసించే వారు భారీ వర్షాల సమయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు లేదా ఇతర సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. వరదల సమయంలో అనవసరంగా బయటకు వెళ్లవద్దని, విపత్కర పరిస్థితుల్లో హీరో అవ్వాలని ప్రయత్నించవద్దని హితవు పలికారు.ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ద్వారా ఓట్లు తొలగిపోతాయనే ప్రచారం పూర్తిగా అపోహ మాత్రమేనని కలెక్టర్ స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం అనంతరం పలుమార్లు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించారని, ఓటరు జాబితా శుద్ధీకరణే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, డూప్లికేట్ ఓట్లు మాత్రమే తొలగిస్తామని చెప్పారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోరని భరోసా కల్పించారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి మిగిలిన ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని తెలిపారు. ప్రజలు తమ వివరాలను నమోదు చేసి ప్రభుత్వం గుర్తించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒక దానిని జతచేసి సమర్పించాలని సూచించారు.జూలై 31, 2026న డ్రాఫ్ట్ ఎస్.ఐ.ఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి ఓటరు తన పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని, అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లు ఉంటే ఆగస్టు 30లోగా సమర్పించాలని సూచించారు.జూలై 1, 1987కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని, జూలై 1, 1987 నుంచి డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి లేదా తల్లి ఎవరి అయినా ఒకరి పత్రం సమర్పించాలని తెలిపారు.డిసెంబర్ 2, 2004 తర్వాత జన్మించిన వారు తండ్రి, తల్లి ఇద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.సెప్టెంబర్ 28, 2026 నాటికి అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిష్కరించి, అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ను విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బి జ్యోతి, ఆత్మ పిడి బి.సరిత, ఏవో ఉమా నగేష్, పశువైద్యులు జగ్గులాల్ సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## కర్ణంగూడను జిల్లాకు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

**-జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి**

**రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక గ్రామసభలో కలెక్టర్ పిలుపు**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జూన్ 4:ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఇబ్రహీంపట్నం మండలం కర్ణంగూడ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామస్థులతో నేరుగా మమేకమయ్యారు. గ్రామాభివృద్ధి, వ్యవసాయం, పారిశుద్ధ్యం, విద్య, మౌలిక సదుపాయాలు, ఓటరు జాబితా పునర్విమర్శ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. వర్షాలు ఆలస్యంగా ప్రారంభమయ్యే పరిస్థితులు ఉన్నందున రైతులు వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. అధిక నీటి అవసరమున్న వరి సాగుపై జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు.వర్షాకాలంలో నీటి కాలుష్యం, దోమల వ్యాప్తి, అంటువ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. చెత్తాచెదారం పేరుకుపోకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి కుటుంబం ఆరోగ్య రక్షణకు సహకరించాలని కోరారు.వర్షాలు ప్రారంభమైన వెంటనే గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు.ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించిన కలెక్టర్, తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేయవచ్చని, పొడి చెత్తను రీసైక్లింగ్ ద్వారా తిరిగి వినియోగించవచ్చని తెలిపారు. గ్రామస్థుల అభ్యర్థన మేరకు చెత్త సేకరణ డబ్బాలను అందజేస్తామని, వాటిని సక్రమంగా వినియోగించి జిల్లాకు ఆదర్శంగా నిలవాలని కోరారు. నెల రోజుల తర్వాత గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ పరిస్థితిని పరిశీలిస్తామని స్పష్టం చేశారు.గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంపోస్ట్ యూనిట్‌ను పూర్తి స్థాయిలో వినియోగించి సేంద్రియ వ్యర్థాలను ఎరువుగా మార్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభతరంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం మునుగోడు నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తోందని అధికారులు వివరించారు. యూరియా, డీఏపీ తదితర ఎరువులను ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా మాత్రమే అందజేయనున్నట్లు తెలిపారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు యాప్‌ను అనుసంధానం చేసినందున రైతులు తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. భూమి విస్తీర్ణం, సాగు చేస్తున్న పంటల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, తప్పుడు వివరాలు నమోదు చేస్తే ఎరువుల కేటాయింపులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టనున్న ప్రత్యేక ఓటరు జాబితా పునర్విమర్శ కార్యక్రమంలో ప్రతి అర్హుడి పేరు నమోదు అయ్యేలా ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.కర్ణంగూడ ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభానికి గ్రామస్థులు ముందుకు రావాలి గ్రామంలో మూతపడిన ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు గ్రామస్థులు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. చిన్నారులను దూర ప్రాంతాలకు పంపకుండా గ్రామంలోనే విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.డీసీపీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా ప్రజలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తాగి వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా కుటుంబ పోషకులు ప్రాణాలు కోల్పోతున్నారని, కుటుంబ సభ్యులు భద్రతా నిబంధనలు పాటించేలా చూసుకోవాలని కోరారు. యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల వినియోగం గమనిస్తే వెంటనే డయల్-100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుమల రెడ్డి, ఉపసర్పంచ్, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేష్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు మరియు



## నిజామాబాద్ లో 'రెసొనెన్స్ ఫౌండేషన్ సెంటర్' ప్రారంభం

**క్రమశిక్షణ,సరైన మార్గదర్శకత్వం విజయానికి మూలం**

**మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ**




నిజామాబాదు జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 04 నేటి శుభోదయ :క్రమశిక్షణ,సరైన మార్గదర్శకత్వం విజయానికి మూలమని మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు.దేశంలో ఐఐటీ-జేఈఈ,నీట్ శిక్షణలో అగ్రగామిగా ఉన్న రెసోనెన్స్ విద్యాసంస్థలు నిజామాబాదులో ఉన్న హోటల్ వంశీ ఇంటర్నేషనల్ వేదికగా 'రెసోనెన్స్ ఫౌండేషన్ సెంటర్'ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించింది.మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే బలమైన విద్యా పునాది నిర్మించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నిజామాబాదులో ఫౌండేషన్ కోచింగ్ ను అందుబాటులోకి తీసుకు వస్తున్న రెసోనెన్స్ విద్యా సంస్థలను అభినందించారు.6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా రెసోనెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు నర్రా మాట్లాడుతూ.... అనుభవజ్ఞులైన అధ్యాపకులు, క్రమబద్ధమైన బోధనా పద్ధతులు, నిరంతర విద్యా పర్యవేక్షణతో ఫలితాల ఆధారిత విద్యను అందించడానికి రెసోనెన్స్ కట్టుబడి ఉందన్నారు.ఈ ఫౌండేషన్ సెంటర్ విద్యార్థులకు ప్రాథమికాంశాలను బలోపేతం చేసుకోవడానికి, ఐఐటీ -జేఈఈ, నీట్, ఒలింపియాడ్స్ వంటి పోటీ పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో సిద్ధమవడానికి సహాయపడుతుందని తెలిపారు.అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రారంభ దశలోనే ప్రిపరేషన్ మొదలుపెట్టడం, సంపూర్ణ అవగాహనతో కూడిన అభ్యాసం, కెరీర్ ఆధారిత విద్యా ప్రణాళిక ప్రాముఖ్యతను వివరించారు.




### రెసోనెన్స్ విద్యాసంస్థలు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్

రెసోనెన్స్ అనేది ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థి ఆర్కే వర్మ 2001లో రాజస్థాన్ కోటాలో స్థాపించారు.ఇది దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఒక ప్రతిష్టాత్మక విద్యాసంస్థ,గత రెండు దశాబ్దాలుగా రెసోనెన్స్ 87 నగరాల్లోని 150 పైగా కేంద్రాల ద్వారా 10 లక్షల (1 మిలియన్) పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చింది. ఇందులో 3.3 లక్షల పైగా విద్యార్థులు ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, ప్రముఖ సాంకేతిక విశ్వవిద్యాలయాలు,టాప్ మెడికల్ కాలేజీలలో ప్రవేశాలు పొందారు. దేశవ్యాప్తంగా ఉన్న ఈ బలమైన వారసత్వంతో, పూర్ణచంద్రరావు నర్రా దూరదృష్టితో కూడిన నాయకత్వంలో రెసోనెన్స్ 2018లో హైదరాబాద్లో ఒకే ఒక్క క్యాంపస్ ప్రస్థానాన్ని ప్రారంభించింది.ఎంపీసీ,బైపీసీ గ్రూపులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ.. ఐఐటీ -జేఈఈ,నీట్, ఇతర పోటీ పరీక్షలకు సమగ్రమైన శిక్షణ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు ,క్రమశిక్షణతో కూడిన ప్రిపరేషన్ ,ఫలితాల ఆధారిత విధానంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నిరంతర విజయాలకు, విద్యా నైపుణ్యానికి రెసోనెన్స్ విద్యాసంస్థలు ఒక చిహ్నంగా మారాయి. కేవలం ఏడు సంవత్సరాలలోనే,రెసోనెన్స్ విద్యాసంస్థలకు చెందిన 6,100 పైగా విద్యార్థులు ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు,ఎయిమ్స్,ఇతర అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో సీట్లు సాధించారు.ఈ అద్భుతమైన విజయాల స్ఫూర్తితో రెసోనెన్స్ ఇప్పుడు ఫౌండేషన్ సెంటర్లు, పాఠశాలలు, ఈ-లెర్నింగ్,గ్లోబల్ స్టడీస్ రంగాలలోకి విస్తరించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా 50 పైగా క్యాంపస్లతో విజయవంతంగా దూసుకుపోతోందన్నారు. ఈ కార్యక్రమంలో 'రెసోనెన్స్ ఫౌండేషన్ సెంటర్' అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కూలీల పొట్ట గొట్టే 2 సార్లు ఫోటో దింపే విధానం రద్దు చేయాలి

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి అంజయ్య డిమాండ్.**

**-ఉపాధిహామి కూలీలకు రోజు కూలి 800 ఇవ్వాలి.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జూన్ 4:యాచారం మండలం పరిధిలో కొత్తపల్లి గ్రామంలో గురువారం ఉపాధి కూలీల పని ప్రదేశంలో కూలీల సమస్యలు తెలుసుకొని గ్రామ మాజీ ఉపసర్పంచ్ కె జగన్ అధ్యక్ష తన జరిగిన కార్యక్రమం లోమాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడుతు,బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసివేసే పనిలో భాగంగా ఇప్పటికే అనేక మార్పులు చేర్పులు చేసింది చట్టానికి కావాల్సిన బడ్జెట్ 2 లక్షల 50 వేలకోట్లకు అవసరం వుంటే కేవలం 90 వేలకోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది బిజెపి ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మాగాంధీ పేరుతో వున్నా ఉపాధి హామీ 2005 చట్టాన్ని రద్దు చేసి జి రామ్ జి చట్టం తేవడం ఏమిటని ప్రశ్నించారు కూలీలు ఉదయం 6 గంటలకు పనికి పోయినా ఫోటోల కోసం 9గంటల వరకు ఉండ వలసి వస్తుంది సిగ్నల్ లేఖ ఫోటో లు రాకపోవడం కూలీలు ఉదయం పనికి పోయిన ఫోటో ల కారణంగా ఎర్రటి ఎండలో పని చేయాల్సి వస్తుంది పెరుగుతున్న ధరలకు అనుగునంగా కనీస వేతన చట్టం ప్రకారం రోజుకూలీ 800 రూపాయలు ఇవ్వాలి బిజెపి ప్రభుత్వం తెచ్చిన మార్పుల వలన పని ప్రదేశం లో కనీసం నీడా నీళ్లు లేవు దెబ్బలు తగిలితే ప్రథమ చికిత్స చేద్దామన్న మెడికల్ కిట్లు లేవు కూలీలకు వడ దెబ్బ కొట్టకుండా పని ప్రదేశంలో ఓవ రేస్ ప్యాకెట్లు ఇవ్వడం లేదు బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీలో తెచ్చిన మార్పులు వలన పొమ్మన లేఖ పొగపెట్టె పద్ధతులలో కారణంగా గతంలో కూలీలు మండలంలో 12000 మంది పనిచేసే వారు ఇప్పుడు 3000 లోపల కూలీలు మాత్రమే పనిచేస్తున్నారు గతంలో ప్రయాణ చార్జీలు గడ్డ పారా మొనకు వాటర్ బిల్లులు ఇచ్చేవారు ఇవి రద్దు చేయడం వలన కూలీలు నష్టపోతున్నారు చట్టం లో నూతంగా తెచ్చిన జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి.సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలి ప్లెసిప్పులు ఇవ్వాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో కె జంగయ్య యాదయ్య క్రిష్ణ యాదమ్మ పద్మ మంజుల మాలతీ సౌందర్య అనసూయ చంద్రయ్య అంజయ్య కొండల్ సాయిబాబా కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ నాయకులతో కాంగ్రెస్ సీనియర్ నేత షేక్ చాంద్ పాషా సమావేశం



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..:కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ , గోపాల్ రెడ్డి నగర్ కాలనీలకు చెందిన ఆటో యూనియన్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా ను వారి కార్యాలయంలోమర్యాదపూర్వకం గా కలిశారు.?ఈ సమావేశంలో ముఖ్యంగా చర్చించిన అంశాలు:?స్థానిక సమస్యలు: కాలనీల్లోని ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న రోజువారీ సమస్యలపై చర్చించారు.కార్మిక సంక్షేమం ఆటో కార్మికుల ఆర్థిక, సామాజిక భద్రత , వారి కుటుంబాల సంక్షేమ కార్యక్రమాలపై మాట్లాడారు.పార్టీ బలోపేతం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీని మరింత బలోపేతం చేయడంపై సుదీర్ఘంగా చర్చించారు.షేక్ చాంద్ పాషా హామీ.. ఆటో కార్మికుల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి మరియు వారికి అన్ని విధాలుగా అండగా నిలవడానికి నిరంతరం కృషి చేస్తానని షేక్ చాంద్ పాషా ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పర్యావరణ పరిరక్షణలో అడవుల ప్రాధాన్యాన్ని విద్యార్థులు గుర్తించి ప్రకృతి సంరక్షణలో భాగస్వాములు కావాలి

**అటవీ రేంజ్ అధికారి టి. సతీష్ కుమార్**




మంథని, జూన్-04, నేటి శుభోదయ:ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇంచార్జ్ జిల్లా అటవీ అధికారి ఎం. నవీన్ రెడ్డి, ఐఎఫ్ఎస్ ఆదేశాల మేరకు మంథని రేంజ్ పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణలో అడవుల ప్రాధాన్యంపై అవగాహన కార్యక్రమం, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు పెద్దపల్లి అటవీ రేంజ్ అధికారి టి. సతీష్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అడవులు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని, జీవవైవిధ్య పరిరక్షణకు అటవీ సంపద ఎంతో అవసరమని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో, భూగర్భ జలాల సంరక్షణలో, స్వచ్ఛమైన గాలి అందించడంలో అడవుల ప్రాధాన్యతను వివరించారు."పర్యావరణ పరిరక్షణలో అడవుల ప్రాధాన్యం" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ప్రకృతి పరిరక్షణ పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి జి. కొమురయ్య, స్ట్రైక్ ఫోర్స్ ఎఫ్ఎస్వో ఎస్.డి. రహీమతుల్లా, ఫారెస్ట్ బీట్ అధికారులు డి. శ్రావంతి, ప్రదీప్, సహాయ శాస్త్రవేత్త పి. కనకజ్యోతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి. కల్పన, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె. రమేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డి. శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అటవీ శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రతి గల్లీ ప్రతి గ్రామంలో ఒక ఫ్యామిలీ డాక్టర్ అవసరం

**: డాక్టర్ పవన్ వరయోగి**



వరంగల్ ప్రతినిధి,జూన్ 04 (నేటి శుభోదయ):ప్రతి గల్లీ, ప్రతి గ్రామంలో 'ఫ్యామిలీ డాక్టర్'విధానం అందుబాటులో ఉండాలనేది ప్రజలందరికీ నాణ్యమైన మరియు ప్రాథమిక వైద్య సేవలను అందించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ పవన్ వరయోగి ఎండి, డి ఎన్ బి,మెడికల్ ఆఫీసర్ అన్నారు. గురువారం వరంగల్ నగరంలోని ఆయన నివాసంలో "నేటి శుభోదయ తెలుగు దినపత్రిక "న్యూస్ :తో పవన్ మాట్లాడుతూ..భారతదేశంలో సుమారు 75% శాతం మంది ప్రజలు వ్యవసాయ ఆధారితంగా గ్రామాలలో జీవిస్తున్నారని గ్రామీణ, పట్టణ నాగరికతతో నాగరిక జీవన విధానం లో మారుతున్న జీవన విధానం, ఆహార అలవాట్లతో షుగర్, బీపీ,ఊబకాయం వంటి ఆరోగ్య సమస్యలు,మానసిక ఉద్రిక్తతలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి కుటుంబానికి ఒక నమ్మకమైన ఫ్యామిలీ ఫిజీషియన్ అవసరం ఎంతో ఉందని ఆయన అన్నారుప్రతి గల్లీ, ప్రతి గ్రామంలో 'ఫ్యామిలీ డాక్టర్' విధానం అందుబాటులో ఉండాలనేది ప్రజలందరికీ నాణ్యమైన మరియు ప్రాథమిక వైద్య సేవలను అందించే ఒక అద్భుతమైన భావన. దీని ద్వారా ప్రజలు చిన్న చిన్న అనారోగ్య సమస్యలకు కూడా నగరాలకు వెళ్లే అవసరం లేకుండా, తమ ఇంటి వద్దనే వైద్య సలహాలు, మందులు పొందే అవకాశం కలుగుతుందని సలహా ఇచ్చారు.

**ప్రభుత్వం పటిష్టమైన ప్రణాళికలు రూపొందించాలి**

అదే లక్ష్యంతో ప్రభుత్వాలు కార్యాచరణతో ముందుకు వచ్చి ఆరోగ్యవంతమైన సమాజం రూపుదిద్దె ప్రణాళికలకు అంకురార్పణ జరగాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ వ్యవస్థ పునరుద్ధరణ ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం అనేది ఆస్పత్రిలో కాక ప్రతి గడప నుండి ప్రారంభం కావాలని,ప్రతి ఇంట ఆరోగ్యానికి పునాదిగా ఫ్యామిలీ ఫిజీషియన్ వ్యవస్థ నిలబెట్టాలన్నారు. కనుమరుగవుతున్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థ మళ్లీ రావాలని ఆరోగ్యకర భావిభారత దేశ భవిష్యత్తుకు రానున్న ముప్పు నివారణకు ముందు జాగ్రత్త చర్యలుగా ముందడుగు పడాలన్నారు. నేడు స్పెషలిస్టులు పెరుగుతున్న మొత్తం మనిషిని సమగ్రంగా చూసే డాక్టర్ వ్యవస్థ బలహీన పడుతుందన్నారు.

**దీనివల్ల సమయం, డబ్బు ఆదా అవ్వడమే**

అధిక మందుల వినియోగం,అవసరం లేని పరీక్షలు,పెరుగుతున్న వైద్య ఖర్చులు తడిసి మోపడై కుటుంబాన్ని చిన్న భిన్నం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యామిలీ డాక్టర్లు వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తక్కువ ఖర్చుతో సరైన వైద్య మార్గదర్శకత్వం అందిస్తారని,విదేశాలలో ముఖ్యంగా యు కే, కెనడా, ఆస్ట్రేలియా, క్యూబా వంటి దేశాలలో ఆరోగ్య విజయానికి ఫ్యామిలీ మెడిసిన్ బలమైన పునాది. ప్రభుత్వాలు ఎండి, డి ఎన్ బి, ఫ్యామిలీ మెడిసిన్ సీట్లను గణనీయంగా పెంచాలని, అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో ఫ్యామిలీ మెడిసిన్ విభాగాలను ఏర్పాటు చేయాలని సూచించారు.అత్యవసర విభాగం లాగానే ప్రతి ఆసుపత్రిలో ఫ్యామిలీ మెడిసిన్ విభాగం తప్పనిసరిగా ఉండేలా మార్గదర్శకాలు రావాలని, ప్రజాక్షేత్ర ప్రస్థానం నందు నాయకులు కృషిచేసి ప్రజాభిమానం చురగొనాలని, నియామకాలలో అన్ని ఫిజీషియన్ల కోసం ప్రత్యేక పోస్టులను సృష్టించి ప్రత్యక్ష నియామకాలు చేపట్టాలని దీనివల్ల అత్యవసర పరిస్థితుల్లో సమయం, డబ్బు ఆదా అవ్వడమే కాక, దీర్ఘకాలిక రోగాల తీవ్రతను ముందస్తుగా గుర్తించి నివారించవచ్చునని ఆయన ప్రభుత్వాలకు సలహా సూచనలు అందించారు.గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో 'ఫ్యామిలీ డాక్టర్' వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని డాక్టర్ పవన్ వరయోగి విజ్ఞప్తి చేశారు

# కష్టపడి పనిచేయండి-రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వం

**-టిఆర్ఎస్,పార్టీరాష్ట్రఅధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.**



మొయినాబాద్ (నేటి శుభోదయ)ప్రతినిధి జూన్ 4:టిఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని రానున్నది.టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు గురువారం నాడు మొయినాబాద్ మండలం మున్సిపాలిటీ లో గల ఎన్కేపల్లి,సజ్జన్ పల్లి గ్రామాలకు చెందిన 20 మంది కాంగ్రెస్,టిఆర్ఎస్ పార్టీ లకు చెందిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుమ్మరి శివశంకర్, టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం నాయకులు బేగరి రాజు,టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మున్సిపాలిటీ ఇంచార్జి ఎండీ అన్వార్ ఖాన్,మండల ఇంచార్జ్ మేకగూడెం బిక్షపతి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర చిప్ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలను ప్రణంగంగా పెట్టి తెలంగాణను సాధించిన అమరవీరులను యాది చేసుకొని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్తున్నామని అన్నారు టిఆర్ఎస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తు రానున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రక్షణ సేన ఉచిత విద్య,వైద్య,ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం పంచముఖిని చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని వారన్నారు పార్టీ కోసం కష్టపడి పని చేస్తామని మీడియాకు వెల్లడించారు ఈ కార్యక్రమంలో షేక్ మహ్మద్ నూర్ భాయ్, కావలి శ్రీను ముదిరాజ్, బక్క సురేందర్ రెడ్డి, ఎండి యూనిస్, బక్క రవీందర్ రెడ్డి గాండ్ల సంతోష్ కుమార్, తెలంగాణ జాగృతి మండల అధ్యక్షులు సంఘవి నాగేష్, రాజిరెడ్డి,అమరేందర్ యాదవ్,గోపాల్, కత్తుల నరేందర్, పట్లోళ్ల శ్యామ్ రావు, వడ్డే రాజు, చాంద్ పాషా, పవన్, శ్రీకాంత్ శివ, అఖిలేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో విజయవంతంగా శస్త్ర చికిత్సలు

**. జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ కే. శ్రీధర్**



మంథని, జూన్-04,నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా కల్వచర్ల గ్రామానికి చెందిన 21 సంవత్సరాల యువకుడు తీవ్రమైన కడుపునొప్పితో ఈరోజు జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లికి వచ్చాడు. వైద్యులు పరీక్షలు నిర్వహించగా మూత్రనాళంలో రాళ్లు ఉన్నట్లు నిర్ధారించారు. అనంతరం నిపుణులైన వైద్యుల బృందం విజయవంతంగా డీజే స్టెంట్ అమర్చడం జరిగింది. అలాగే, కొలనూరు గ్రామానికి చెందిన 28 సంవత్సరాల మహిళకు రెండు నెలల క్రితం మూత్రనాళ సమస్య కారణంగా మన ఆసుపత్రి లో డీజే స్టెంట్ అమర్చగా, గురువారం ఆమెకు డీజే స్టెంట్‌ను విజయవంతంగా తొలగించడం జరిగింది. ఈ రెండు శస్త్రచికిత్సల లో డాక్టర్ సంతోష్ రెడ్డి(యూరాలజిస్ట్), డాక్టర్ రాము (జనరల్ సర్జన్) మరియు డాక్టర్ కృష్ణవేణి (అనేస్తేషియా) పాల్గొన్నారు. ఈ విజయవంతమైన శస్త్రచికిత్సలలో పాల్గొన్న వైద్య బృందాన్ని, ఓటీ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ ను కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భం గా ప్రజలందికి సూపరింటెండెంట్ చేయు విజ్ఞప్తి



ఏమనగా వారికి సంబందించిన పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న సమయం లో సానిటేషన్ గురించి గాని, వాష్ రూమ్ శుభ్రత గురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా గాని మరియు ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్ ని, ఆర్ఎంఓ ని, నేరుగా సూపరింటెండెంట్ ను సంప్రదిశీచగలరు లేని యెడల ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వవచ్చు, వారి సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అని సూపరింటెండెంట్ తెలియచేయడమైనది మరియు ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు అని తెలియచేసారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి :సదాశివపేటపట్టణంలోని గురునగర్ కాలనీలో బ్రమ్మ కుమారీస్ సంస్థ వారు నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పులిమామిడి రాజు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తానన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం మానవ జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు ప్రకృతికి ఆభరణాలని, పర్యావరణ సమతుల్యతకు అవి ఎంతో అవసరమని తెలిపారు.ప్రభుత్వాలు చేపడుతున్న హరిత కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణపై యువత ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రకృతిని కాపాడితేనే మానవ మనుగడ సురక్షితంగా ఉంటుందని పులిమామిడి రాజు అన్నారు. రానున్న వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో బి. కె అన్నపూర్ణ, రాధిక, నర్సింలు, పురం రజిని, శంకర్, ప్రజలు పృథ్వీ రాజ్, గంట శివన్న, బ్రమ్మ కుమారీస్ సభ్యులు పాల్గొన్నారు.

# నందు పల్లి గ్రామంలో "ఏక్ పెడ్ మాకే నామ్"

**కార్యక్రమంలో సర్పంచ్ దేశపాగ నరసింహ**



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 04:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అంతుపల్లి గ్రామంలో.. (ఏక్ పెడ్ మాకే నామ్) అనే కార్యక్రమంలో భాగంగా.. అమ్మ పేరిట మొక్కలు నాటడం జరిగింది అనంతరం గ్రామంలో.. పరిశుభ్రతపై అవగాహన తెలుపుతూ తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ఉండాలని తెలియపరిచారు ఈ యొక్క కార్యక్రమం..ఈ కార్యక్రమం సందర్భంగా సర్పంచ్ దేశపాగ నర్సింహా, ఉప సర్పంచ్ షేక్ ఎజాస్, వార్డు మెంబెర్ రంగుల యాదమ్మ, కల్వకోల్ మహేందర్, ఎంపీపీస్ పి . నిరంజన్ సార్, అంగన్వాడీ టీచర్ కే . కవిత, రంగుల రవీ, షమీమ్, కొమ్మ రవి, కర్రే అంజయ్య, దేశపాగ పోచయ్య, అందరూ కలిసి చెట్లు నాటి "ఎక్ పెడ్ మాకే నామ్ " అనే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ప్రజా సమస్యలపై గ్రామ సభలో రంగారెడ్డి

**జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు**



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 04:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం గ్రామపంచాయతీ ప్రాంగణంలో నిర్వహించిన గ్రామసభలో పలు సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వత్తుల రఘుపతి, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, మహేశ్వరం గ్రామపంచాయతీ 1 వ వార్డు సభ్యులు టి. బేబీ మక్కాజి,మహేశ్వరం మాజీ ఉప సర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల సీనియర్ నాయకులు 11 వ వార్డ్ ఇన్చార్జ్ గదగూటి జంగయ్య ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మహేశ్వరం గ్రామ 2 వ వార్డు ఇంచార్జ్ గదగుటి మహేందర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మాజీ మండల అధ్యక్షుడు ఏపూరి నరసింహ, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు స్వర్ణ గంటి ఆకాష్, గ్రామ శాఖ ప్రచార కార్యదర్శి పినమోని శ్రీకాంత్ ముదిరాజ్,14 వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు, సీనియర్ నాయకులు సయ్యద్ భాషారత్ అలీ, దుంపల ప్రకాష్,తదితరులు కార్యక్రమంలో పాల్గొని వినతిపత్రం అందజేశారు,

# మొహమ్మద్ జావిద్ రిసెప్షన్ ఫంక్షన్ కు హాజరైన షేక్ హాజీ బాబా

**మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు**

**కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా**



**( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 04:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం పహాడి షరీఫ్ ప్రీమియర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మహేశ్వరం మండలం పెండ్యాల్ గ్రామానికి చెందిన మొహమ్మద్ హబీబ్ కుమారుడు మహమ్మద్ జావిద్ రిసెప్షన్ ఫంక్షన్ కు హాజరై శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, నందు పల్లి గ్రామ యువ నాయకుడు షేక్ జావిద్. పెండ్యాల గ్రామ యువకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు...**

## పంచాయితీ సమస్యలపై ఎమ్మెల్యే కి వినతిపత్రం సమర్పించిన సర్పంచ్ తుర్రం శ్రీను...

**క్యాంపు కార్యాలయంలో " జారే "ను కలిసిన సర్పంచ్...**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 04,( నేటి శుభోదయ),పంచాయితీ అభివృద్ధి కోసం తపనతో గురువారం గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జారే తో పలుసమస్యలపై మాట్లాడి వినతిపత్రం ఇవ్వడం ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రజాభివృద్ధి కి ఎల్లప్పుడూ తోడ్పాటు ఉంటుందని అన్నారు.

వినతిపత్రం సమస్యలు 1. ఇందిరమ్మ ఇల్లు అదనంగా మంజూరి చేయాలని (గతం లో డబుల్ బెడ్రూమ్ రాలేదు)2. పుట్టతోగు మరియు తుమ్మలకుంట గ్రామాలకు అంగన్వాడి బిల్డింగులు మంజూరు

3. తిమ్మంపేట కాలనీకి సైడ్ కాలువ మంజూరు కొరకు4. రాజీవ్ నగర్ కాలనీలో ఆర్ అండ్ బి రోడ్డు పక్కకు సైడ్ కాలువ మంజూరి కొరకు 5. పుట్టతోగు తిమ్మంపేట కాలనీ, అనందపురం గ్రామాలకు సెంట్రల్ లైటింగ్ మంజూరి కొరకు6. అనందపురం స్కూలుకి ప్రహరీ మంజూరు కొరకు7. తిమ్మంపేట హెల్త్ సెంటర్ కి ప్రహరీ మరియు వాటర్ మరియు కరెంట్ లైన్ మంజూరి కొరకు 8. అన్ని గ్రామాలకు కల్వర్టుల మంజూరు కొరకు9. అన్ని గ్రామాలకు సిసి రోడ్ల మంజూరి కొరకు 10. గ్రామపంచాయతీ ఆఫీస్ లో బోరు, మోటార్ మంజూరు కొరకు వినతిపత్రం సమర్పించారు..ఈ కార్యక్రమం లో సర్పంచ్ తుర్రం శ్రీను, పంచాయితీ నాయకులు పాల్గొన్నారు

## దేశంలోనే 7వ ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా శామీర్‌పేట్ నిలిచింది

**ప్రజలు, మీడియా, పోలీసు సిబ్బంది సహకారమే విజయానికి కారణం : ఎస్. శ్రీనాథ్**

శామీర్‌పేట, జూన్ 4 : ప్రజల విశ్వాసం, పోలీసు సిబ్బంది అంకితభావం, మీడియా సహకారంతో శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఈ ఘనత అందరిదేనని శామీర్‌పేట్ మాజీ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో) ఎస్. శ్రీనాథ్ పేర్కొన్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆయన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయిన సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాలు తెలిపారు.తన పదవీకాలంలో శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు ప్రజలు, ప్రజాప్రతినిధులు, సామాజిక నాయకులు, మీడియా ప్రతినిధులు అందించిన సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర హోంశాఖ (ఎంహెచ్‌ఏ) నిర్వహించిన ఉత్తమ పోలీస్ స్టేషన్ల ఎంపికలో 2025 సంవత్సరానికి శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ దేశంలో 7వ స్థానం, తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ విజయాలు ఒక్క వ్యక్తివి కావని, ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, కమ్యూనిటీ పోలీసింగ్ లక్ష్యాలతో కృషి చేసిన మొత్తం పోలీసు బృందానికి చెందుతాయని తెలిపారు. వివిధ క్రైమ్ రివ్యూ సమావేశాల్లో ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా గుర్తింపు పొందడం కూడా సహచర సిబ్బంది సమిష్టి కృషి ఫలితమేనన్నారు.శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన అధికారులు, సిబ్బంది అందరి నిబద్ధత, వృత్తి నైపుణ్యం, కష్టపడి పనిచేసే తత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని కొనియాడారు. అలాగే పోలీసు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బాధ్యతాయుత పాత్ర పోషించిన మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో కొత్త బాధ్యతలు చేపడుతున్నప్పటికీ, శామీర్‌పేట్ ప్రజలకు సేవలందించిన మధుర జ్ఞాపకాలు ఎప్పటికీ తనతోనే ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలు, మీడియా, పోలీసు సిబ్బంది అందించిన ప్రేమాభిమానాలు, ప్రోత్సాహం, సహకారాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటానని ఎస్. శ్రీనాథ్ తెలిపారు. శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ సాధించిన విజయాలను ప్రజలకు, పోలీసు సిబ్బందికి, మీడియా వర్గాలకు అంకితం చేస్తున్నట్లు వెల్లడించారు.

## "ఏక్ పెడ్ మాకే నామ్" కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం సర్పంచ్ ల సంఘం ప్రధాన కార్యదర్శి బండారి లింగం ముదిరాజ్

**అమ్మ పేరిట ప్రాథమిక పాఠశాలలో మొక్కలు**

**నాటిన సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి బండారి లింగం ముదిరాజ్**

**జూన్ 1 నుండి 5 వరకు స్వచ్ఛ గ్రామం సురక్షిత్ జలవాయు కార్యక్రమం లో**

**భాగంగా అమ్మ పేరిట మొక్క నాటిన సర్పంచ్ బండారి లింగం ముదిరాజ్**



( నేటి శుభోదయ మహేశ్వరం జూన్ 04:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ మరియు మహేశ్వరం మండలం సర్పంచ్ ల సంఘం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... జూన్ 4న మిషన్ లైఫ్ నీటి సంరక్షణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిరోధం, విడుదల తగ్గింపు, కిచెన్ గార్డెన్లు వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం, (ఏక్ పెట్ మా కె నాన్) అనే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం పరిశుభ్రత కార్యక్రమాలు మొదలు పెట్టడం జరిగింది అందులో భాగంగా సర్పంచ్ బండారి లింగం ముదిరాజ్ అమ్మ పేరిట ప్రైమరీ స్కూల్లో ఒక మొక్క నాటడం జరిగింది ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడే విధంగా ఖాళీగా ఉన్న ప్రదేశాలలో గ్రామంలో మొత్తం మొక్కలు నాటే ప్రయత్నం చేయాలన్నారు అంతేకాకుండా గ్రామస్తులతో ఇంటింటికి



వెళ్లి తడి చెత్త పొడి చెత్త విడివిడిగా ఉంచాలని తెలియజేస్తూ.. పర్యావరణం బాగుంటేనే గ్రామం బాగుంటుందని గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతుందని అని అన్నారు.. గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు గ్రామంలో తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి ఉంచాలన్నారు వాటిని తీసుకెళ్లడానికి గ్రామ పంచాయతీ కార్మిక సిబ్బంది వచ్చి తీసుకెళ్తారని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో.. గ్రామ సర్పంచ్ బండారి లింగంతో పాటు.. వార్డు సభ్యులు షాహబుద్దీన్ ఖాన్, నయీమ్ ఖాన్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీశైలం, అంగన్వాడి టీచర్లు నాగమణి, మాధవి, పంచాయతీ కార్యదర్శి ఎస్ జానయ్య పంచాయతీ కార్మిక సిబ్బంది తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ఐటీఐ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు



శామీర్‌పేట, జూన్ 4: ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శామీర్‌పేట్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ) విద్యార్థులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. శామీర్‌పేట్ అటవీ పరిధి అధికారి పి. రాధిక రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో పోటీలను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ప్రాంతీయ ఉప సంచాలకుడు సీతారాములు, ఐటీఐ ప్రిన్సిపాల్ బి. హరికృష్ణ, శిక్షణాధికారి డి. రవీందర్, సూపరింటెండెంట్ ఎం. వెంకటరాజు,ఉప అటవీ పరిధి అధికారి ఎ. శ్రీకాంత్ గౌడ్, అటవీ విభాగ అధికారి పి. సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .4ఎస్ ఎమ్ పి టి 6 ఐటిఐ విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించిన అటవీశాఖ అధికారులు పి. రాధిక రెడ్డి తదితరులు

## త్వరలో "లేదల్ల"లో శిక్షణ ప్రారంభించాలి.!!

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళి ఆర్షం)నేటి శుభోదయ(జూన్ 4); మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదేళ్లలోని మహిళా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్ ద్వారా నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాలు, శిక్షణకు సంబంధించిన మెటీరియల్, సెంటర్ లోని వివిధ శిక్షణ విభాగాలను పరిశీలించారు. సౌకర్యాలను పరిశీలించి కేంద్రం గురించిన వివరాలను డిఆర్డిఓ మేన శ్రీను, అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు ఉపయోగపడే విధంగా వారం రోజుల్లో శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మండల సమైక్య కార్యాలయం కోసం శంకుస్థాపన చేసిన భూమి వివరాలను తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రవి యాదవ్, అడిషనల్ డిఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, ఎంపీడీవో కల్పన, డీపీఎం రాజేంద్రప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలనపై అప్రమత్తత అవసరం

**:ఎస్ హెచ్ ఓ గోపాగాని గురువయ్య**



శామీర్‌పేట, జూన్ 5: ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మజీద్‌పూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జీనోమ్ వ్యాలీ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాల నివారణ, గంజాయి నిర్మూలన, రోడ్డు భద్రతా నియమాలు, సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జీనోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య మాట్లాడుతూ డిజిటల్ యుగంలో సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని, అనుమానాస్పద లింక్‌లను తెరవవద్దని హెచ్చరించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు నేరాల నియంత్రణకు దోహదపడుతుందని పేర్కొన్నారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని, తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ ధరించాలని కోరారు.4ఎస్ ఎమ్ పి టి 5 ప్రజలకు అవగాహన సదస్సులో రోడ్డు భద్రత వివిధ నేరాల నిర్మూలన పై వివరిస్తున్న ఇన్స్పెక్టర్ గురవయ్య

## శామీర్‌పేట ఎస్‌హెచ్‌వోగా కొండ నరసింహారెడ్డి




శామీర్‌పేట, జూన్ 4: శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో)గా ఇన్‌స్పెక్టర్ కొండ నరసింహారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు, పెండింగ్ కేసులు, నేర నియంత్రణ చర్యలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ శామీర్‌పేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మహిళల భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు.హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలోని పలు విభాగాల్లో పనిచేసిన అనుభవాన్ని శామీర్‌పేట్‌లో సమర్థవంతమైన పోలీసింగ్‌కు వినియోగిస్తానని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో ఉన్నతాధికారుల సహకారాలతో నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించి, శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని ఆయన తెలిపారు. 4ఎస్ ఎమ్ పి టి 4 శామీర్ పేట పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా కొండ నరసింహారెడ్డి

## ఎఫ్ఎస్ఎస్ యాప్‌తోనే ఎరువుల కొనుగోళ్లు చేయాలి



శామీర్‌పేట, జూన్ 4: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త ఎరువుల విక్రయ విధానం ఎఫ్ఎస్ఎస్ (ఎఫ్ ఎస్ ఎస్ ) యాప్ వినియోగంపై శామీర్‌పేట్ మండలం అలియాబాద్ రైతు వేదికలో గురువారం ఎరువుల డీలర్లు, రైతులు, వ్యవసాయ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎరువుల విక్రయాలను మరింత పారదర్శకంగా, సులభతరంగా నిర్వహించేందుకు ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ మాట్లాడుతూ తెలంగాణలో ప్రస్తుతం మేడ్చల్--మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో ఈ యాప్‌ను అమలు చేస్తున్నామని తెలిపారు. రైతులు ఇకపై అన్ని రకాల ఎరువులను ఎఫ్ఎస్ఎస్ యాప్ ద్వారానే కొనుగోలు చేయాల్సి ఉంటుందని వివరించారు. యాప్ వినియోగ విధానం, రైతుల నమోదు, ఎరువుల కొనుగోలు ప్రక్రియపై డీలర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో శామీర్‌పేట్ వ్యవసాయ అధికారి రమేశ్, దుండిగల్ వ్యవసాయ అధికారి యాదగిరి, బాలానగర్ వ్యవసాయ అధికారి సాయి రమేష్, ఉప్పల్ వ్యవసాయ అధికారి కృపాకర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు సుధీర్ కుమార్, శ్రీనాథ్‌తో పాటు ఎరువుల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.4ఎస్ ఎమ్ పి టి 7 అలియాబాద్ రైతువేదికలో (ఎఫ్ ఎస్ ఎస్ )అప్ పై డీలర్లకు రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని చంద్రకళ

## పొగాకు అమ్మితే జైలుకే..!!

**-గోడపత్రిక ఆవిష్కరణ-**



పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్: హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళి ఆర్షం) నేటి శుభోదయ(జూన్ 4);కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 'ఆపరేషన్ సేఫ్ స్కూల్' పేరుతో విస్తృత తనిఖీలు చేపట్టనున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులను విక్రయించే వ్యాపారస్తులపై కఠిన చర్యలు ఉంటాయని, అవసరమైతే జైలు శిక్ష కూడా తప్పదని ఆయన హెచ్చరించారు. విద్యాసంస్థల పరిసరాలను 'టొబాకో ఫ్రీ జోన్లు'గా మార్చేందుకు రూపొందించిన ప్రత్యేక గోడ పత్రికను గురువారం నాడు ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కఠిన చట్టాల అమలు, విద్యాసంస్థల వద్ద పొగాకు విక్రయిస్తే 'సిగరెట్ అండ్ అదర్ టొబాకో ప్రొడక్ట్స్ యాక్ట్ – 2003' కింద, అలాగే మైనర్లకు పొగాకు అమ్మితే 'జువైనల్ జస్టిస్ యాక్ట్ 2015 (సెక్షన్ 77)' ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.రహస్యంగా సమాచారం అందించిన, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగాఉంచబడతాయి.విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, సీసీఆర్‌బీ ఏసీపీ డేవిడ్ రాజు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుజాత, ఏఎస్ఐ రాజేందర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం

**భూ సేకరణకు నిధులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి. భూ సేకరణ కోసం రూ.184 కోట్ల నిధులను మంజూరు రూ.34 కోట్ల నష్టపరిహారం చెల్లింపులకు సిద్ధం. మొత్తం 212 మంది భూ నిర్వాసితుల నుంచి సుమారు 3.11 ఎకరాల సేకరణ**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 04 :రంగారెడ్డి జిల్లా చటాన్‌పల్లి రైల్వే జంక్షన్ వద్ద ప్రతిపాదిత రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబీ) నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ కోసం రూ.184 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. భూ యజమానులకు పరిహారం చెల్లించేందుకు మరో రూ.34 కోట్లు కూడా కేటాయించినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు కోసం మొత్తం 212 మంది భూ నిర్వాసితుల నుంచి సుమారు 3.11 ఎకరాల స్థలాన్ని సేకరించనున్నారు. భూ సేకరణ ప్రక్రియ పూర్తయిన వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.చటాన్‌పల్లి రైల్వే జంక్షన్ వద్ద తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతుండటంతో పాటు, రైల్వే గేటు మూసివేసే సమయంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎన్నో ఏళ్లుగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని కోరుతూ వస్తున్నారు. ఇప్పటికే భూ సేకరణకు సంబంధించిన పరిపాలనా ప్రక్రియలు పూర్తికావడంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. దీంతో షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కృషి ఫలించిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.భూ సేకరణ పూర్తయి నిర్మాణ పనులు ప్రారంభమైతే చటాన్‌పల్లి, షాద్‌నగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ సమస్యల నుంచి శాశ్వత ఉపశమనం లభించనుంది.నిన్న తహశీల్దార్ కార్యాలయం వద్ద ఫరూక్ నగర్ మండల పరిధి లోని చటాన్ పల్లి రైల్వే గేట్ నం ఎల్.సి నంబర్ 27 వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు భూ సేకరణ కొరకు సేకరించిన విస్తీర్ణం యొక్క యాజమానులతో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో సంబంధిత యజమానులకు వారు కోల్పోతున్న విస్తీర్ణం మరియు ఇతర నిర్మాణాల పై వివరించడం అయినది , ఇట్టి సమావేశం నకు స్థానిక భూ సేకరణ అధికారి మరియు ఆర్డీవో ఎన్ఆర్ సరిత, స్థానిక తహశీల్దార్ నాగయ్య మరియు సంబంధిత రైల్వే అధికారులు స్థానిక రెవెన్యూ సిబ్బంది మరియు భూ సేకరణలో విస్తీర్ణం కోల్పోతున్న సంబంధిత యజమానులు పాల్గొన్నారు..

## దర్యాపూర్ లో కేతి బచావ్ అభియాన్ కార్యక్రమం



ముత్తారం:నేటి శుభోదయ-04:ముత్తారం మండలం దర్యాపూర్ గ్రామంలో కేతి బచావ్ అభియాన్ కార్యక్రమం గురువారం మండల వ్యవసాయ అధికారి అనూష ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు వ్యవసాయంలో రసాయనిక ఎరువులు,పురుగు మందుల వాడకాన్ని తగ్గించేందుకు,మితిమీరుతున్న పురుగు మందుల వాడకంతో కలిగే అనర్థాలను రైతులకు వివరించారు.భూసార పరీక్షల ఆధారంగా మోతాదు మేరకే ఎరువులు వినియోగించి నేల సహజత్వం కోల్పోకుండా కాపాడుకోవడం అదేవిధంగా పురుగుమందు అవశేషాలు లేని దిగుబడి సాధన,సాగులో సాంకేతిక వినియోగం,నకిలీ ఎరువులు,నకిలీ పురుగు మందులకు అడ్డుకట్ట వంటి అంశాలను రైతులకు వివరించారు.అదేవిధంగా రాబోయే వర్షాకాలంలో ఎల్నినో తుఫాను ఎఫెక్ట్ వలన రైతులందరూ కూడా ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు.నీటి వసతి ఉన్న రైతులు వరిలో స్వల్పకాలిక రకాలకు మొగ్గు చూపాలని తెలపారు.ఈ కార్యక్రమంలో కె వి కె రామగిరి శాస్త్రవేత్త నవ్య,మండల వ్యవసాయ అధికారి అనూష, వ్యవసాయ విస్తరణ అధికారి శశిధర్,సర్పంచ్ రాపెల్లి రాజయ్య అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో 7వ వార్డు సభ**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 04 :షాద్‌నగర్: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో అభయ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నిర్వహించిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల" కార్యక్రమంలో భాగంగా వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వార్డులో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రజా పాలన ద్వారా ప్రజల అభిప్రాయాలు, అవసరాలు తెలుసుకొని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సహకారంతో వార్డు అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్ ముదిరాజ్, 7వ వార్డు కౌన్సిలర్ కొప్పునూరి ప్రవీణ్, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, కౌన్సిలర్లు మురళీమోహన్, అప్పి, దిలీప్, బచ్చలి నరేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, శ్రీశైలం గౌడ్, ముబారక్ అలీ ఖాన్, సాదిక్, చందూలాల్, జయప్రకాశ్, మనీష్, అర్జున్, లక్ష్మణ్, మంచిరేవుల అశోక్, రాజు గౌడ్, మంగ అశోక్, కాలనీవాసులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక

**ఎంపీడీవో సిహెచ్ అరుంధతి.రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలి.సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో గ్రామసభ.హాజరైన సీఐ నర్సయ్య,ఏఈ జగత్ చంద్ర**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 04 :గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని, రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని,ఉపాధి హామీ పథకంలో ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవో సిహెచ్ అరుంధతి అన్నారు.99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఎంపీడీవో సిహెచ్ అరుంధతి,సీఐ నర్సయ్య,ఏఈ జగత్ చంద్ర పాల్గొని గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.గ్రామసభలో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గౌస్,ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి, వార్డు సభ్యులు వేదాంత చారి,మాధవి,మంద మాధవి,ఆర్బాస్,భారతమ్మ, మైబూజీ,శారద,రమాదేవి, వ్యవసాయ అధికారి సమీనా, ఏఈ మోహిన్,ఏఎన్ఎం సూపర్వైజర్ రేవతి,గ్రామస్తులు మల్లారెడ్డి,సహదేవ్,దామోదర్, మామిడి అర్జున్ రెడ్డి,దేశాల భీమయ్య,మామిడి ప్రవీణ్ రెడ్డి, మహిళా సంఘాలు, అంగన్వాడీలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబవుతున్న గ్రామీణ రోడ్లు

**ఎమ్మెల్యే శంకరన్నతోనే అభివృద్ధి సాధ్యం**

**కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్**

**మళ్లీ ప్రారంభమైన కొత్తూరు- కుమ్మరిగూడ బిటి రోడ్డు పనులు**

**పనులను పరిశీలించిన మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 04 : కొత్తూరు మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు.గురువారం కొత్తూరు మున్సిపాలిటీలో మళ్లీ కొత్తూరు టు కుమ్మరిగూడ బీటీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరై పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ముందుంటామన్నారు. ప్రధానంగా బీటీ,సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం,తాగునీటి పైపులైన్ల ఏర్పాటు కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే శంకరన్న సహకారంతో కొత్తూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ నియోజకవర్గం మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోల సురేందర్,మాజీ వార్డు సభ్యుడు గోవిందు నాయక్,నరసింహ,హసేన్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల విజయగర్జన సభకు కాంగ్రెస్ శ్రేణుల కదలిక

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ పిలుపు**



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ జడ్చర్లలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మహా బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఈ విజయగర్జన సభ వేదిక కానుందని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు గంగాపురం టెంపుల్ వద్దకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చేరుకోవాలని కోరారు. అనంతరం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా జడ్చర్ల సభా ప్రాంగణానికి తరలివెళ్లనున్నట్లు వెల్లడించారు. జడ్చర్ల--కల్వకుర్తి రోడ్డులో ఏర్పాటు చేసిన విశాల సభా ప్రాంగణంలో సాయంత్రం 4 గంటలకు సభ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.మండలంలోని ముఖ్య నాయకులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని రమేష్ విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి మద్దతుగా నిర్వహిస్తున్న ఈ విజయగర్జన సభకు గ్రామ గ్రామం నుంచి జనసంద్రంలా తరలివచ్చి చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి మద్దతుగా నిర్వహిస్తున్న ఈ విజయగర్జన సభకు గ్రామ గ్రామం నుంచి జనసంద్రంలా తరలివచ్చి చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# వృద్ధురాలి వృత్యప్యా పింఛన్ లాక్కున్న నిందితుడు అరెస్ట్

**కేసు నమోదు చేసిన కొత్తూరు పోలీసులు,**

,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, జూన్ 04:కొత్తూరు మండల కేంద్రంలో వృద్ధురాలి వద్ద నుంచి పింఛన్ నగదు లాక్కొని పరారైన నిందితుడిని కొత్తూరు పోలీసులు అరెస్ట్ చేశారుపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అంబేద్కర్ కాలనీకి చెందిన జంగగల లక్ష్మమ్మ (70) ఈ నెల 3వ తేదీన కొత్తూరు పోస్టాఫీసులో వృద్ధాప్య పింఛన్ కింద రూ.2,000 నగదు తీసుకుని ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా పోస్టాఫీస్ సమీపంలోని వీఎన్ఆర్ చికెన్ సెంటర్ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి బైక్‌పై వచ్చి పింఛన్లు ఇస్తున్నారా అని అడిగాడు.ఆమె తన చేతిలో ఉన్న రూ.2,000 చూపించగా ఆ వ్యక్తి బలవంతంగా నగదును లాక్కొని అక్కడి నుంచి పరారయ్యాడుఈ ఘటనను కుటుంబ సభ్యులకు తెలిపిన లక్ష్మమ్మ గురువారం కొత్తూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు దర్యాప్తులో భాగంగా గురువారం కొత్తూరు బస్టాండ్ సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా తన పేరు బ్యాగరి మహేష్,గూడూరు గ్రామం కొత్తూరు మండలం నివాసి అని తెలిపాడు.విచారణలో పోస్టాఫీస్ సమీపంలో వృద్ధురాలి వద్ద నుంచి రూ.2,000 నగదు లాక్కొని పారిపోయినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు దీంతో అతడిని అరెస్ట్ చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

# కార్మికులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**: కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**-ఉపాధి హామీ పనులను పరిశీలన**



వరంగల్ ప్రతినిధి, జూన్ 04 (నేటి శుభోదయ) :తాగునీరు, నీడ కోసం టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మరియు ప్రథమ చికిత్స కిట్లు పని ప్రదేశంలో ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.గురువారం వరంగల్ జిల్లా సంగెం మండలం చింతలపల్లి గ్రామంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, కార్మికుల హాజరు అమలు విధానం పై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పనుల నాణ్యతతో పాటు నిర్దేశిత లక్ష్యాల మేరకు కొనసాగాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**ఉపాధి కార్మికులతో కలెక్టర్ ముఖాముఖి**

ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కార్మికులతో కలెక్టర్ ప్రత్యక్షకంగా మాట్లాడి వారి సమస్యలు అవసరాలను తెలుసుకున్నారు. వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో కార్మికులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తగినంత నీరు తాగడం, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయాలలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.తలనొప్పి, అలసట లేదా వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.తాగునీరు, నీడ కోసం టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మరియు ప్రథమ చికిత్స కిట్లు పని ప్రదేశంలో ఉన్నాయో లేదో స్వయంగా తనిఖీ చేశారు.

**అభివృద్ధి పనుల సమీక్ష:**

వైకుంఠ ధామాలు, రైతు వేదికలు, అంగన్‌వాడీ భవనాలు లేదా మరేదైనా మౌలిక వసతుల పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు దిశా నిర్దేశం చేశారు.అలాగే గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యాలు, ప్రజారోగ్య పరిరక్షణ చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులను ఆదేశించారు

# జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులకు అక్రిడేషన్ కార్డులు అందజేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో అక్రిడేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను అభినందించిన కలెక్టర్, మీడియా ప్రతినిధులు ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.జిల్లాలోని ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల అక్రిడేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన మీడియా ప్రతినిధులకు శుక్రవారం నుండి జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అక్రిడేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. సంబంధిత మీడియా ప్రతినిధులు నిర్ణీత సమయంలో కార్యాలయానికి వచ్చి తమ అక్రిడేషన్ కార్డులను స్వీకరించాలని సూచించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా ఒక ముఖ్యమైన స్తంభమని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు విశేష సేవలు అందిస్తున్నారని కలెక్టర్ అన్నారు. మీడియా ప్రతినిధులు తమ వృత్తి నిబద్ధతను కొనసాగిస్తూ ప్రజలకు నిష్పాక్షిక సమాచారాన్ని అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి అజ్గర్ హుస్సేన్,జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల పక్షాన చారిత్రిక పోరాటాలు

**ఏపూరి లతాదేవి- ఘనంగా ఎన్ఎఫ్ఐడబ్ల్యూ వ్యవస్థాపక దినోత్సవం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మహిళల పక్షాన భారతదేశంలో చారిత్రిక పోరాటాలను నిర్వర్తించిన ఘనత భారత మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ)కు దక్కుతుందని భారత మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి తెలిపారు. దశాబ్దాల పోరాట చరిత్రలో అనేక పోరాట విజయాలను మహిళా సమాఖ్య సాధించిందని ఆమె తెలిపారు. మహిళా సమాఖ్య 72వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మహిళా సమాఖ్య పతాకాన్ని ఏపూరి లతాదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు బత్తినేని నీరజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏపూరి లతాదేవి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు గడిచిన మహిళలు ఇంకా వివక్షను ఎదుర్కొంటునే ఉన్నారన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో ముందు వరుసలో ఉండి పని చేస్తున్నా వివక్ష పోవడం లేదన్నారు. చట్టాలు అక్రమార్కులకు, కామాంధులకు చుట్టాలుగా మారుతున్నాయని లతాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. భారత మహిళా సమాఖ్య అనేక చారిత్రిక పోరాటాలను నిర్వహించిందని ప్రస్తుతం మహిళలు అనుభవిస్తున్న చట్టాల వెనుక మహిళా సమాఖ్య పోరాటాలు దాగి ఉన్నాయన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడు తున్నామని కానీ డిలిమిటేషన్ తో ముడిపెట్టి మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకుంటున్నారని లతాదేవి ఆరోపించారు. మహిళల చట్టాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని, వివిధ కేసులకు సంబంధించి ఫాస్ట్రాక్ కోర్టుల ద్వారా తక్షణ న్యాయం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని లతాదేవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు పోటు కళావతి, జిల్లా బాధ్యులు జమ్ముల లక్ష్మి, మందడపు రాణి, దండి రాజేశ్వరి, ఓరుగంటి ప్రమీల, భవాని, సృజన, కృష్ణవేణి, సౌజన్య, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# ఘనంగా నూతన కార్పొరేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ల సన్మాన కార్యక్రమం




హైదరాబాద్ నేటి శుభోదయ .. :స్పీక్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా నియమితులైన వివిధ కార్పొరేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ ల అభినందన సభ కార్యక్రమం గురువారం హైదరాబాదులోని ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ విశ్వేశ్వర భవన్ ఖైరతాబాద్ లో నిర్వహించారు. స్పీక్ చీఫ్ అడ్వైజర్ అన్నే సత్యనారాయణ ఆహ్వాన కమిటీ చైర్మన్ అట్టేపల్లి రామ ప్రభు, ప్రధాన కార్యదర్శి మారిశెట్టి మురళి కుమార్, పాల్గొన్న ఈ సమావేశానికి స్పీక్ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గోపాలం విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించారు. కాగా ఈ క్రింది కార్పొరేషన్ చైర్మన్లు గూడూరు శ్రీనివాస్ పద్మశాలి కో-ఆపరేటివ్ కార్పొరేషన్, సిహెచ్ బాలరాజు తెలంగాణ బట్టరాజ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చరణ్ కౌశిక్ యాదవ్ తెలంగాణ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ, వాషర్ మెన్ కోపరేటివ్ కార్పొరేషన్ డాక్టర్ దాసరి రాజు, అజయ్ కుమార్, పెరిక కోఆపరేటివ్ కార్పొరేషన్ దొంగరి వెంకటేశ్వర్లు మేర కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ సంఘ వెంకట్రాజశీ, మున్నూరు కాపు కో-ఆపరేటివ్ కార్పొరేషన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, యాదవ కోఆపరేటివ్ కార్పొరేషన్ ఎం రఘునాథ్ యాదవ్, వడ్డెర కో-ఆపరేటివ్ కార్పొరేషన్ గుంజ రేణుక నారాయణ, తెలంగాణ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ దూదేం వెంకటరమణ, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ లను ఘనంగా సన్మానించారు. అలాగే వైస్ చైర్మన్ ల నుండి బ్రాహ్మిన్ సంక్షేమ పరిషత్ పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్,పెరిక కోఆపరేటివ్ కార్పొరేషన్ బుడగం శ్రీనివాస్, మేర కోపరేటివ్ కార్పొరేషన్ ఎం లక్ష్మినారాయణ వాల్మీకి బోయ నగేష్, మున్నూరు కాపు కో-ఆపరేటివ్ కార్పొరేషన్ అల్లం భాస్కర్, యాదవ్ కోఆపరేటివ్ కార్పొరేషన్ గజ్జి భాస్కర్ యాదవ్, వడ్డెర కోఆపరేటివ్ కార్పొరేషన్ బత్తుల వెంకటేష్ తెలంగాణ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జక్కారి అనిత, కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ పరుచూరి మురళి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్పీక్ అధ్యక్షులు గోపాల విద్యాసాగర్ మాట్లాడుతూ రానున్న రోజులలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆహ్వాన కమిటీ చైర్మన్ అట్టేపల్లి రామ ప్రభు మాట్లాడుతూ నూతనంగా నియమించబడ్డ కార్పొరేషన్ చైర్మన్లు వైస్ చైర్మన్ లను సన్మానించుకోవడం సంతోషదాయకమన్నారు వీరు వారి సామాజిక వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేసి మన్ననలు పొందాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి చైర్మన్ వైస్ చైర్మన్ లకు సంబంధించిన బంధుమిత్రులు, స్పీక్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# స్వర్గీయ లింగాల రాజయ్యకు ఆకుల, శీలంశెట్టి తదితరుల ఘన నివాళి






ఖమ్మం, మహబూబాబాద్, నేటి శుభోదయ ::: మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పాత పోచారం వాస్తవ్యులు లింగాల రాజయ్య మే నెల 23వతేదీన స్వర్గస్తులయ్యారు.ఈ సందర్భంగా ఆయన దశదిన కర్మకాండ స్వగృహంలో గురువారం జరిగింది. ఈ కార్యానికి రాజయ్య బావమరిది, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం,వనం శ్రీనివాసరావు,ఆకుల బిక్షమయ్య ఆకుల ప్రశాంత్ కుమార్, లింగాల జన్నయ్య, ఆకుల సురేష్ తదితరులు హాజరై ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి, ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. దివంగత రాజయ్య సతీమణి నారాయణమ్మ,కుమారులు సురేష్, పుల్లారావు, కూతురు ఈశ్వరమ్మలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఎరువుల విక్రయాల్లో పారదర్శకతకు 'ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్' యాప్

**రైతులకు సులభతర సేవలు**

**రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ మండల్ ఏ ఈ ఓ వద్ద తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలి**



,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, జూన్ 04:అందించేందుకు వ్యవసాయ శాఖ కొత్త చర్య రైతులకు ఎరువుల కొనుగోలు ప్రక్రియను మరింత పారదర్శకంగా సులభంగా మార్చేందుకు వ్యవసాయ శాఖ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది ఈ యాప్ ద్వారా రైతులు తమకు అవసరమైన ఎరువులను సులభంగా నమోదు చేసుకుని కొనుగోలు చేయవచ్చుయాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ కూడా విడుదల చేశారు రైతులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని తమ వివరాలను నమోదు చేసి ఎరువుల కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయవచ్చు అధికారుల ప్రకారం ఈ యాప్ ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు రైతులకు సకాలంలో ఎరువులు అందే అవకాశం ఉంటుంది రైతుల వివరాలు భద్రంగా ఉండేలా ప్రత్యేక భద్రతా ప్రమాణాలను కూడా అమలు చేశారు యాప్ ద్వారా ప్రస్తుతం ఎన్‌పీకే ఎంఓపీ,ఎస్ఎస్‌పీ,కాంప్లెక్స్ ఎరువులు, జింక్ సల్ఫేట్, బోరాన్ ఎరువులు తదితర ఎరువులను పొందే అవకాశం కల్పించారు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని ఎరువుల కొనుగోలు ప్రక్రియను సులభతరం చేసుకోవాలని కోరారు గ్రామ స్థాయిలో కూడా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యాప్ వినియోగంపై సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు,




# ప్రజలు విద్యుత్ పట్ల జాగ్రత్తలు వహించాలి

**-విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం.**

**: ఖమ్మం జిల్లా ఎస్ ఈ శ్రీనివాసులు.**



ఏన్కూర్, నేటి శుభోదయ::ప్రజలు విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలని ఖమ్మం జిల్లా ఎస్ ఈ శ్రీనివాసులు తెలిపారు.మండల కేంద్రమైన ఏన్కూర్ నుండి నాచారం శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు విద్యుత్ స్తంభాలను గురువారం ఆయన పరిశీలించారు. నాలుగు లైన్ల రోడ్డు విస్తరణకి అడ్డంగా ఉన్న రేపల్లెవాడ వాగు సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలను రోడ్డు పనులకు ఎటువంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఏ ఈ ని ఆదేశించారు. పాత వాటిని తొలగించి కొత్త లైన్ల ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నాచారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి, ట్రాన్స్ఫార్మర్ నిర్మించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వర్షాకాలం విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కలిగిస్తున్నట్లు ఆయన అన్నారు. వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.విద్యుత్ సరఫరాలో తరచూ ఆటంకం కలగకుండా ఫ్రీ మాన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎండలు తగ్గగానే ఈ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. దీని ద్వారా ముందుగానే సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ లు రమేష్, రాములు నాయక్, బద్రుపవర్, ఏడీఈ యాసీన్, ఏఈ ఉమాకాంత్, కాంట్రాక్టర్ మొగిలి శ్రీనివాసరెడ్డి, మొగిలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల పరిరక్షణలో సీఐటీయూ పాత్ర కీలకం

**:ఎండి బషీర్,ఏ కుమార్-ఏఐసిటీయు నుండి సిఐటీయులో పలువురు కార్మికులు చేరిక**



వరంగల్ ప్రతినిధి,జూన్ 04 (నేటి శుభోదయ):కార్మిక వర్గ హక్కులు, సంక్షేమం కోసం సీఐటీయూ నిరంతరం అనేక పోరాటాలు నిర్మించిన ఘనత సీఐటీయూకు దక్కిందని సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, మహమ్మద్ బషీర్ హమ్మద్ అరూరి కుమార్ పేర్కొన్నారు.గురువారం వరంగల్ జిల్లా సంగెం మండల కేంద్రంలో సిఐటియూ మండల నాయకులు పోలబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సిఐటియు సంగెం మండల సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ బషీర్ అహ్మద్, అరూరి కుమార్ లు విచ్చేసి మాట్లాడుతూ.. అనంతరం సిఐటియూ మండల నాయకులు పోలబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు కార్మికులు ఏఐసిటియు నుండి సిఐటియులో చేరారు వారికి బషీర్,అరూరి కుమార్, సిఐటియు కండువాలు కప్పి సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బషీర్, కుమార్ మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు కార్మిక పోరాటాల ఉత్పత్తంగా నడిపిస్తుందని సంఘటిత అసంఘటిత రంగం కార్మికుల వేతనాల కోసం పనిచేస్తుందని అన్నారు.దేశంలో కార్మికులపై కేంద్ర ప్రభుత్వం ముప్పేట దాడి చేస్తుందని, 29 కార్మికుల అనుకూల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి బడా కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను దోచిపెట్టె కుట్రలు చేస్తుందనీ, ఇప్పటికీ వరకు సిఐటియు ఆధ్వర్యంలో దేశంలోని అన్ని వర్గాల కార్మికులను ఐక్యం చేసి అనేకసార్లు సమ్మెలు, పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని, సిఐటియు నిరంతరం కార్మికుల పక్షాన నికరంగా నిలిచి పోరాడుతుందని, కార్మిక పోరాటాలే ఆయుధమని, ఈ కార్మిక వర్గ పోరాటాలలో అందరు కలిసి రావాలని, ప్రతి ఒక్కరు కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఏఐసిటియు నుండి సిఐటియులో చేరిన వారూ దుపాకి రాజు ఏఐసిటియు బిల్డింగ్ రంగం జిల్లా కార్యదర్శి మెట్ పల్లి బాబు, సంగెం మండల ఆటో యూనియన్ అధ్యక్షులు,నంగునూరు కుమార్ ఆటో యూనియన్ కార్యదర్శి,నీరటి నాగరాజు ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు,గుండేటి కొర్నేలు సలహాదారుడు,కరుణాకర్ ఆర్గనైజర్లు సిఐటియులో చేరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ సంఘం మండల నాయకులు లక్క నరేష్, లక్క మచిర్ర శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు

## అమ్మ పేరు మీద ఒక మొక్క.. పర్యావరణానికి గొప్ప బహుమతి



కేశంపేట, నేటి శుభోదయ: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామ పంచాయతీలో "ఏక్ పేడ్ మా కే నామ్" (అమ్మ పేరు మీద ఒక మొక్క) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సందేశమిస్తూ గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి వ్యక్తి తన తల్లి పేరుతో కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు మన జీవనానికి ప్రాణాధారమని, పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.గ్రామస్థులు, విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. ప్రకృతిని కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీస కవిత కరుణాకర్ రెడ్డి, డిప్యూటీ సర్పంచ్ రవి నాయక్, పంచాయతీ సెక్రటరీ అవినాష్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు శ్యాం సుందర్, ఉపాధ్యాయులు దేవేందర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పోగుల యాదయ్యతో పాటు విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు
# అందేలా చూడడమే ప్రభుత్వ లక్ష్యం

**గ్రామ సభలోముజాహిద్ పూర్ సర్పంచ్.చంద్ర భూపాల్ రావులి**




వికారాబాద్ జూన్ 4నేటి శుభోదయ కుల్కచర్ల::ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడడమే లక్ష్య ప్రభుత్వ పని చేస్తుతుందని తహశీల్దార్బ్ స్పెషల్ ఆఫీసర్ మనోహర్ చక్రవర్తి అన్నారు.మండలం ముజాహిద్‌పూర్‌లో ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక గ్రామసభను నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హబీబ్ అహ్మద్, సర్పంచ్ చంద్ర భూపాల్ రావు, ఎస్సై రమేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :గురువారం రోజు శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవియాదవ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.మాధవరం రంగారావు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజల గుండెల్లో నిలుస్తూ ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను, విజయాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానుఅని మారబోయిన రవి యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారావు అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు , స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షల వెల్లువ కురిపించారు.

# జూన్ 9న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్**



మంథని/పెద్దపల్లి, జూన్ - 04, నేటి శుభోదయ: పెద్దపల్లి ?జిల్లాలోని నిరుద్యోగ యువతకు స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు జూన్ 9 మంగళవారం రోజున జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్ సంస్థలో 30 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, లోన్ ఆఫీసర్, కస్టమర్ రిలేషన్ అసోసియేట్, పోస్టులు పెద్దపల్లి, కరీంనగర్, మంచిర్యాల్, హుజురాబాద్, జనగాం, నల్గొండ, మిర్యాలగూడ, సూర్యాపేట, నర్సంపేట్ ,పరకాల, మహబూబాబాద్, నిజామాబాద్, ఆదిలాబాద్, బోధన్, ఇచ్చోడా ఆర్మూర్, నిర్మల్, ప్రాంతాలలో ఖాళీలు ఉన్నాయని తెలిపారు.విద్యార్హతలు ఇంటర్ ఆపై పూర్తి చేసినవారు ఫ్రెష్, పని అనుభవం కలిగిన అభ్యర్థులు అర్హులని, 19 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వయస్సు ఉండాలని, ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 09 మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు రెజ్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో పెద్దపల్లిలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నెంబర్. 233, హాజరై తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 నెంబర్లను సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## జనగణన జాబితా వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా ఉండాలి

: జిల్లా కలెక్టర్ అంకిత్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూన్ 04,( నేటి శుభోదయ),జనగణన-2027 ప్రక్రియలో రూపొందించే జాబితా ప్రజల వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సూపర్వైజర్లతో గురువారం ఐడిఓసి కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్‌లో జనగణన నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనకు కీలకమైన ప్రక్రియ అని అన్నారు. క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ సమయంలో ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని సూచించారు. జనగణన జాబితాలో నమోదు చేసే సమాచారం వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా, ఖచ్చితంగా ఉండేలా ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి సర్వే పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఎలాంటి లోపాలు లేదా పొరపాట్లు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుంచి సేకరించే వివరాలను పారదర్శకంగా నమోదు చేసి, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.ప్రత్యేకంగా కేటీపీఎస్, సింగరేణి ప్రాంతాల్లో జనగణన సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని, అక్కడి ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పూర్తి స్థాయిలో వివరాల సేకరణ చేపట్టాలని సూచించారు. జనగణన కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యేలా అధికారులు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సూపర్వైజర్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ హెచ్ టి గ్లైసెల్ పత్తి విత్తనాలపై ఉక్కుపాదం

**నకిలీ విత్తనాలు అమ్మితే వ్యవసాయ అధికారికి తెలియజేయాలి.**

**నకిలీ విత్తనాలు విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా చర్యలు.**




ఏన్కూర్, నేటి శుభోదయ::నకిలీ విత్తనాల విక్రయదారులపై పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామని వైరా డివిజన్ ఏ.డి.ఏ టి. కరుణ శ్రీ హెచ్చరించారు.ఏన్కూర్ మండలంలో ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని వైరా డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు టి. కరుణ శ్రీ పురుగుమందులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేసి వ్యాపారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....నకిలీ విత్తనాలు, అక్రమ హెచ్ టి గ్లైసెల్ పత్తి విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ శాఖ ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.అధిక దిగుబడులు వస్తాయని ప్రచారం చేస్తూ కొందరు అక్రమ వ్యాపారులు రైతులను మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రభుత్వం అనుమతి ఇవ్వని హెచ్ టి గ్లైసెల్ పత్తి విత్తనాల అమ్మకం, నిల్వ వినియోగం పూర్తిగా చట్టవిరుద్ధమని ఆమె స్పష్టం చేశారు. ఇటువంటి విత్తనాలను వినియోగించడం వల్ల మొలక శాతం తగ్గడం, పంట ఎదుగుదల దెబ్బతినడం, కలుపు మందుల ప్రభావం సరిగా పనిచేయకపోవడం వంటి సమస్యలతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొనే ప్రమాదం ఉందని అన్నారు.రైతులు కేవలం లైసెన్స్ పొందిన విత్తన విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, విత్తన ప్యాకెట్లపై కంపెనీ పేరు, లాట్ నంబర్, గడువు తేదీ, మొలక శాతం ధృవీకరణ అంశాల వివరాలను పరిశీలించాలని కోరారు.అనంతరం రేపల్లె వాడ గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు



ఏ.డి.ఏ టి. కరుణ శ్రీ రైతులు, ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. గ్రామ నిఘా సమితి ఆధ్వర్యంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారులు సభ్యులుగా గ్రామ స్థాయిలో నకిలీ విత్తనాల విక్రయాలపై పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.గ్రామంలో ఎవరైనా నకిలీ విత్తనాలు ,అక్రమ హెచ్ టీ గ్లైసెల్ పత్తి విత్తనాలను విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. నకిలీ విత్తనాల విక్రయాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంలో గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ నిగ్రణ సమితి సభ్యులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణే వ్యవసాయ శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మండల వ్యవసాయ అధికారి ఎ. నరసింహారావు , వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ నిఘా సమితి సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక గ్రామ సభ

**పరిశుభ్రత, ఆరోగ్యం, అభివృద్ధిపై ప్రజలకు అవగాహన**




కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలం చింతకుంటపల్లి గ్రామంలో గురువారం ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి అజీజ్ హాజరై తడి--పొడి చెత్త నిర్వహణ, వాననీటి సంరక్షణ, ఉపాధి హామీ పనులు, మొక్కల పెంపకం, వ్యవసాయ శాఖ సేవలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రభుత్వ దవాఖాన సూపర్వైజర్ శివానంద్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు పరిశుభ్రత పాటించడం, వ్యాధుల నివారణకు టీకాలు వేయించుకోవడం, ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో అనేక వ్యాధులను నివారించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో జీపీఓ విజయలక్ష్మి, ఉపసర్పంచ్ సంధ్య, గ్రామ కార్యదర్శి మురళి, వార్డు సభ్యులు బైకని మల్లేష్ యాదవ్, గుండెల్ల జంగయ్య, డోల శంకర్, ఉపాధ్యాయులు సుచరిత, శాహీన్, ఆశా వర్కర్ జ్యోతి, వీఓ పద్మ, గ్రామ మహిళలు, యువత, నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బడి పిల్లల తరలింపులో అలసత్వం

**- ప్రవేట్ స్కూల్ బస్సులు తీరుమారునా- పిల్లల రక్షణ పై బాధ్యత ఏది**

**- ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలోకి తొక్కిన ప్రైవేట్ స్కూల్స్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థలలో చదువుకొనే పిల్లలను తీసుకొని రావటానికి తీసుకుని వెళ్లడానికి ఉపయోగించే వాహనాలు ఫిట్నెస్ సరిగా లేకుండా వారికి ఇష్టం వచ్చినట్లు ఎక్కించుకొని పిల్లల ప్రాణాలతో చెలగాటలాడుతున్న సంఘటనలు నిత్యం చోటు చేసుకుంటున్నాయి. ఇకనైనా ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వానిబంధనలతో వాహనాలు నడపాలని బడి పిల్లల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. గత సంవత్సరం లో ప్రవేట్ స్కూల్ బస్సులు ఎన్నో ప్రమాదాలు జరిగాయి . ఇకనుంచి అయినా ఇలా ప్రమాదాలు జరగకుండా ఉండాలి అని తలిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సులు ఫిట్నెస్ తప్పనిసరిగా జీవో నెంబర్ 35 నిబంధనలు పాటించాలి. పరిమితికి మించి విద్యార్థులను ఎక్కిచ్చి వాహన చట్ట నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలని కోరుకుంటున్నారు.ఈ వాహనాలపై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టాలి అని ఆర్జేడి నిర్ణయించారు. అదే విధంగా తనిఖీలు నిర్వహించాలని డిఈఓ లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేటు పాఠశాలలలో బస్సులు,ఆటోలు, టాటా ఏసీలు లలో పిల్లలను కుక్కి, కుక్కి ఎక్కించుకొని ఒకరి మీద ఒకరిని కూర్చోబెట్టుకొని ప్రైవేటు పాఠశాలలకు తీసుకువెళ్లడం కోకొల్లలు జరుగుతున్నాయి. అసలు ఈ టాటా ఏసీలు, ఆటోలు, బస్సులు డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నదా? అతను మద్యం లేకుండా వాహనం నడుపుతున్నాడా? అతడు పిల్లలకు ఏమైనా హాని చేస్తున్నాడా? అనే విషయాలు ప్రజలలో అనుమానం వ్యక్తం అవుతున్నాయి. ఇవన్నీ ఏమీ పట్టించుకోకుండా ప్రైవేటు విద్యాసంస్థల వారు వారికి అడ్మిషన్లు వచ్చాయా లాభం ఎంత అనే ఉద్దేశంతో ఉన్నారే తప్ప ఎవరు కూడా కానీ పిల్లల భవిష్యత్తును పిల్లల ఆరోగ్యాలను పట్టించుకునే నాధుడే లేకుండా పోతుంది . అదే విధంగా స్థానిక విద్యాధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరు ప్రజలలో భయాందోళన గురి అవుతున్నారు. కొంతమంది విద్యాశాఖ అధికారులకు ఈ విషయం తెలియజేస్తే మా ప్రభుత్వ పాఠశాలలో బాగా ఉన్నాయి, వాటిలో పంపించండి ప్రైవేటు విద్యాసంస్థలు వారు అంతే చేస్తారు. వాటిల్లోకి మీరు ఎందుకు పిల్లల్ని పంపిస్తున్నారు అని ప్రైవేటు విద్యాసంస్థలకు వత్తాసు పలకటం హాస్యాస్పదంగా ఉంది . ఇకనైనా విద్యాశాఖ అధికారులు తీరు మార్చుకుని ప్రైవేటు విద్యాశాఖలపై నిఘా ఉంచి ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి, లేకుంటే అలా చేయని ప్రైవేటు విద్యాసంస్థలను రద్దు చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. ఈ ప్రైవేటు విద్యాసంస్థలపై మరికొన్ని విషయాలు వచ్చే సంచికలో....!

## ఖబరస్తాన్ స్థలంలో పనులను నిలిపి వేయాలి

**- ఆర్‌పీవీ ఆధ్వర్యంలో ఆందోళన, జేసీ కి వినతి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: గాంధీచౌక్‌లోని పాత ఈద్గాహ్ సమీపంలో ఉన్న వక్ఫ్ ఖబరస్తాన్ (గుసుల్ ఖానా) భూమిలో కమ్యూనిటీ భవన నిర్మాణం కొనసాగుతున్న నేపథ్యంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్‌పీవీ) వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వక్ఫ్ ఆస్తిగా నమోదైన స్థలంలో జరుగుతున్న నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి భూమిని పరిరక్షించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరింది.ఈ భూమికి సంబంధించి గతంలోనే వక్ఫ్ బోర్డు, ఆర్ .డి.ఓ ఆక్రమణలను తొలగించి భూమిని వక్ఫ్ అధికారులకు అప్పగించాలని ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, అవి అమలుకు నోచుకోలేదని రాజ్యాంగ పరిరక్షణ వేదిక పేర్కొంది. ప్రస్తుతం అదే భూమిలో మున్సిపల్ నిధులతో కమ్యూనిటీ భవనం నిర్మాణం జరగడం ఆందోళనకరమని అభిప్రాయపడింది.వివాదాస్పద స్థలంలో ఇప్పటికే పునాది, స్తంభాలు, గోడలు, స్లాబ్ పనులు పూర్తయ్యాయని, ఇది వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు విరుద్ధమని ఆర్‌పీవీ ఆరోపించింది. ఈ అంశంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగుతుండటంతో అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి (రెవెన్యూ)కు మరోసారి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపింది.వక్ఫ్ భూమిపై జరుగుతున్న నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి, ప్రజాధన దుర్వినియోగాన్ని అరికట్టి, చట్టబద్ధంగా నమోదైన ఖబరస్తాన్ ఆస్తిని రక్షించాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక డిమాండ్ చేసింది. కలెక్టరుకు మెమొరాండం సమర్పించిన వారిలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక లీగల్ సెల్, న్యాయవాది ఎం.డి. తౌసీఫ్ అహ్మద్, షేక్. గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల మీద కోట్లు ఖర్చు అవుతున్న ఎపుడు
# అందుబాటులోకి వస్తుంది స్పోర్ట్ కాంప్లెక్స్

**ఇందులో అధికారుల నిర్లక్ష్యమా,కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా.**

**పనులు పూర్తి చేయడానికి ఏ అధికారికి చేతులు ముందుకు వస్తాయి.**




రాజేంద్రనగర్,జూన్ 4(నేటి శుభోదయ):కోట్ల మీద కోట్లు ఖర్చు అవుతున్న ఎపుడు అందుబాటులోకి వస్తుంది స్పోర్ట్ కాంప్లెక్స్ అని స్థానిక క్రీడాకారులు ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా ఇందులో అధికారుల నిర్లక్ష్యమా,కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా.,పనులు పూర్తి చేయడానికి ఏ అధికారికి చేతులు ముందుకు వస్తాయి క్రీడాకారులు ఆరోపిస్తున్నారు.పూర్తి వివరాల్లోకి వెళితే..రెండు దశాబ్దాల క్రితం అంటే(18-03-2007) (20 సంవత్సరాల) క్రితం వైయస్ రాజశేఖర్ రెడ్డి స్పోర్ట్ కాంప్లెక్స్ కు ఐదు కోట్ల రూపాయలతో అంచనాతో ఆ రోజు పనులు ప్రారంభించడం జరిగింది.కానీ ఐదు కోట్లు సరిపోక మరో ఐదు కోట్లు మంజూరు చేసి ఇలాగా 4 సార్లు అంచనాలు వేస్తూ దాదాపుగా 20 నుంచి 30 కోట్లు ఖర్చయినా సరే కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మాత్రం ఇప్పటివరకు అందుబాటులోకి రాలేదు,వడ్డించేవాడు మనవాడు అయితే బంతిలో ఎక్కడ కూర్చున్న తిండికి కొ దవేఉండదు అన్నట్లు ఎమ్మెల్యే అనుచరుడు కాంట్రాక్టర్ అయితే పనులు జరిగిన జరగకున్న బిల్లు వస్తే చాలు అన్నట్లుంది వ్యవహారం,కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ పూర్తయిందా అంటే అది కాకముందే ఎలక్షన్ రావడము ఆగమేలపై ప్రారంభించడం జరిగింది.ఇది మాత్రం ప్రజలు గమనిస్తూనే ఉన్నారు.అదేవిధంగా నర్సబా యికుంట సుందరి కరణ పేరుతో 10 సంవత్సరాలకు ముందు(06-05-2016) నాడు ఒక కోటి 15 లక్షల 35 వేల రూపాయల అంచనాలతో ఇదే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వయంగా శంకుస్థాపన చేసిన్నారు.కొన్ని రోజులు జెసిబితో భూభాగాన్ని చదును చేసి నిధులు సరిపోవట్లేదు అని చెప్పి మళ్ళీ దాదాపుగా కోటి రూపాయలు మంజూరు చేయించి తూతూ మంత్రంగా ఒక తుము వద్ద రెండు కాంక్రీట్ దిమ్మలు కట్టి చెరువు కట్టకు రాళ్లపేర్చిచేతులు దులుపుకున్నారె తప్ప పని మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు ప్రజాధనాన్ని వృధా చేసి నర్సబాయి కుంటలో పందికొక్కులు పడ్డట్లు నరసబాయి కుంట సుందరీకరణ పేరుతో వచ్చిన రెండు కోట్ల రూపాయలు పందికొక్కులు మేసి వెళ్లినట్లుంది.వ్యవహారం చుట్టుపక్కల కాలనీ వాసులు బస్తీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు.నర్స బాయ్ కుంట సుందరి కరణ పేరుతో కేటాయించిన నిధులు పక్కదారి మళ్లించకుండా దృష్టి పెట్టాలని ప్రకాష్ గౌడ్ నర్సబాయి కుంటసుందరి కరణ పార్క్ కి కేటాయించిన నిధులు సక్రమంగా పని జరిగేటట్టు చూడాలని ప్రజలు,స్థానిక క్రీడాకారులు కోరుకుంటున్నారు.



## మెయిలార్‌దేవ్‌పల్లి డివిజన్
# భవాని కాలనీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పర్యటన

**రూ.2.51కోట్లతో రోడ్డు పనుల పరిశీలన:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.**



రాజేంద్రనగర్, జూన్ 04 (నేటి శుభోదయ) :మెయిలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భవాని కాలనీలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విస్తృతంగా పర్యటించారు. కాలనీలో రూ.2 కోట్ల 51 లక్షల వ్యయంతో మంజూరైన నూతన రోడ్ల నిర్మాణ పనుల ప్రతిపాదనలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ పర్యటనలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు,జిహెచ్ఎంసి ఈఈ నాగేందర్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే గారు కాలనీలోని పలు వీధులను సందర్శించారు.ఎక్కడెక్కడ రోడ్ల నిర్మాణం చేపట్టాలి,ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎలా పనులు ప్రారంభించాలి అనే అంశాలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..కాలనీవాసుల సౌకర్యార్థం ప్రభుత్వం రూ.2.51 కోట్లను మంజూరు చేసిందని తెలిపారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా త్వరితగతిన (ఫస్ట్ ట్రాక్) పనులను ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.అదే సమయంలో నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని,ఎక్కడా రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు మరియు జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు...

## మెయిలార్‌దేవ్‌పల్లి డివిజన్ భవాని కాలనీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పర్యటన

**రూ.2.51కోట్లతో రోడ్ల పనుల పరిశీలన:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.**



రాజేంద్రనగర్,జూన్04(నేటి శుభోదయ):మెయిలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భవాని కాలనీలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విస్తృతంగా పర్యటించారు.కాలనీలో రూ.2 కోట్ల 51 లక్షల వ్యయంతో మంజూరైన నూతన రోడ్ల నిర్మాణ పనుల ప్రతిపాదనలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ పర్యటనలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు,జిహెచ్ఎంసి ఈఈ నాగేందర్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే గారు కాలనీలోని పలు వీధులను సందర్శించారు.ఎక్కడెక్కడ రోడ్ల నిర్మాణం చేపట్టాలి,ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎలా పనులు ప్రారంభించాలి అనే అంశాలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..కాలనీవాసుల సౌకర్యార్థం ప్రభుత్వం రూ.2.51 కోట్లను మంజూరు చేసిందని తెలిపారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా త్వరితగతిన (ఫస్ట్ ట్రాక్) పనులను ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.అదే సమయంలో నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని,ఎక్కడా రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు మరియు జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.



## జిహెచ్ఎంసి స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్,జూన్04(నేటి శుభోదయ):గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన"స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్-2026" ముగింపు వేడుక వైభవంగా జరిగింది.ఈ వేసవి క్రీడా శిబిరం ఏప్రిల్ 25 నుండి మే 31 వరకు విజయవంతంగా నిర్వహించబడిందన్నారు. ఈ ముగింపు వేడుక కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలుగా నిలిచిన క్రీడాకారులను బహుమతులు అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం, జిహెచ్ఎంసి సంయుక్త ఆధ్వర్యంలో, 'తెలంగాణ రైజింగ్, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక' (99 రోజుల ఆక్సిడెంట్ ప్లాన్)లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

## శ్రమకు వందనం.. సమాజానికి సందేశం..!

**- పెద్ద దగడ గ్రామసభలో పారిశుద్ధ్య కార్మికుడి పాదాలకు మొక్కిన ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్**

**- అధికార గర్వాన్ని వీడి సంస్కారాన్ని చాటుకున్న వైనం.. సభికుల హర్షాతిరేకాలు**



వనపర్తి/?చిన్నంబావి, జూన్ 4 : (నేటి శోభోదయ)అధికార కుర్చీ ఎక్కితే కింది స్థాయి సిబ్బందిని బానిసల్లా చూసే రోజులివి. కానీ, ఆ కుర్చీకి ఉండే అహంకారాన్ని పక్కనబెట్టి, సమాజానికి ఊపిరి పోస్తున్న శ్రమజీవుల పాదాలకు ఓ ఉన్నతాధికారి మ్రొక్కిన అరుదైన ఘటన వనపర్తి జిల్లాలో వెలుగుచూసింది. చిన్నంబావి మండలంలోని పెద్ద దగడ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో.. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఆదర్శ్ గౌడ్ స్థానిక పారిశుద్ధ్య కార్మికులకు పాదాభివందనం చేసి వినూత్న రీతిలో తన గౌరవాన్ని చాటుకున్నారు.

కార్మికులే గ్రామ భాగ్యవిధాతలు:



గ్రామ సర్పంచ్ ఉడుతల భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రత్యేక గ్రామసభలో ఓటర్ల జాబితా సవరణ, వర్షాకాల పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ముఖ్య అతిథి ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్ మాట్లాడుతూ.. భావోద్వేగానికి లోనయ్యారు. "మనం నిద్ర లేవకముందే.. తెల్లవారుజామున 5 గంటలకే చేతిలో చీపురు పట్టి, మురికికూపాలను శుభ్రం చేస్తూ ఊరి జనానికి ఆరోగ్యాన్ని పంచే కార్మికుల సేవలు వెలకట్టలేనివి. సమాజంలో అందరికంటే గొప్పవారు వీరే" అని కొనియాడారు. అంతటితో ఆగకుండా వేదికపై ఉన్న కార్మికుడి పాదాలను తాకి నమస్కరించారు. ఒక ఉన్నతాధికారి తమ సేవలను గుర్తించి, కాళ్లకు మొక్కడం చూసి సదరు పారిశుద్ధ్య కార్మికులు ఆనందబాష్పాలు రాల్చారు. ఈ అద్భుత దృశ్యాన్ని చూసిన సభికులు, పోలీసులు, అధికారులు చప్పట్లతో సభను మారుమోగించారు.ఈ సభలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, స్థానిక పోలీసు సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిఎంయుఎస్ గ్లోబల్ టెక్నాలజి కేంద్రం ప్రారంభం

**. వెయ్యి మందికి కొత్తగా ఉద్యోగాలు**

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



మంథని/హైదరాబాద్, జూన్-04,నేటి శుభోదయ:అమెరికా టెలికాం దిగ్గజం టిఎంయూఎస్ (టి-మొబైల్ యుఎస్) గ్లోబల్ సొల్యూషన్స్ నూతన గ్లోబల్ టెక్నాలజి సెంటర్ ను ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం నాడు హైటెక్ సిటీలో ప్రారంభించారు.2.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ భారీ టెక్నాలజి సెంటర్ వచ్చే ఏడాది చివరి నాటికి వెయ్యి మంది నిపుణులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తుంది. ఇప్పటికే 450 జిసిసి కేంద్రాలకు నెలవుగా మారిన హైదరాబాద్ ఈ ఆధునిక కేంద్రంతో మరింత గుర్తింపును తెచ్చుకుంటుందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు అన్నారు. తమ ప్రభుత్వం సృష్టించిన అత్యంత అనుకూలమైన ఎకో సిస్టం వల్ల సాంకేతికత, ఇంజనీరింగ్, జీవ విజ్ఞానాల ఆవిష్కరణల కేంద్రంగా తెలంగాణా గ్లోబల్ కంపెనీలను ఆకర్షిస్తోందని ఆయన వివరించారు. విభిన్న రంగాలకు చెందిన నిపుణులైన మానవ వనరులు అందుబాటులో ఉన్నందున అనేక సంస్థలు తమ నూతన కేంద్రాల ఏర్పాటు, తదుపరి విస్తరణల కోసం ఇక్కడి వస్తున్నాయని శ్రీధర్ బాబు వెల్లడించారు.



సెమీకండక్టర్స్, బ్యాంకింగ్/ఫైనాన్స్, రిటైల్, జీవ విజ్ఞానం (లైఫ్ సైన్సెస్), బ్యూటీ రంగాలకు సంబంధించిన జిసిసి కేంద్రాలు ఇక్కడ నుంచి ప్రపంచవ్యాప్తంగా తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయని శ్రీధర్ బాబు చెప్పారు. పలు ఫార్చ్యూన్-500 కంపెనీలు తెలంగాణాలో తమ జిసిసిలు, సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీ-మొబైల్ యుఎస్ అమెరికాలోని అతిపెద్ద వైర్లెస్ నెట్‌వర్క్ ఆపరేటర్లలో ఒకటిగా ఉంది. ఇది 14 కోట్లకు పైగా వినియోగదారులకు సేవలు అందిస్తూ, తదుపరి తరం కనెక్టివిటీ పరిష్కారాలకు అవకాశం కల్పిస్తోంది. కార్యక్రమంలో సంస్థ గ్లోబల్ సొల్యూషన్స్ వైస్ ప్రెసిడెంట్ చంద్ర గుప్త, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నర్కుడ గ్రామ అభివృద్ధికి రూ.60 లక్షలతో సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

**: సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్.**



రాజేంద్రనగర్,జూన్04(నేటి శుభోదయ):నర్కుడ గ్రామ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా గ్రామ పంచాయతీ నిధులతో సుమారు రూ.60 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను నర్కుడ గ్రామ సర్పంచ్,శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..నర్కుడ గ్రామ అభివృద్దే నా లక్ష్యం. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ,ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో ముందుండి పనిచేస్తాను.గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు.గ్రామ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ వరుసగా అభివృద్ధి పనులు చేపడుతున్న సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ నాయకత్వాన్ని గ్రామ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీరటి మహేష్,వార్డు సభ్యులు పర్వతం వెంకటయ్య,చౌట రాజు,తొంట జంగమ్మ,కనకమామిడి విష్ణు,కుంచ లత-కుమార్ గౌడ్,బుర్కుంట నాగరాజు,పర్వతం వినోద్, లింగం సంధ్య-నవీన్,గూడెపు నీరజ-లక్ష్మణ్,కర్రె అఖిల-గణేష్ పాల్గొన్నారు.అలాగే గ్రామ నాయకులు నీరటి శేఖర్,తొంట అశోక్,చందనవెల్లి శ్రీనివాస్,నీరటి అశోక్,టి.కుమార్ గౌడ్,హిరేకర్ శివాజీ,గడ్డం మల్లేష్ యాదవ్,రక్షిత్ గౌడ్,గ్రామ పెద్దలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామ అభివృద్దే లక్ష్యంగా--ప్రజా సంక్షేమమే ధ్యేయంగా"అనే నినాదంతో సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారు.



## అటవీ భూమి ఆక్రమణదారుడికి మూడు నెలల జైలు శిక్ష, జరిమానా




ఖమ్మం, జూన్ 4 (గుబ్బగుర్తి ):అక్రమంగా అటవీ భూమిని ఆక్రమించడమే కాకుండా, అందులోని చెట్లను నరికివేసిన ఒక వ్యక్తికి ఖమ్మం జిల్లా కోర్టు మూడు నెలల జైలు శిక్షతో పాటు రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది. ఈ వివరాలను ఖమ్మం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్. బాలరాజు, గుబ్బగుర్తి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గుగులోత్ ఉపేంద్రయ్య గురువారం నాడు మీడియాకు వెల్లడించారు.ఫారెస్ట్ అధికారుల కథనం ప్రకారం... రఘునాథపాలెం మండలం, చీఎ బంజర (గుబ్బగుర్తి ఆర్ఎస్) ప్రాంతానికి చెందిన జర్పుల చిన్న (తండ్రి: కృష్ణ) అనే వ్యక్తి 2020 సంవత్సరంలో గుబ్బగుర్తి సెక్షన్ పరిధిలోని ప్రభుత్వ అటవీ భూమిని ఆక్రమించుకోవాలనే ఉద్దేశంతో అక్కడి విలువైన చెట్లను అక్రమంగా నరికివేశాడు. దీనిపై అప్పట్లోనే అటవీ శాఖ అధికారులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ముద్దాయిపై చార్జ్‌షీట్ దాఖలు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు.గత కొన్నాళ్లుగా ఖమ్మం జిల్లా కోర్టులో జరుగుతున్న ఈ కేసు విచారణ ముగిసింది. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ముద్దాయి జర్పుల చిన్నకు 3 నెలల జైలు శిక్ష మరియు 2,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించని యెడల అదనపు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని కోర్టు పేర్కొంది.ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఉప్పలయ్య మాట్లాడుతూ... ప్రభుత్వ అటవీ భూములను ఆక్రమించినా, చెట్లను నరికి పర్యావరణానికి హాని కలిగించినా చట్టపరంగా ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. అటవీ సంపదను కాపాడటం అందరి బాధ్యతని, నిబంధనలు అతిక్రమిస్తే ఇలాంటి కఠినమైన శిక్షలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

## కైతలాపూర్‌లో అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలపై అధికారుల మౌనం

**-- ప్రజలకు డ్రైనేజీ, నీటి, రోడ్ల సమస్యలతో నరకయాతన!**




కూకట్పల్లి, జూన్ 4 (నేటిశుభోదయ)కూకట్పల్లి నియోజకవర్గం లోని కైతలాపూర్ ప్రాంతంలో అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకూ భారీ నిర్మాణాలు వెలుస్తున్నప్పటికీ, వాటికి తగిన డ్రైనేజీ, తాగునీటి సరఫరా, రోడ్ల విస్తరణ వంటి మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, కొన్ని భవనాలు అనుమతులకు మించి అంతస్తులు నిర్మిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించడం లేదని, ఫిర్యాదులు చేసినా స్పందన కనిపించడం లేదని చెబుతున్నారు. భారీ భవనాల నిర్మాణంతో ఇప్పటికే ఇరుకైన వీధులు మరింత రద్దీగా మారి, వర్షాకాలంలో డ్రైనేజీ వ్యవస్థ స్తంభించి కాలనీలు మురుగునీటితో నిండిపోతున్నాయని వాపోతున్నారు.ప్రాంతంలో తాగునీటి సమస్య కూడా రోజురోజుకూ పెరుగుతోందని, కొత్తగా నిర్మితమవుతున్న అపార్ట్‌మెంట్ల సంఖ్య పెరుగుతున్నా నీటి వనరుల అభివృద్ధి జరగడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల దెబ్బతిని ప్రయాణికులు, వృద్ధులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు.ప్రజలు ప్రశ్నిస్తున్న అంశం ఒక్కటే -- అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయంటే సంబంధిత శాఖల అధికారులు ఎక్కడ ఉన్నారు? అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.స్థానికులు వెంటనే సమగ్ర సర్వే నిర్వహించి, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు డ్రైనేజీ, తాగునీరు, రోడ్ల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



## రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డికి అదనపు కలెక్టర్ గా పదోన్నతి

**రాజేంద్రనగర్ నుంచి పెద్దపల్లికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ.**



రాజేంద్రనగర్, జూన్ 04(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) వెంకటరెడ్డికి పదోన్నతి లభించింది.డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఉన్న ఆయనను రాష్ట్ర ప్రభుత్వం అదనపు కలెక్టర్ గా పదోన్నతి కల్పిస్తూ పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) గా నియమించింది. ప్రమోషన్తో పాటు ఆయనను రాజేంద్రనగర్ నుంచి పెద్దపల్లికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.రాజేంద్రనగర్ ఆర్డీవోగా పనిచేసిన వెంకటరెడ్డి తన విధుల్లో సమర్థవంతంగా పనిచేసి మంచి గుర్తింపు పొందారు.ఆయనకు పదోన్నతి రావడంతో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

## గోవాలో పట్టుపడిన అంతరాష్ట్ర దొంగ



సికింద్రాబాద్ జిల్లా నేటి శుభోదయ జూన్ 4 : మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. నిందితుడు అంతరాష్ట్ర దొంగ ఢిల్లీకి చెందిన మనోజ్ సింగ్ ను గోవాలో అరెస్ట్ చేసి 82లక్షల విలువైన 576 గ్రాముల బంగారం, 900గ్రాముల వెండి ఆభరణాలు స్వాదీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్ తెలిపారు. మల్కాజిగిరి డీసీపీ కార్యాలయం సికింద్రాబాద్ లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ గత నెల 27న పాట్ మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సాయంత్రం 5గంటల సమయంలో బాధితుడు రఘునాథ్ పాట్ మార్కెట్ లోని శ్రీ సాయి బులియన్ జెవెల్లెర్ దుకాణం ఉద్యోగి సందీప్ రఘునాథ్ చవాన్ (29) అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగింది. అతడి భార్య రెండవ అంతస్తులోని ఇంటికి తాళం వేసి మొదటి అంతస్తులోని ఇంట్లో పనులు చూసుకొని 6గంటలకు తిరిగి వెళ్లే సరికి తలుపు తాళం పగులగొట్టి ఉన్నాది. ఇంట్లోకి వెళ్లి చూడగా చెక్క పెట్టెలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలు కనిపించకపోవడంతో వెంటనే భర్తకు తెలియచేసింది. ఇంటికి వచ్చి చెక్ చేసుకున్న రఘునాథ్ రాత్రి 9గంటలకు మార్కెట్ పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. 576గ్రాముల బంగారం చోరీ జరిగినట్లు పిర్యాదు చేసాడు. అతడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సీపీ బీ సుమతి, డీసీపీ శ్రీధర్ ఆదేశాల మేరకు మల్కాజిగిరి ఏసీపీ యాదగిరి రెడ్డి, మార్కెట్ ఇన్ స్పెక్టర్ రామచందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక దళాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేశారు.. నిందితుడు ఢిల్లీకి చెందిన అంతరాష్ట్ర దొంగ మనోజ్ సింగ్ గా, అతడి సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా గోవాలో ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. గోవాలో నిందితుడ్ని అక్కడి స్థానిక పోలీసుల సహకారంతో అరెస్ట్ చేసి అక్కడి న్యాయస్థానంలో ప్రవేశపెట్టి న్యాయమూర్తి ఆదేశాల మేరకు హైదరాబాద్ కు తీసుకు వచ్చినట్లు తెలిపారు. నిందితుడి నుండి 82 లక్షల విలువైన 576గ్రాముల బంగారం, 900 గ్రాముల వెండి స్వాదీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు. నిందితుడు ఇప్పటికే ఆస్థి దొంగతనాల కేసులో తీహార్ జైలు లో శిక్ష అనుభవించడాని, ఢిల్లీలో 19 కేసులలో నిందితుడని, చోరీలు చేయడం, జల్సాలు, దేశంలోని ప్రముఖ ప్రాంతాలను పర్యటించడం ప్రవృత్తిగా మార్చుకున్నాడని వివరించారు. ఈ కేసు చేదనలో ఇన్ స్పెక్టర్ రామచందర్, డీ ఐ ఎస్ ఎం బషీర్ అహ్మద్ తో పాటు ఎస్ఐలు నరేష్, ఏ నరేష్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించారని డీసీపీ అభినందించారు. తమ గృహాలు, వ్యాపార కేంద్రాల వద్ద తప్పకుండా సీసీ కెమెరాలు అమర్చుకోవాలని ప్రజలకు సూచించారు.

## 6న జాబ్ మేళా నిర్వహణ: జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం నేషనల్ మార్ట్ లో ఉద్యోగాలు కల్పించుటకు జూన్ 6న (శనివారం) ఉదయం 10 గంటలకు ఖమ్మం హవేలీ రెస్టారెంట్ కు ఎదురుగా ఉన్న టీటీడీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.హ్యూమన్ రిసోర్స్ (మేల్) ఉద్యోగానికి ఎంబిఏ హెచ్ ఆర్ అర్హత గలవారు, క్యాషియర్, సిఎస్ఎ, సిఎస్ఆర్ ఉద్యోగాలకు పురుష, మహిళా అభ్యర్థులు ఎస్సెస్సి ఉత్తీర్ణత అర్హత కలిగి ఉండాలని, 27 సంవత్సరాల లోపు వయస్సు గల వారు అర్హులని తెలిపారు. మొత్తం 40 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మంలో ఉన్నాయని, ఆసక్తి అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు హెచ్.ఆర్. సెల్ నెంబర్ 7337444265 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంలో ప్రత్యేక దృష్టి పెట్టాలి

**: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**- ప్రతి దరఖాస్తు జవాబుదారీతనంతో పరిష్కారానికి చర్యలు**

**- అటవీ - రెవెన్యూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికలు**

**సత్తుపల్లి రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తు అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, సత్తుపల్లి, నేటి శుభోదయ ::: ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్హత గల దరఖాస్తును నిబంధనల ప్రకారం వేగంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిర్వహించిన రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులకు సంబంధించిన సమస్యలపై గురువారం సత్తుపల్లి తహసీల్దారు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును అర్హత ఆధారంగా సూక్ష్మంగా పరిశీలించి, నిబంధనల పరంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి జాప్యం లేకుండా జవాబుదారీతనంతో వ్యవహరించా లని సూచించారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలు రీ-సర్వే ప్రక్రియ ద్వారా శాశ్వత పరిష్కారం పొందే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.అటవీ--రెవెన్యూ భూ సరిహద్దు వివాదాలను జాయింట్ సర్వే ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు.పరిష్కారానికి అర్హత ఉన్న ప్రతి దరఖాస్తును తక్షణమే క్లియర్ చేయాలని, పరిష్కారం సాధ్యం కాని ప్రతి దరఖాస్తుకు స్పష్టమైన కారణాన్ని అర్జీదారునికి తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని ఆయన సూచించారు. సాదా బైనామా, భూభారతి తదితర భూ సంబంధిత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, కేసు ఆధారిత పరిష్కార విధానాన్ని అమలు చేయాలని అధికారులకు సూచనలు చేశారు.అంతేకాకుండా, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వయంగా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించి, శాఖల వారీగా సమన్వయంతో యుద్ధప్రాతిపదికన వారిస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలనలు మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు.



అంతకుముందు వేంసూరు మండలంలోని అమ్మపాలెం గ్రామంలో జరుగుతున్న భూ సర్వే పనులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పంట పొలాల్లో క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూ సర్వే ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి రాజేందర్, సత్తుపల్లి తహసీల్దారు లక్ష్మీ, వేంసూరు తహసీల్దారు మాణిక్యరావు, సర్వేయర్లు నాగరాజు, మురళీ, నాగు, అటవీ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రజాలికుడు ప్రతాప్ ను ఆదుకోండి

ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రముఖ ఇంద్రజాలికుడు ప్రతాప్ రెడ్డి ని ఆర్థికంగా ఆదుకోవాలని మొగిలి ఎంటర్టైన్మెంట్స్ అధినేత గుణకర్ కళాకారులను అభ్యర్థించారు. ప్రమాదానికి గురై గత పది నెలలుగా ప్రతాపరెడ్డి అనారోగ్యంతో బాధలు పడుతున్నారు.ఇంద్రజాలకునిగా ఏడు వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చినప్పటికీ ఆర్థికంగా వెనకేసున్నది ఏమీలేదు. కుటుంబ పోషణ,వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితిలో ప్రస్తుతం ఆయన కొట్టుమిట్టాడుతున్నారు. దయనీయమైన స్థితిలో వున్న ప్రతాప్ ను తోటి కళాకారునిగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి కళాకారునిపై వుందని,ఉడుతా భక్తిగా చేతనైన సహాయమందించి కళాకారుడిని రక్షించుకోవాలని గుణకర్ అన్నారు.వామపక్ష భావాలు గల ప్రతాప్ కమ్యూనిస్టు పార్టీల సభల్లో కూడా ప్రజలను చైతన్య పరచడానికి అనేక ప్రదర్శనలిచ్చారు.పాఠశాల,కళాశాలలతో పాటు పలు సాంస్కృతిక వేదికలపై తన మేజిక్ విద్యతో జన జాగృతం చేశారు .

## గురుకుల విద్యాసంస్థల అవసరాల కొనుగోలుకు సీల్డ్ టెండర్ల ఆహ్వానం

: టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐ జిల్లా సమన్వయ అధికారి సునీత- జూన్ 17 వరకు టెండర్ల స్వీకరణ, జూన్ 18న జిల్లా కొనుగోలు కమిటీ సమక్షంలో టెండర్ల ఓపెన్



ఖమ్మం, నేటి శుభోదయ ::: 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఖమ్మం జిల్లా పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సమాఖ్య (టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐ) ఆధ్వర్యంలోని 13 గురుకుల పాఠశాలలు, ఒక మహిళా డిగ్రీ కళాశాలలో అవసరమయ్యే కూరగాయలు, పండ్లు, స్కిన్‌లెస్ చికెన్, మటన్, కేటరింగ్ సేవలు, స్టేషనరీ సామగ్రి, ల్యాబ్ మెటీరియల్ కొనుగోలు నిమిత్తం అధీకృత డీలర్లు, సరఫరాదారులు, ఆసక్తి గల వ్యక్తుల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐ జిల్లా సమన్వయ అధికారి ఎం. సునీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని సత్తుపల్లి, తిరుమలాయపాలెం, ముదిగొండ బాలుర గురుకుల పాఠశాలలు, వైరా, కల్లూరు, అడవిమల్లెల, టేకులపల్లి, అంబేద్కర్ జూనియర్ కళాశాల, నేలకొండపల్లి, ఎర్రుపాలెం, మధిర, కూసుమంచి, దానవాయిగూడెం బాలికల గురుకుల పాఠశాలలు,ఖమ్మంలోని మహిళా డిగ్రీ కళాశాల అవసరాల కోసం టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.కూరగాయలకు రూ.60,000, కేటరింగ్ సేవలకు రూ.1,00,000, పండ్ల సరఫరాకు రూ.70,000, స్కిన్‌లెస్ చికెన్, మటన్ సరఫరాకు రూ.70,000, స్టేషనరీ సామగ్రికి రూ.1,00,000, ల్యాబ్ మెటీరియల్‌కు రూ.40,000 ధరావత్ నిర్ణయించినట్లు తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన అభ్యర్థులకు ధరావత్ మొత్తంలో 40 శాతం రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు.ఆసక్తి గల వారు రూ.1,000 డిమాండ్ డ్రాఫ్ట్‌ను ప్రిన్సిపాల్, టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్/జేసీ (బాలికలు), టేకులపల్లి, ఖమ్మం పేరిట ఎస్‌బీఐ బ్యాంకులో చెల్లించి టెండర్ దరఖాస్తు ఫారాలను పొందవచ్చని తెలిపారు. టెండర్ ఫారాలు జూన్ 6 నుండి జూన్ 16 వరకు కార్యాలయ పనిదినాల్లో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.పూర్తి చేసిన సీల్డ్ టెండర్లను జూన్ 17 సాయంత్రం 4.00 గంటలలోపు టెండర్ బాక్సులో వేయాలని, గడువు అనంతరం టెండర్లు స్వీకరించబడవని స్పష్టం చేశారు. అందిన టెండర్లను జూన్ 18 ఉదయం 10.30 గంటలకు ఖమ్మంలోని నూతన ఐడీఓసీ భవనంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కొనుగోలు కమిటీ సమక్షంలో తెరవనున్నట్లు తెలిపారు. టెండర్లకు సంబంధించిన తేదీలు, విధివిధానాలు, షరతులలో మార్పులు చేయడం, రద్దు చేయడం లేదా వాయిదా వేయడం వంటి అంశాల్లో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా కొనుగోలు కమిటీ చైర్మన్‌కు పూర్తి అధికారాలు ఉన్నాయని తెలిపారు. టెండర్లకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐ జిల్లా సమన్వయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా సమన్వయ అధికారి ఎం. సునీత సూచించారు.

## ధర్తి మాత బచావో - పర్యావరణ పరిరక్షణ

–స్పెషల్ ఆఫీసర్ గా ఎం ఏ ఓ రేణుక చక్రవర్తి హాజరు



నేటిశుభోదయ:తలకొండపల్లి తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా 99 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం రోజున గ్రామ సభను సర్పంచ్ బుజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి అలివేలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ గా ఎం ఏ ఓ రేణుక చక్రవర్తి హాజరు కావడం జరిగింది. కార్యదర్శి అలివేలు గ్రామంలో రాబోయే వర్షాకాలాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ ప్రోగ్రాంలో భాగంగా ప్రతి ఒక్కరూ నాలుగు రకాల డస్ట్బిన్ లను ఏర్పాటు చేసుకొని తడి ,పొడి , శానిటరీ, హానికర చెత్త అని నాలుగు రకాలుగా ఇంటి దగ్గరే వేరు చేయాలని, వర్షాకాలానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు / సూచనలు,పరిశుభ్రత,బడిబాట కార్యక్రమం, మరియు వన మహోత్సవం పై చర్చించడం జరిగింది. ఎంఏఓ రేణుక చక్రవర్తి మాట్లాడుతూ ధర్తీమాత బచావో ప్రోగ్రాంలో భాగంగా రైతులు భూసార పరీక్షలు చేయించుకుని ఎరువుల వాడకం తగ్గించాలని, ఆర్గానిక్ (జీవ) ఎరువుల వాడకం పెంచాలని, మరియు ప్రతి రైతు రైతుగుర్తింపు కార్డును చేయించుకోవాలని వీటి ద్వారా మాత్రమే రైతులకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సహకారం అందిస్తాయని, ఎల్ నినో ప్రభావం చేత ఈసారి తక్కువ వర్షపాతం నమోదు కావచ్చనే వాతావరణ సూచనలు ఉన్నందున తక్కువ నీటితో పండించే పంటలు , నీటి వనరులను చూసుకుని సాగు చేయాలని తెలపడం జరిగింది. మహిళా సంఘం సిసి శ్రీశైలం మాట్లాడుతూ గ్రామంలో మహిళా సంఘాలతో పాటు వృద్ధ, వికలాంగుల, కిషోర బాలికల సంఘాలు కూడా ఏర్పాటు చేసుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పరిపాలన అధికారి రమేష్ యాదవ్ డిప్యూటీ సర్పంచ్ సొప్పరి చంద్రశేఖర్, కార్యదర్శి, వార్డు సభ్యులు మొగిలి శెట్టి మహేష్,గొర్రె మల్లేష్, గ్రామ పెద్దలు ఆంజనేయులు గౌడ్, ఆయిల్ వెంకటయ్య గౌడ్ మరియు గ్రామ యువకులు మహిళలు పాల్గొనడం జరిగింది.

## జర్నలిస్టులకు రైల్వేలో ఉన్న 50 శాతం రాయితీని పునరుద్ధరించాలని వినతి



సోమజిగూడ,జూన్ 04(నేటి శుభోదయ):సోమజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర రావును మన అసోసియేషన్ తరపున కలిసి బీజేపీ అధికారంలోకి వచ్చిన 2014 నుండి జర్నలిస్టులకు రైల్వేలో ఉన్న50 శాతం రాయితీ నిలిపివేశారని,అలాగే డీఏవిపి ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రకటనలు రెగ్యులర్ గా రావడం లేదని,ఈ విషయంలో గతంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లామని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు లేఖలు రాశారు.లోక్ సభలో ప్రశ్నించారు.

కానీ ఇప్పటి వరకు రైల్వే రాయితీ పునరుద్ధరించలేదని,డీఏవిపి ప్రకటనలు రావడం లేదని ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేసాం అని రామచంద్రరావు సానుకూలంగా స్పందించారు.

## సాలార్ జంగ్ మ్యూజియం ఆధునీకరణ,విస్తరణకు ప్రభుత్వ రంగ సంస్థలు సహకరించాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులను కోరిన

:గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

**ఈ నెల 14 నుంచి వారం రోజుల పాటు సాలార్ జంగ్ మ్యూజియం ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు.ప్లాటినం జూబ్లీ ఉత్సవాల నేపథ్యంలో ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులతో లోక్ భవన్ లో గవర్నర్ సమావేశం.రానున్న ఐదేళ్లలో సమగ్ర అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికను వివరించిన సాలార్ జంగ్ మ్యూజియం అధికారులు.**





హైదరాబాద్,జూన్ 4(నేటి శుభోదయ):ప్లాటినం జూబ్లీ ఉత్సవాల నేపథ్యంలో సాలార్ జంగ్ మ్యూజియం ఆధునీకరణ,విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న దృష్ట్యా,ప్రభుత్వ రంగ సంస్థలు తమవంతు సహకారం అందించాలని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అధికారులను కోరారు.ఈ నెల 14 నుంచి వారం రోజుల పాటు సాలార్ జంగ్ మ్యూజియం ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో సాలార్ జంగ్ మ్యూజియం చైర్మన్‌గా ఉన్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్,సంయుక్త కార్యదర్శి శశికిరణ్ చారితో కలిసి గురువారం సాయంత్రం లోక్ భవన్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ..నవాబ్ మీర్ యూసుఫ్ అలీ ఖాన్ సాలార్ జంగ్-××× జయంతి సందర్భంగా జూన్ 14 నుంచి 21 వరకు వారం రోజులపాటు ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ఉత్సవాల్లో ప్రత్యేక ప్రదర్శనలు,సాంస్కృతిక కార్యక్రమాలు,విద్యా కార్యక్రమాలు,ప్రచురణలు,అవగాహన కార్యక్రమాలు,ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.అలాగే, మ్యూజియం 75 సంవత్సరాల ప్రస్థానాన్ని పురస్కరించుకుని రానున్న ఐదేళ్లలో దాన్ని మరింత ఆధునికంగా,అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.మ్యూజియం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు.ఈ క్రమంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు కూడా తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)నిధుల ద్వారా మ్యూజియం ఆధునీకరణ,విస్తరణ కార్యక్రమాలకు సహకరించాలని గవర్నర్ కోరారు.గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం దాన కిషోర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం మూసి అభివృద్ధి సుందరికరణకు చర్యలు చేపడుతుందన్నారు.ప్రస్తుత హైకోర్టు,సాలార్జంగ్ మ్యూజియం,ఉస్మానియా హాస్పిటల్ అనుకోని హెరిటేజ్ కారిడారిగా తీర్చే తిదేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తుందన్నారు.ఈ నేపథ్యంలో సాలార్జంగ్ మ్యూజియం అభివృద్ధికి తమవంతుగా ప్రభుత్వ రంగ సంస్థల సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.గవర్నర్ విజ్ఞప్తికి ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు.సాలార్ జంగ్ మ్యూజియం ఆధునీకరణ,విస్తరణ కార్యక్రమాలలో తాము కూడా భాగస్వామ్యం అవుతామని తెలిపారు.సమావేశంలో సాలార్ జంగ్ మ్యూజియం అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవిష్యత్ అభివృద్ధి కార్యాచరణను వివరించారు.రాబోయే ఐదేళ్లలో రూ.25 కోట్ల నుంచి రూ.35 కోట్ల వ్యయంతో మ్యూజియంలోని గ్యాలరీలు,నిల్వ సదుపాయాలు,పరిరక్షణ వ్యవస్థలను మెరుగుపరచనున్నట్లు తెలిపారు.గ్యాలరీల అభివృద్ధితో పాటు విద్యా కార్యక్రమాల విస్తరణ,కన్జర్వేషన్ ల్యాబొరేటరీల ఆధునీకరణ,సందర్శకుల సేవల మెరుగుదల,ఆధునిక సౌకర్యాల కల్పన వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.అదేవిధంగా,తెలంగాణ చారిత్రక, ల్సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ప్రత్యేక 'తెలంగాణ హెరిటేజ్ వింగ్'ను రూ.85 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు అధికారులు తెలిపారు.సమావేశంలో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్ కుమార్,ఎన్ఎండీసీ జెనరల్ మేనేజర్ పి జయ ప్రకాశ్,హడ్కో రీజినల్ చీఫ్ పి సుభాష్ రెడ్డి,ఎన్టీపీసీ ఏజీఎం అఖిల్,పవర్‌గ్రిడ్ సిజిఎం దోమ్మన్ యాదవ్,హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామ్ మోహన్ రావు,గెయిల్ జోనల్ సీజీఎం దేవ్ కాంత్,ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సిజి ల్ఎం ఆపరేషన్ సూరజ్ పట్నాయక్,భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతినిధి టోనెన్ చతుర్వేది,హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ సీజిఎం సుశీల్ కుమార్ రాయ్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో ఉచిత విద్యకు సంభందించి ఆదేశాలు ఇవ్వాలి

:టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా.



రంగారెడ్డి,జూన్04(నేటి శుభోదయ):జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో ఉచిత విద్యకు సంభందించి ఆదేశాలు ఇవ్వాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా నేతృత్వంలోని బృందం జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి,డీఈఓ వెంకటేశ్వర్లు లను కోరింది.ఈ మేరకు గురువారం నాడు రంగారెడ్డి జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో



వినతిపత్రం సమర్పించారు.మన జిల్లాలోని వివిధ ఏలక్ట్రానిక్,ప్రింట్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేటు పాఠశాలలో పిల్లల చదువులకు ఫీజులు భారంగా మారాయాని,జర్నలిస్టుల స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని పిల్లలకు ఉచితంగా విధ్యను అందించేలా ఉత్తర్వులు ఇవ్వగలరని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పాండు యాదవ్,కోశాధికారి శశిపాల్ రెడ్డి,కార్యదర్శి రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్,ఇలియాజ్,ఇబ్రహీంపట్నం నియోజకవర్గ జర్నలిస్ట్ నేతలు బాలు,భాస్కర్,శ్రీనివాస్,భార్గవ్,మహేందర్,చాట్ల సురేందర్,గిరి,షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ఫణింద్ర,శేరిలింగంపల్లి నేతలు నరేష్,మహేందర్,యాసీన్,బస్వారాజ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్‌లో అదృష్టవంతుడికి అయోధ్య దర్శనం

**లక్కీ డ్రాలో గెలిచి నలుగురు కుటుంబ సభ్యులతో ఉచిత విమాన ప్రయాణం**

**కె ఎస్ హ్యాండ్లూమ్ హ్యాండీక్రాఫ్ట్ ఫర్ ఎగ్జిబిషన్ నిర్వాహకుడు కార్తీక్ శ్రీనివాస్ వెల్లడి**

**జూన్ ఒకటవ తారీకు బల్కంపేట వాస్తవ్యుడు నాగేందర్ లక్కీ డ్రా లో గెలుపు**



హైదరాబాద్() ఎగ్జిబిషన్‌కు వచ్చిన సందర్శకులకు వినూత్నంగా ఆధ్యాత్మిక యాత్రను బహుమతిగా అందిస్తూ కేఎస్ హ్యాండ్లూమ్ హ్యాండీక్రాఫ్ట్ ఫన్ ఫెయిర్ నిర్వాహకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. హైదరాబాద్‌లోని జేఎన్టీయూ నెక్సస్ మాల్ వెనుక నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్‌లో ప్రతి సోమవారం నిర్వహించే లక్కీ డ్రా ద్వారా విజేతలకు అయోధ్య దర్శనం కల్పించే కార్యక్రమం సందర్శకుల ప్రశంసలు అందుకుంటోంది.ఎగ్జిబిషన్ నిర్వాహకుడు కార్తీక్ శ్రీనివాస్ మాట్లాడుతూ అయోధ్యలోని శ్రీరామ మందిరాన్ని తలపించేలా ప్రత్యేక సెట్‌ను ఏర్పాటు చేసి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా ఎగ్జిబిషన్ టికెట్ కొనుగోలు చేసి సందర్శించిన వారిలో ప్రతి వారం ఒక అదృష్టవంతుడిని ఎంపిక చేసి, అతని కుటుంబంలోని నలుగురు సభ్యులకు అయోధ్య వెళ్లి రావడానికి ఉచిత విమాన టికెట్లను అందిస్తున్నట్లు వెల్లడించారు.జూన్ 1న నిర్వహించిన లక్కీ డ్రాలో బల్కంపేటకు చెందిన మెడికల్ షాప్ నిర్వాహకుడు నాగేందర్ విజేతగా నిలిచారు. లక్కీ డ్రా ఫలితాలు ప్రకటించగానే అక్కడి సందర్శకులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. అయోధ్య యాత్రకు ఉచిత విమాన టికెట్లు లభించడం తనకు ఎంతో



ఆనందంగా ఉందని నాగేందర్ తెలిపారు. సాధారణంగా ఎగ్జిబిషన్‌లలో వస్తువుల కొనుగోళ్లకు మాత్రమే పరిమితమయ్యే ఆఫర్లకు భిన్నంగా, భక్తి, కుటుంబ ఆనందాన్ని కలిపి అయోధ్య దర్శనం అవకాశం కల్పించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సందర్శకులకు మరపురాని అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎగ్జిబిషన్‌ను సందర్శిస్తున్న ప్రజలు కూడా ఈ వినూత్న ఆలోచనను స్వాగతిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి ఆధ్యాత్మిక యాత్ర అవకాశాలను అందిస్తాయని అభిప్రాయపడుతున్నారు. అయోధ్య దర్శనం కోసం లక్కీ డ్రా ద్వారా విజేతలను ఎంపిక చేయడం ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో చర్చనీయాంశంగా మారింది...

## ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో రైతులకు అవగాహన

**పంట అవశేషాలను తగలబెట్టవద్దని విజ్ఞప్తి**

**:ప్రముఖ సామాజిక సేవకులు.**




ఖమ్మం,జూన్4(నేటి శుభోదయ):ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రైతుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీరక్ష హాస్పిటల్ అధినేత,శ్రీరక్ష చారిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ జి.వి,సేవా భారతి ఖమ్మం ప్రతినిధి మోత్కూరు నారాయణరావు,సీఈఓ క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు కదవెండి వేణుగోపాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడిన నాయకులు పంట అవశేషాలను (పంట కాడలు,గడ్డి,వ్యవసాయ వ్యర్థాలు) తగలబెట్టడం వల్ల పర్యావరణానికి,భూసారానికి,మానవ ఆరోగ్యానికి కలిగే తీవ్ర నష్టాలపై అవగాహన కల్పించారు.రైతులను ప్రశ్నిస్తూ వారి అభిప్రాయాలు తెలుసుకుని,వ్యవసాయంలో సుస్థిర పద్ధతులను అనుసరించాల్సిన అవసరాన్ని వివరించారు.డాక్టర్ జి.వి. మాట్లాడుతూ..పంట అవశేషాలను కాల్చడం వల్ల గాలిలో విషపూరిత వాయువులు విడుదలై వాతావరణ కాలుష్యం పెరుగుతుంది.భూమిలోని సూక్ష్మజీవులు నశించి భూసారం తగ్గిపోతుంది.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని






అందించాలంటే ప్రతి రైతు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి"అని పేర్కొన్నారు.మోత్కూరు నారాయణరావు మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని సామాజిక బాధ్యత.రైతులు పంట అవశేషాలను కాల్చకుండా సేంద్రీయ ఎరువులుగా,కంపోస్ట్ తయారీకి వినియోగిస్తే భూమి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు దిగుబడులు కూడా పెరుగుతాయి" అన్నారు.కదవెండి వేణుగోపాల్ మాట్లాడుతూ.."ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఒక రోజు కార్యక్రమంగా కాకుండా,ప్రతి రోజు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాల్సిన అవసరం ఉంది.చెట్ల పెంపకం,పంట అవశేషాల సరైన నిర్వహణ, కాలుష్య నియంత్రణ వంటి చర్యల ద్వారా ప్రకృతిని కాపాడుకోవచ్చు" అని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులకు పర్యావరణ హిత వ్యవసాయ పద్ధతులు,పంట అవశేషాల నిర్వహణ,భూసారం సంరక్షణ,వాతావరణ మార్పుల ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న రైతులు పంట అవశేషాలను తగలబెట్టకుండా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు."పంట వ్యర్థం చెత్త కాదు..అది భూమి ప్రాణం" అనే సందేశంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం రైతుల్లో విశేష స్పందనను పొందింది.

